
వేదములు

వేద స్వరూపము-1



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో భాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో భాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

వేదస్వరూపము

(ప్రథమ సంపుటము)

★

గ్రంథకర్త:

"దైవజ్ఞసార్వభౌమ"

"వేదార్థప్రవీణ"

చిప్రకుల వేంకటరమణశాస్త్రి

★

—: ప్రచురణకర్తలు :—

వేదవిజ్ఞానసమితి, ఉయ్యూరు.

1952

విషయసూచిక

ఉపోద్ఘాతము

బందరు, ఈడేపల్లిలో జరిగిన వేదసభలో "తైత్తిరీయ శాఖలోని ఋక్కులు"నుగూర్చి నేనిచ్చిన ఉపన్యాసమును విని ఆస్తికుల ప్రోత్సాహమే ఈ గ్రంథరచనకు మూలము. ఋగ్యజుస్సామాథర్వణములనుగూర్చియు, మంత్రబ్రాహ్మణ ఆరణ్యక ఉపనిషత్తులను గూర్చియు, ప్రాచీన, నవీనులమధ్య భిన్నాభిప్రాయములున్నవి. అందేదిన్యాయమో ప్రతివారును నిర్ణయించుకొనుట కనువగు విషయప్రదర్శనమే ఈ "వేద స్వరూపము"యొక్క ముఖ్యోద్దేశ్యము.

"నఖ్యాతిలాభపూజార్థం మయాగ్రంథః ప్రణీయతే।
స్వబోధపరిశుద్ధ్యర్థం బ్రహ్మవిన్నికషోపలే"

అను సురేశ్వరాచార్యోక్తిననుసరించి, నాకున్న వేదార్థ పరిజ్ఞానమును, వేదవేత్తలయందు పరీక్షించుకొనుటయే నా ఉద్దేశ్యముగాని, ఖ్యాతిలాభపూజాదులుగావు.

సర్వవేద తాత్పర్యమును 40 పుటలలో క్లుప్తముగా ప్రదర్శించి, కృష్ణయజుర్వేదములోని తైత్తిరీయశాఖలోని సర్వ విషయసమీక్ష చేయబడినది. ముందుద్వితీయాది సంపుటములలో, ఋక్సామాథర్వణ వేదములలోని సర్వవిషయ సమీక్ష చేయుచు, నాలుగు వేదములకును పరస్పర ఏకవాక్యత, మంత్రబ్రాహ్మణోపనిషత్తులకేకవాక్యతలు వివరింపబడును. ఆ

పైని వేదములందలి, గణిత, పదార్థవిజ్ఞాన, రసాయన, జంతు శాస్త్ర మనస్తత్వ, శారీరకాది సర్వశాస్త్రములెంత విపులముగా నున్నవో వివరింపబడును.

నావద్ద వేదాంత శ్రవణమొనర్చుచున్న ఉయ్యూరులోని వేదవిజ్ఞానసమితివారీ ప్రథమసంపుటమును ముద్రించిరి. ఏతత్కార్యాసక్తిగల ఆస్తికులు ద్వితీయాది సంపుటములను గూడ ముద్రింప తోడ్పడెదరుగాక!

ఇందేగుణములున్నను అవి నాగురువులవి. దోషములున్నయెడల నావి. సప్రమాణముగా దోషములను తెలుపుచో ద్వితీయాది ముద్రణమందు సవరింపబడును.

మకాం:
ఉయ్యూరు.
నందన సం॥ర. కార్తికపూర్ణిమ

ఇట్లు,
సుధీవిధేయుడు
— గ్రంథకర్త

*

శ్రీః

వేదస్వరూపము

శ్లో॥ నారాయణ సమారంభాం విద్యాశంకర మధ్యమాం।
కల్యాణానంద పర్యంతాం వందే గురు పరంపరాం॥

శ్రీ మహాగణపతయేనమః

ఆసేతుశీతాచల మధ్యవర్తియగు నీభారతావనియందు అనాదికాలమునుండియు "వేదము" అనుపేరుగల వాఙ్మయము ప్రసిద్ధ వ్యవహారమును గనియున్నది. ఇది అత్యంత ప్రమాణ మని భారతీయుల విశ్వాసము. మనువు మొదలగు మహనీయులుగూడ దీనిప్రామాణ్యమును పరమావధిగా నెంచి, ఈ వేద బోధలను సంగ్రహముగా స్మరించి సామాన్యజనులకుబోధించిరి. ఇవియే స్మృతులనబడుచున్నవి. ఇట్లే స్కాందాదిపురాణ ములు, రామాయణాది ఇతిహాసములు, రఘువంశాది కావ్య ములు; వేయేల! సుమతిశతకము మొదలుగాగల భారతీయ వాఙ్మయమంతయు ఈ "వేదము"ను మూలప్రమాణముగా గ్రహించి ఆయాప్రమేయమును బోధించినవి. గాన ఇట్టి వేద స్వరూపమును సమగ్రముగాను, సంగ్రహముగాను ప్రతివారు తెలుసుకొనగల్గుటకీ చిన్నవ్యాసముద్దేశింపబడినది.

వేదమనగా తెలివి లేక తెలుసుకొనుట – జ్ఞానము
విద్య, బోధ, ఇత్యాదులు దీనిపర్యాయపదములు ప్రారంభములో
1 తెలుసుకొను వాడైనకర్త 2 తెలియబడు విషయమైన కర్మ
3 తెలుసుకొనుట యను క్రియ. ఈమూడును అవశ్యముగానుండి
తీరవలెను. పరిపాకావస్థలో ఈ మూడును కలసి ఏకాకారము
నొంది "తెలివి" యగును. ఇందేయొకటి తక్కువైనను ఈ తెలివి
పూర్తిగాదు. కావున సమస్తజగత్తులోను ఎన్నివిధములగు
కర్తలుందురో ఎన్నివిధములగు తెలియదగిన పదార్థములు
(కర్మలు) ండునో తెలుసుకొనుటకు ఎన్నివిధములగు క్రియలుం
డునో వాటినన్నిటిని పూర్తిగా వివరించి బోధించి ఏకాకార
మగు జ్ఞానముగానున్నదో అదియే "వేదము"

ఇది మూడుస్థాయిలలో నేర్పడును. అవియే కర్మ
ఉపాసనా జ్ఞానములన బడును ఎట్లనగా ఒకవిషయము బోధ
పడవలెనన్నచో ఆవిషయము నెరిగిన వారివద్ద తెలుసుకొనుట
గ్రంథమునభ్యసించుట బోధింపబడు కాలమందు తనకవసర
మగు సందేహనివృత్తికర విషయములను వ్రాసుకొనుట
ఇత్యాదిగురుశిష్య దేహేంద్రియ మనోవ్యాపారములు, దీపము,
కలము, కాగితము మొదలగు పరికరములు ఇవన్నియు ఆవశ్య
కములు. ఇది తెలుసుకొనుటలో ప్రథమావస్థ లేక తెలివి
యొక్క ప్రథమస్థాయి గాన వేదములోని కర్మభాగమని
పరిభాషించుట ఉపపన్నమే యగుచున్నది.

ఈ తెలుసుకొనువాడు అనేకమారులు తదర్థమును
మననమొనర్చి అందలి సాధక బాధకముల నాలోచించి తృప్తి

కరమగు సమాధానము గోచరించువరకు మనస్సులో ఆవృత్తి నొందచ్చి దృష్టిని పొందును. ఇది తెలుసుకొనుటలలో ద్వితీయావస్థ లేక తెలివియొక్క ద్వితీయస్థాయి. ఇందు శిష్యునియొక్క మనోవ్యాపారము యొక్కటితప్ప మిగిలిన సాధనములతో నిమిత్తముండదు. ఇదియే వేదములలోని ఉపాసనా భాగమనబడును.

ఆ పైని ఈ తెలివి తెలుసుకొనువాని స్వరూపమేయగుచున్నది. ద్వితీయస్థాయిలో తన యందనేక తెలువులున్నను ఎప్పటికప్పుడు అంతరించు ఒక తెలివిమాత్రము మనస్సులో కార్యోన్ముఖముగానుండి మిగిలిన తెలువులన్నియు కారణరూపముగా నుండుచున్నవి. కావుననే ఇట్టి తెలువులును తనస్వరూపములైయున్నవి. చిన్నముల్లు కాలిలో గుచ్చుకొన్నచో సహింపజాలనివాడు అనేక తెలువులను ఎట్లు భరింపగల్గుచున్నాడు? ముల్లు తనకంటె వేరైనవస్తువగుట జ్ఞానము తన స్వరూపమేయగుటయే ఇందులకు కారణముగదా! ప్రతివాడును తన తెలివిని ప్రతిక్షణమందును వినియోగింప శక్తుడైయుండుట సర్వలోకానుభవసిద్ధము కావుననే వైద్యవిద్యయొక్క స్వరూపమే వైద్యుడు వైద్యుని స్వరూపమే వైద్యము. ఈ విధముగా సమస్త తెలువులున్ను తెలిసినవాడున్ను ఏకరూపులగుచున్నారు. ఇప్పుడీజ్ఞానము నాతడితరులకు బోధింపగలడు. అందులకవసరమగు అనేక బోధనా పద్ధతులను సృజింపగలడు. ఇదియే కారణజ్ఞానమనబడును. ఇది విద్యయొక్క తృతీయావస్థ. దీనినే వేదములోని జ్ఞాన భాగమందురు.

ఇట్లనేక విషయములను తెలుసుకొన్న కొలదియు వీని జ్ఞానమభివృద్ధియగుచు, ఆయావిషయతాదాత్మ్యము నొందు

చున్నది. కాని వాని మొదటి విషయజ్ఞానము రెండవ విషయజ్ఞానముతో కలిసి, ఏకాకారమును బొందుచున్నది. ఎట్లనగా మనకు మనుష్యజ్ఞానము, వృక్షజ్ఞానము, మొదలగు అనేక విషయజ్ఞానములు, మనస్సులో భిన్నభిన్నములుగా నుండుచున్నవి గాని కారణరూపములో నేకాకారముగా నుండుట సర్వానుభవసిద్ధము. ఇంతేగాక ఒకడుముందు గణిత శాస్త్రమును పూర్తిగా జ్ఞానియై పిమ్మట పదార్థవిజ్ఞానశాస్త్ర జ్ఞానియగుచో నాతడీ రెండుశాస్త్ర సిద్ధాంతములను ఒకదానితో నొకటి మేళవింపజేసి రెంటికి కారణ జ్ఞానములకు నన్నదెచ్చి ఏకత్వము నొందించును. ఇట్లాతడన్ని శాస్త్రముల నభ్యసించునో అన్నిటి కారణజ్ఞానములను మేళవింపజేసి ఏకాకారము నొందించును. ఇట్లు సమస్తజగత్తులోని, సర్వపదార్థములను, వాటి మూలకారణమును, ప్రత్యక్షముగా తెలిసికొనుటయే ఈ తెలివికి పరమావధి. ఇదియే వేదశబ్దమునకు ముఖ్యార్థము. అట్టిజ్ఞానము యొక్క ఏకదేశము లేగదా! ఒక్కొక్క కారణజ్ఞానము! అట్టి దీనిఏకదేశములే ఉపాసనాభాగమున్ను, దానిఏకదేశములే కర్మభాగమున్ను దానిఏకదేశములే సర్వజగత్తున్ను, యను సంగతి యుక్తిసహమున్ను, ప్రమాణమున్ను అయియున్నది.

వేదనిత్యత్వము

జ్ఞానియగు అధ్యాపకుడు, శిష్యునకు బోధింపదలచుకున్న జ్ఞానభాగమును తన స్వరూపమగు అఖండజ్ఞానములోనుంచి విభజించి తృతీయస్థాయిలోనికివచ్చి క్రమముగా ద్వితీయ

స్థాయికి, ప్రథమస్థాయికివచ్చి శిష్యునకుపదేశించును. శిష్యుడు ప్రథమస్థితిలో గ్రహించి ద్వితీయస్థితిలో మనన మొనర్చి తృతీయ స్థితిలో కారణరూపము నొందించును. ఇట్లే వేద మొక్కటియే అధికారులబట్టి ఆరోహణ అవరోహణ క్రమములచే ప్రవర్తిత మగుచు, స్థాయిభేదము నొందుచున్నదేగాని స్వరూపముచే ఏకరీతిగానున్నది. ఎందరు గురుశిష్యులుమారుచున్నను వేదము మారుట లేదు.

ఈ వేదము ప్రథమస్థాయిలో గురు శిష్యుల స్థూల దేహేంద్రియాదుల నాశ్రయించి ఉన్నంతవరకు ఇంద్రియవృత్తిలో ఉన్నట్లును ఆ ఇంద్రియవృత్తి నశించుటతోనే నశించినట్లును ఉండును. ద్వితీయస్థాయిలో మనస్సును లేక సూక్ష్మదేహము నాశ్రయించి యున్నందున మనస్సున్నంతవరకు ఉన్నట్లును లేనపుడు నశించినట్లును భాసించును. తృతీయస్థాయిలో కారణ దేహము నాశ్రయించి యున్నందున అదిఉన్నంతవరకు ఉన్నట్లును లేనపుడు నశించినట్లును భాసించును. తెలివిమాత్రము ఇన్నిస్థాయిలలోను ఏకరీతిగానున్నది. ఆశ్రయభేదముచే భిన్నముగాను అనిత్యముగాను భాసించును.

ఇందు ప్రథమస్థాయికంటె ద్వితీయస్థాయి ఎక్కువ కాలమును అంతకంటె తృతీయస్థాయి ఎక్కువకాలమును ఉండుట సర్వలోకానుభవమైనది గాన ఈ తెలివి ఉత్తరోత్తర శ్రేష్ఠముగా నున్నది. ఈ త్రివిధజ్ఞానమే ప్రతిజీవునియొక్క స్వరూపము. దేహేంద్రియాదులు ఆ తెలివియొక్క ప్రస్తారములై దానిని సూచించును. అనగా ఒకరీతిగా ఈ త్రివిధజ్ఞాన

ములున్న శ్వాన మనుష్య దేహము, ఇంకొక రీతిగానున్న శ్వాన పశు దేహము ఈ ప్రకారము జ్ఞానోత్కర్షచే సమష్టిని బ్రహ్మ లోకపర్యంత దేహములున్న జ్ఞానాపకర్షచే మనుష్యాది స్థావరాంత దేహములున్నప్పటికి యు సహజమేయగును. ఇంకే స్థాయిలోని తెలివి ఎట్టివృద్ధి చేసుకొనవలెనో కూడ ఈ వేదమే బోధింపవలెనుగదా! ఆధ్యాత్మిక శ్రేయజ్ఞానము లోకోత్తర శ్రేయజ్ఞానాభివృద్ధికి సాధనమగుట సార్వజనీనము.

కావుననే గురుశిష్యులను ఆశ్రయములులేక ఉపాధులు మారినంతమాత్రముచేసి వేదము మారకపోవుటవలననే ఒక దేహముతో సంపాదించిన తెలివి ఆ దేహ మరణముతో నశింపక మరియొక జన్మలోని కనుసరించుట సోపపత్తికమే యగుచున్నది. ఏలననగా ఈ తెలివి ప్రథమస్థాయినుంచి క్రమముగా నుత్తమస్థాయినొందు స్వభావముగలదియు. నిత్యమైనదియు నగుటచే, ఏయే తెలువులు ఏయే స్థాయిలోనుండగా ఈ ఆశ్రయమగు దేహము పోవునో ఆ తక్షణమే ఆయాస్థాయిలకనువగు దేహము నాశ్రయించును గావుననే ఈ దేహత్యాగకాలమున కాతని కెన్ని తెలువులు ఏయే స్థాయిలలోనుండునో వాటినిబట్టి అందులకనువగు దేవమనుష్యలతాది దేహములను ఈ తెలువులే సృజించి, పొందును. అందుచే కొందరు ఆజన్మసిద్ధులుగను, మరికొందరు కొన్ని విషయములలో అధికమైన తెలివికలవారుగను, ఇత్యాదిగా నేటికిని గోచరమగుచున్నారు.

ఇట్లు తెలివి మూడుస్థాయిలలోనుండి చివరకు పరమా వధిని బొందునని క్రింద చెప్పబడియెను. మూడవస్థాయి లోగూడ శబ్దజ్ఞానము స్పర్శజ్ఞానము గంధజ్ఞానము ఇత్యాదివిశేషములు వ్యాపించియుండును. ప్రపంచ కములోని అన్ని పదార్థములయొక్కయు జ్ఞానము పూర్తియగునంతవరకు ఈ విశేషములుండును. అప్పుడు నిర్విశేషమగును. ఇదియే ప్రతివారియొక్క జ్ఞానస్వరూపము. ఇదియే "జ్ఞాన"మన బడును. అన్నిటికంటె పెద్దదిగాన "బ్రహ్మ"యనబడును. దేశ, కాలాదులచే పరిచ్ఛేదము లేనిదిగాన "సత్య"మనబడును. ఎన్న టికిని నాశములేనిదగుటచే "అనంత" మనబడును. ఆనందమే దీని స్వరూపము. ఇట్టిది వేదశబ్దమునకు ముఖ్యార్థము.

ఇట్టి పూర్ణజ్ఞానము, తృతీయస్థాయి, ద్వితీయస్థాయి ప్రథమస్థాయి, అను పరంపరచేమాత్రమే తెలియనగుననియు మరియొక ఉపాయ మెంతమాత్రము లేదనియు చెప్పుట ఉపపన్నమే యగుచున్నది జగత్తులోని ప్రతిపదార్థమునందును ఇదియున్నది. దీనియందు జగత్తంతయు భాసించుచున్నది. తెలివి మారిన కొలదియు, తదాశ్రయమగు దేహము మారుచున్నందున, ఆశ్రయమగు దేహాదిజగత్తంతయు అనిత్యము. ఈ వేదము లేక జ్ఞానము మాత్రము నిత్యము. ఆశ్రయమగు దేహాది జగత్తంతటియొక్క ప్రామాణ్యము (యథార్థబుద్ధిజనకత్వము) దీనిపై నాధారపడినది. అనగా ఈ జ్ఞానము పూర్తిగా తెలుసు కొనునంతవరకు దేహాదికమే సాధనము. గాన జగత్తంతయు "పరతః ప్రమాణము" – ఈ జ్ఞానముమాత్రమే "స్వతః

ప్రమాణము" — పురుషుల ప్రయత్నముచే బుట్టునదిగాక, ఈ పురుషుల పుట్టుకకు పూర్వమందును, స్థితికాలమందును, లయకాలమందును, ఉండి, సర్వపురుషులకు స్వస్వరూపమైనందున ఈ జ్ఞానముమాత్రమే "అపౌరుషేయము" — అశ్రేయమై అనిత్యమగు జగత్తంతయు "పౌరుషేయము" అనగా తన ప్రయత్నముచే నేర్పడినది.

ఇట్టిజ్ఞానము నుపదేశించుటకు, ఎక్కడ ప్రారంభించవలయునో, అచటనుండి పూర్తిగా బోధకలగునంతవరకు సమగ్రముగా నుపదేశించు వాఙ్మయమంతయు, "వేద" మనబడును కావుననే, వేదభాష్యకర్తలగు శ్రీ శబరస్వామియు శ్రీ విద్యాశంకర భగవత్పాదులును, శ్రీ విద్యారణ్యులున్ను "తాదర్థ్యాద్గ్రంథోపి వేద ఇత్యుచ్యతే" అనియుపదేశించిరి.

ఇక నీవేదములోని అవాంతర భేదములఁ దెలిసికొందము:—

ఋగ్యజుస్సామవేదములు

తెలుసుకొనుటకు కర్త, కర్మ, క్రియలను మూడు పదార్థములవసరమని లోగడ చెప్పబడినది. ఏ వస్తువునైనను పుష్కలముగా తెలుసుకొనుటకు 1. ఆవస్తువ కేర్పడుటకు హేతువు, 2. ఆ వస్తువుయొక్క స్వరూపము, 3. ఆ వస్తువు వలన ప్రయోజనములు అను మూడింటిని పూర్తిగా తెలుసుకొనవలెను. అప్పుడే ఆ వస్తువు పుష్కలముగా తెలియబడగలదు. ఇందేదిలోపించినను ఆ తెలివి పూర్తిగాదు.

కావున అనేక విషయములను తెలిసుకొను అనేక కర్తలనందరను, వారిస్వరూపములను, అందులకు హేతువులను వారి ప్రయోజనములను పూర్తిగా బోధించునదొక వేద భాగము. ఇది ఋగ్వేదమనబడును. అట్లే అనేక కర్తలచే తెలియబడు సమస్త జగత్పదార్థములను (కర్మలు) వాటి యన్నిటి స్వరూపములను అందులకు హేతువులను, వాటి అన్నిటి ప్రయోజనములను పుష్కలముగా బోధించునదింకొక వేదభాగము. ఇది సామవేదమనబడును. క్రియయనగా కర్తకు, కర్మకును సంబంధమును గలుపునదేగదా! గాన సమస్త జగతులోని సర్వకర్తలచే, సర్వకర్మలకును సంబంధమును గలుగ జేయు సర్వక్రియలను, అనగా ఎట్టికర్తకు ఎట్టివిషయము తెలియబడుటకు ఎట్టిక్రియ అవసరమో అట్టి సర్వక్రియలను, ఆ క్రియల స్వరూపములను, అందులకు హేతువులను అందుల ప్రయోజనములను పుష్కలముగా బోధించునదొక వేదభాగము ఇది యజుర్వేదమనబడును. ఈ ఋగ్యజుస్సామసంజ్ఞలకు గల ఉపపత్తులనేకములలో నిదియొకటి. ఉదాహరణద్వారా దీనిని వివరింతము.

రాముడనువాడు కృష్ణుడనువానిని గూర్చి తెలుసుకొనగోరుచో రాముడు కర్త - కృష్ణుడు కర్మ - తెలుసుకొనుట క్రియ గదా!

కర్మయొక్క వివరములు

1. కృష్ణుని స్వరూపము:— అతని పొడవు, లావు, బరువు ప్రతిక్షణమందును పరిణమించుట, శబ్ద, స్పర్శ, రూప

రసగంధములు, వచనాదాన గమన విసర్గ ఆనందములు, ఇత్యాదులన్నియు స్వరూపములేగదా!

2. ఈస్వరూపములోని సర్వవిశేషములకు హేతువు పూర్తిగా తెలుసుకొనుట.

3 ఈస్వరూపములోని సర్వవిశేషములకు ప్రయోజనములను పుష్కలముగా తెలుసుకొనుట — తాను చేయు క్రియ వలన తాననుకొన్న ప్రయోజన మొక్కటియేనా! ఇంకేమైనా ప్రయోజనములు గలవా? అనునీమూటిని పూర్తిగా తెలుసుకొన్నపుడు కర్మనుగూర్చి తెలుసుకొనుట పూర్తియగును.

కర్త యొక్క వివరములు

1. కర్తయగు రాముడు కృష్ణుని చూడవు తెలుసుకొనుట కెట్టిక్రియ నొనర్చవలెను? ఇట్లే లాభ్య మొదలగు అన్ని గుణస్వరూపములకును ఎట్టిక్రియలు? ఇవియే తనయందలికర్తృత్వ స్వరూపము.

2. ఈఅన్నికర్తృత్వములకును హేతువులు.

3. ఈ అన్నికర్తృత్వములకును ప్రయోజనములు — తనకు యితరులకు ఎవరెవరికి ఎన్నిప్రయోజనములు? అనునీమూటిని పూర్తిగా తెలుసుకొనవలయును.

క్రియ యొక్క వివరములు

1. క్రియయనగా కర్తయందలి వికారము గదా! రాముడు నడచుచున్నాడు. అనువాక్యమునందు నడచుట

యత్క్రియ రాముని వికారమనుట నిర్వివాదము (యదాశ్రయా క్రియాతమ విషయీకృత్య నైవాత్మానం లభతే– శంకరభాష్యం)

అతనిలాగును తెలుసుకొనుటయను తనవికారమునకు స్వరూపము; అట్లే కృష్ణుని శబ్దాదులను తాను తెలుసుకొనుట యను సర్వవికారములకు స్వరూపము తెలుసుకొనుట– చూచుట, వినుట మొదలగు క్రియలన్నియు తనవికారములే గదా! వీటియన్నిటికి స్వరూపమేమో తెలుసుకొనుట–

2. అట్లే ఈక్రియలన్నిటికి హేతువులను తెలుసుకొనుట.

3. ఈ క్రియలన్నిటివల్ల తనకుగలుగు ప్రయోజనములు ఇతరజీవులందరిలో ఎవరికెట్టి ప్రయోజనములు గలుగునో తెలుసుకొనుటయను మూడును పుష్కలముగా తెలియబడవలెను. అనగా తానుచూచునపుడు తనకర్తృత్వమెట్టిది? వినునపుడు తన కర్తృత్వమెట్టిది? ఇత్యాది సర్వ కర్తృత్వములకు, స్వరూప హేతు, ప్రయోజనముల నెరుగవలయును.

ఇందొక విశేషమును గమనింపవలయును – కర్త యందలి శబ్దస్పర్శాదులను, కర్త తెలుసుకొనుట సర్వజన విదితము. సజాతీయ వస్తువు సజాతీయవస్తువునే గ్రహించును గాని విజాతీయవస్తువును గ్రహింపలేదు. శబ్దమును శ్రోత్రేంద్రియమే గ్రహించును గాని మరియొకటి గ్రహింపలేదు. కావున కర్తను, కర్మను, సజాతీయత ఉండితీరవలయునుగదా! అట్లే రాముడు చెట్టును తెలుసుకొన్నప్పుడుగూడ, చెట్టు యందును, రాముని యందును, సజాతీయమగు శబ్దాదులుండి

తీరవలయును, అట్లే జగత్తులో స్థావరములనుగాని జంగమములను గాని ఆకాశ వాయ్వాదులనుగాని అతలాది అధోలోకములను గాని; భువరాది సత్యలోకాంతమగు ఊర్ధ్వలోకములనుగాని, విషయకోటి లేక కర్మకోటిలోచేరు (Objective world) ఏ పదార్థమును (కర్త) తెలుసుకొన్నను, ఈసజాతీయతా నియమము ననుసరించి కర్త, కర్మలు రెంటియందును సమానత్వ సాదృశ్య ముండితీరవలయును. ఇదియే వేదనమనబడును ఇదియే తెలుసు కొనుట యనుక్రియయొక్క తాత్పర్యము.

అట్లే రాముడను కర్తకు తనదేహము ఇంద్రియములు మనస్సున్నగూడ కర్మకోటిలోచేరితన తెలివికి గోచరమగుచుండుట సర్వానుభవసిద్ధమైనందున, తాను దేహేంద్రియ మనస్సులకంటె విలక్షణుడనియు, అదియే తననిజరూపమనియు, ఈ రెంటికీ సజాతీయత ఈ జ్ఞానమేననియు ఋజువగుచున్నది. ఈ సర్వలోకానుభవమే జ్ఞానము లేక వేదముయొక్క ఏకత్వ, నిత్యత్వ, అపౌరుషేయత్వ, అనంతత్వ, సత్యత్వ, ఆనంద రూపత్వాదులను ఋజువుచేయుచున్నది.

ఇట్టిస్థితిలో, కర్తయొక్క స్వరూప హేతుప్రయోజన ములను పూర్తిగా తెలుసుకొనుటకు, కర్మయొక్కయు క్రియ యొక్కయు స్వరూపాదుల సాదృశ్యము తెలుసుకొనతీరవలయును అనుట యుక్తియుక్తమేగదా. కావుననే మూడు వేదభాగము లున్న సమిష్టిప్రయోజన మిచ్చునవి.

ఈ జ్ఞానరూపమగు సాజాత్యమే వ్యవహారము కొరకు, అనగా సులభముగా గుర్తించుట కొరకు "దేవతలు" అనుసద

జ్ఞానోపాసనమన్నది కర్తయందలి శబ్దమును, కర్మయందలి శబ్దమును సజాతీయముతో స్పందింపజేయుటయను క్రియారూపము ద్వారా ఐక్యమొనర్చుటయే ఈ దేవతాశబ్దార్థము. ఇది కర్త, కర్మ, క్రియలను మూటిని కలిపి ఏకాకార జ్ఞానవృత్తిని కలుగజేయుటవలన కృతార్థమగును. ఇట్టి శబ్దసాజాత్యశక్తి ఒక దేవత - స్పర్శసాజాత్యశక్తి మరియొక దేవత - రూపరసగంధవచన ఆదాన గమన విసర్గ ఆనందాది సాజాత్యశక్తులాయా దేవతలు. వీనే ఇంద్రియములను అగ్ని విష్ణు ఇంద్రాది అన్వర్థసంజ్ఞలతో నోస్పాదున్నారు.

కావుననే, కర్త కర్మ క్రియలు మూడును భిన్న భిన్న దేశకాలాదులలోనుండుచో ఎట్టి జ్ఞానమును కలుగనేరవనుట యుక్త్యనుభవసిద్ధమైనందున కేవలఋగ్వేదము, కేవలయజుర్వేదము, కేవలసామవేదము భిన్న భిన్న దేశకాలాదులలో నున్నచో ఎట్టి ప్రయోజనకారులు గానేరవు. ఈ మూడును కలసిననే, ఏ ప్రయోజనమైనను ఘటించును. జ్ఞానముయొక్క మూడు స్థాయిలలోను ఈ వేదత్రయ నియత సాహచర్యమత్యంతావశ్యకము. జ్ఞానముయొక్క పరమావధియగు "ఆత్మ" రూపములో మాత్రము ఎట్టి సాధనాపేక్షయు లేదు.

అథర్వవేదమనునది, పై వేదత్రయములో మానసికముగా ఉచ్చరింపబడిన భాగములుమాత్రమేగాని, స్వతంత్రమైన భాగముగాదు. సర్వయాగములందును బ్రహ్మయను సంజ్ఞగల ఋత్విక్కు, ఇట్లుచ్చరించును.—ఒక జ్ఞానక్రియలోని కర్త ఇంకొకదానిలో కర్మయగుటయు, అట్లే ఒకజ్ఞానక్రియ

లోని కర్మ, ఇంకొకదానిలో క్రియయునటయు సర్వానుభవసిద్ధముగాన, కర్త, కర్మలను బోధించు ఋక్సామవేదములు గ్రంథములలో ఏకరీతిగానుండును. అనగా ఋగ్వేదమే గానమొనర్పబడినప్పుడు సామవేదమను సంజ్ఞనొందును. (శాబరభాష్యం)

వేదప్రయోజనము

స్వర్గము, అపవర్గము అను నవాంతర భేదములుగల సుఖమే వేదప్రయోజనము.

మూడు స్థాయిలలోనుండు తెలివియే తనకనునగు దేహాదికము నేర్పరచుకొనునని లోగడ చెప్పబడినది. ఇది సమగ్రముగాని కారణముచేతనే, తానుసత్యరూపము, జ్ఞానరూపము, ఆనందరూపము, అనంతరూపముఅని గుర్తింపలేక, అసత్యరూపము, జడరూపము, దుఃఖరూపము, పరిచ్ఛిన్నరూపమున్ను అగు దేహాదికమే తానను తలంపుతో జీవుడు వ్యవహరించును. ఒకప్పుడు దేహమే తానని, మరియొకప్పుడు చక్షురాదీంద్రియమే తానని, ఇట్లుతలచుచు, ఆనందము తనస్వరూపమే యనియెఱుగక, ఎచ్చటనో ఉన్నదని తలచి అందులకై ప్రవర్తించును. అచట తానుతలచిన ఆనందము లభింపకపోవుటచే మరియొక విషయమును గోరును. ఇట్లుకోరుచు, అనుభవింపుచు, అనుభవించు సమయములోగూడ తిరిగికోరుచు ప్రవర్తించును.

దేహధారులందరియొక్క ప్రవర్తన లన్నిటియందును అతడొక ప్రయోజనమును మాత్రమే అపేక్షించినను, వాని

తెలివియొక్క స్వభావబలముచే నాతనికా ప్రవర్తనచే ఏడు విధములగు ప్రయోజనములు ఘటిల్లును. వేదవేత్తకు ఆ ఏడును తెలియును. అజ్ఞునకు తెలియదు. ఇట్లొక జీవుడీజన్మలోకాని ప్రవర్తించిన వృత్తులు ఈ జన్మలోని అనుభవములకు మాత్రమే గాక ఉత్తరజన్మలోని అనుభవమునకుగూడ నిమిత్తమగును. వంశానుగత "అదృష్ట"ముగూడ ప్రతివాని అనుభవమునకు నిమిత్తమగును. ఎట్లనగా ఒకడు మరణింపగానే, ఆతని ఆస్తి కుమారులకు సంక్రమించుటయు, ఈ రీతిగా కొన్నితరముల వరకు ఆ ఆస్తి అనువృత్తమగుటయు లోకసిద్ధమైనట్లే, ఒక జీవుని కోరికలుగాని ప్రవర్తనలుగాని, ఒకానొకరూపములో నుండి, అతని వంశమందు ఏడుతరములవరకు అనువర్తించును. 1. ఇష, 2. ఊర్జ, 3. వ్రత, 4. మయోభువ, 5. వసు, 6. ఋతు 7. హోత్రా అనుయేడును వీటికి సార్థకములగు వైదికసంజ్ఞలు.

ఒకనికి "ఇష"ముద్వారా తండ్రితోను, "ఊర్జ"ము ద్వారా తాతతోను, "వ్రత"ముద్వారా ముత్తాతతోను, ఈ రీతిగా, తనవంశములోని, పైవారేడుగురుతో సంబంధముండును. ఇట్లే తన కుమారులు మొదలగు తరువాత సంతతి వారితో గూడ సంబంధముండును. కావుననే ప్రతివాడును పుష్కలముగా మృతుడుగాలేడనియు, పుత్రాదిరూపముతో నున్నాడనియు, ఐతరేయ బృహదారణ్యాదు లుపదేశింపు చున్నవి.

ఇట్లనేక జన్మలలో తన ప్రవర్తనలున్ను వంశానుగత "అదృష్ట" మున్ను కలసి ప్రతివానికిన్ని దేహానుభవాదులకు నిమిత్తమగుచున్నది. ఇందు సుఖదుఃఖములు రెంటికిని బీజము

లుండునుగాన దీనననుసరించి ప్రతివానికిని సుఖ దుఃఖములు గల్గుచుండును. ఇది ఒకప్పుడు చేయబడినదిగాన కర్మయనియు, అనుభవమునకు పూర్వము కనబడదుగాన "అదృష్ట" మనియు పరిభాషింపబడినది ఇది రెండువిధములు:— 1. పరిణమించి నదిగాన "ప్రారబ్ధ" మనబడును. 2. పరిణామమునొందుచున్నది గాన సంచితమనబడును. ఇందు ప్రారబ్ధమీ దేహమున్ను, దీని అనుభవములున్ను, సంచితము ముందురాబోవు జన్మలకు అందలి అనుభవములకు పనికివచ్చు "బీజరూపము"

ఈ కర్మ ప్రాబల్య దౌర్బల్యములనుబట్టియు పరిణామ కాల భేదమునుబట్టియు మూడువిధములుగ నున్నను, ఆజీవుని ఆశ్రయించియేయుండును. వాతపిత్తశ్లేష్మముల హెచ్చుతగ్గులచే గల్గు సుఖదుఃఖములు, కామక్రోధాదులచేతను శమ దమాదులచేతనుగల్గు సుఖదుఃఖములు, పదార్థములను పూర్తిగను సరిగాను గుర్తింపకపోవుట ఇత్యాదులన్నియు ఈ కర్మరూపములే గాన వీటిని క్రమముగా పోగొట్టుట వేదప్రయోజనములలో నొకటి. ఇట్టి వేదభాగము "కర్మకాండ" యనబడును. ఈప్రయోజనమునకే "స్వర్గ"మని సంజ్ఞ. స్వర్గశబ్దమునకు సుఖమనియర్థము. చీమ, గరికె మొదలగు సర్వప్రాణికోటికి సుఖవాంఛ స్వభావసిద్ధము. కోరిన సుఖము లభించినతరువాత అంతకంటె నధిక సుఖమును కోరును. ఇట్లు తరతమ భావముతో నొప్పు ఉత్తరోత్తరోత్కృష్టమగు సుఖమే "స్వర్గము" (శాబరభాష్యం) అట్టి సుఖభేదములన్నిటికి సాధనములే వేదబోధలు. ఎట్టిసుఖమును గోరి తత్సాధనము ననుష్ఠించునో అట్టిసుఖ మాతనికీజన్మలోను

ఇతరజన్మలలోను లభించును. ఈ సుఖములలో పిపీలికాది, సార్వభౌమాంత సుఖభేదము సర్వలోక ప్రత్యక్షము. ఇక నాముష్మిక సుఖములన్నియు వేదము బోధించుచున్నది. యౌవనములోనుండి సర్వవిద్యాపారంగతుడై ధనధాన్యసమృద్ధముగు సమస్త భూమండలమును పాలించు సార్వభౌముని యానందమే మానుషానందమనబడును. దీనికి నూరురెట్లెక్కువది మనుష్యగంధర్వానందము. ఇట్లు ఉత్తరోత్తర శతగుణోత్కృష్టములు, దేవగంధర్వానంద, పితౄణాం చిరలోకలోకానంద, ఆజానజదేవానంద, కర్మదేవానంద, ఇంద్రానంద, బృహస్పత్యానంద, ప్రజాపత్యానంద, బ్రహ్మానందములు (తైత్తిర 9) వీటికన్నిటికి సాధనములే వేదము. పైకారణము చేతనే ఈ కర్మలు మూడుతరగతులలో నుండును. 1. పాకయజ్ఞములు 2. హవిర్యాగములు. 3. సోమసంస్థలుఅని వాటి పేర్లు. ఇందొక్కొక్కటి ఏడు స్థాయిలలో నుండును.

1 ఔపాసన, 2. స్థాలీపాకం, 3. వైశ్వదేవం, 4. అష్టకా 5 మాసిశ్రాద్ధం, 6. సర్పబలి, 7. ఈశానబలియనునవి పాకయజ్ఞములనబడును. 1. అగ్నిహోత్రం, 2. దర్శపూర్ణమాసలు 3. ఆగ్రయణం, 4. చాతుర్మాస్యలు, 5. పిండపితృయజ్ఞం 6. నిరూఢపశుబంధం, 7. సౌత్రామణియనునవి హవిర్యాగములనబడును. 1. అగ్నిష్టోమము, 2. అత్యగ్నిష్టోమము, 3. ఉక్థ్య 4. అతిరాత్రం 5. ఆప్తోర్యామం, 6. వాజపేయం, 7. పౌండరీకములనునవి సోమసంస్థలనబడును.

ఈ కర్మలందు పై ఋగ్యజుస్సామములను వేదత్రయము అవశ్యముండి తీరవలయును. ఏ ఒక వేదముతోను పూర్తిగా

నెరవేర్చబడదు. ప్రయోగకాలమందు, కొన్ని యజుర్మంత్రములు
దపైని కొన్ని ఋఙ్మంత్రములును, ఆపైని గొన్ని యజుర్మంత్ర
ములు, కొన్ని సామమంత్రములు, ఈ రీతిగా అన్యోన్యసంస్థలో ఈ వేద
త్రయము వినియోగింపబడును. దీనికుపపత్తి కర్తృ, కర్మ,
క్రియాజ్ఞానములు వివరణవద్దనే చెప్పబడినది. కాత్యాయన
ఆపస్తంబాది కల్పసూత్రకారులందరును "యజ్ఞం వ్యాఖ్యా
స్యామః, త్రిభిర్వేదైర్విధీయతే, ఋగ్వేదేనహోతా కరోతి,
యజుర్వేదేనాధ్వర్యుః, సామవేదేనోద్గాతా" ఇత్యాదిగా
స్మరించిరి.

త్రివిధమగు అదృష్టము లేక సంచితమును ఈ కర్మ
కాండ ఎట్లు పోగొట్టునో విచారింతము — పాపము సంపాదించు
నపుడెట్టి అపచారము నిమిత్తమాయెనో, దాని ప్రతీకారమే
పాపనివృత్తి ఉపాయమై తీరవలెను. ఈ జన్మలో ఇతరులకెట్టి
ఉపకార మొనర్చినను అన్యజన్మలలో ఆతనికుపకారమే
జరుగును. అట్లే ఈ జన్మలో ఇతరులకెట్టి అపకారమొనర్చి
నను, అన్యజన్మలలో తనకపకారమే జరుగుననుటయే సర్వ
సాధారణపుణ్యపాపకర్మనియమము.

దీనినిబట్టి స్వలాభముకొరకు ఇతరులను పీడించుటయే
పాపమని తేలినది. దీని వివరింతము — వెనుక దేవతలనగా,
కర్త, కర్మలిద్దరిలోను ఉన్న శబ్దాదులను కలుపు సజాతీయ
శక్తియను జ్ఞాన భాగమని వివరించితిమిగదా! అనగా రాముడు
గ్రామమునుగూర్చి వెళ్ళుచున్నాడు" అను వాక్యమందు రాము
గ్రామములను రెంటిని కలుపు క్రియయే వెళ్ళుట — ఇందు

రాము గ్రామములలోని సజాతీయతను ఈ క్రియ అనుసంధాన మొనర్చి, కర్త, కర్మ, క్రియలను మూటిని ఏకాకారము నొందించునది. ఇట్టి భావనతో ఎట్టి క్రియారూపము గలదో అట్టి సజాతీయవృత్తుల సంధానరూపజ్ఞాన విశేషముండి తీరవలెను. ఇవియే ఇంద్రాది దేవతలు. ఆ క్రియాకాలమందు ఈ దేవతయే తన స్వరూపమై కర్త్రాది త్రిపుటీభేదము లేక ఏకాకారముగుటయే వాస్తవికసత్య—దీనిచే కర్త్రాది త్రయ ప్రత్యేక స్వరూపాది జ్ఞానము స్వాంతఃస్థైర్యమైనది, ఋగాది వేద త్రయమును ఒకేకాలమందుండి తీరవలెను. ఇందేదొక వేదము వల్లను పృథక్ప్రయోజనము సమగ్రముగాదు—

ఇట్టి వాస్తవికతను గుర్తింపలేకపోవుటయే అవిద్యా, పాపము ఇత్యాదిపదములచే చెప్పబడును. దీనిచేత నొకపదార్థము ననుభవించుకాలమందు, తాను, పదార్థము, అనుభవించుట యను త్రిపుటీజ్ఞానమేయుండుట, పదార్థమందు, ఇచ్ఛా రాగ లోభ మోహాదులుండుట, ఇత్యాది సర్వలోకానుభవసిద్ధమైనందున, ఇదియే పాపము—ఇందుకు ప్రతిఫలమును జన్మాంతరమందీతడనుభవించి తీరవలయును

ఇట్టిపాపము దేవతా స్వరూపమును సరిగా గుర్తింపక పోవుటచే గల్గినది గాన, దేవతారాధనమే దీని నివృత్తికి ఉపాయము కావున పాపక్షయము వేదప్రయోజనములలో నొకటి— జ్ఞానమెట్లు స్థూలసూక్ష్మ కారణములను మూడుస్థాయిలలో నుండునో అట్లే ఈ పాపముగూడ మూడుస్థాయిలలో నుండును. రోగాది రూపముతో స్థూలదేహమును, కామక్రోధాది రూప

ముతో సూక్ష్మదేహమును, తెలుసుకొనలేనపోవుట రూప
ముతో కారణదేహమును, ఆశ్రయించియుండును. స్థూల
దృష్టితో బాలబోధకొరకు, ఈ త్రివిధపాపనివృత్తికుపాయ
బోధనలే క్రమముగా పాకయజ్ఞ, హవిర్యాగ, సోమసంస్థలను
కర్మభేదములని గ్రహింపవలెను- మున్ముందు వీటివివరణ
తెలియబడును.

మరల ఈ పాపము ప్రత్యేకముగా, మూడువిధములు:-

అనేకజన్మలలో తానొనర్చినపాపము. ఇది అసత్యవదనము
ఇంద్రియ చాపల్యము, కామము, క్రోధము, ఇత్యాదిరూపము
లతో పరిణమించుచూ ఇతనెన్ని జన్మలెత్తినను అనుగతమగు
చుండును. ఇట్లొక జన్మలోని పాపము రూపాంతరముల నొందు
టయే "ఋషి" శబ్దార్థము గాన ఒకడొనర్చిన పాపములన్ని
టికి అనుభవబాధ్యత నాతనిపై యుండుట న్యాయమేగదా!
దీనికే ఋషిఋణమని సంజ్ఞ - (నిరుక్తము)

2. తనతండ్రి, తాత మొదలగు వంశక్రమానుగతమగు
పాపము. ఇదికూడ వీనిదేహాశ్రయము నాశ్రయించియే యుం
డును. దీని ననుభవించుబాధ్యతకూడ ఇతనిపైనుండును. దీనికే
పితృఋణమని సంజ్ఞ - ఇట్టి పాపము జీవునిచే ననుభవింపబడు
వ్రీహ్యాది సమస్త పదార్థములందును, ఇతనికి రోగ, లోభాద్య
రిష్టములను కలుగజేయు దుష్టశక్తి రూపముతో నుండును.
(తైత్తిరీ బ్రా 2-1)

3. పై రెండువిధములగు పాపమున్ను, దేవతాస్వరూ
పమును తెలియక పోవుటచేతనే ఏర్పడినది గాన, ఏయే దేవ

తల కవచాకారమొనర్చినో, తియూ దేవతల నారాధించుటయే ఇందులకు ప్రతీకారము - దేవతయనగా కర్త, కర్మలు రెంటికి సజాతీయ సంబంధమును సమకూర్చు క్రియాశక్తియేననియు జ్ఞానావాంతర రూపమేననియు చెప్పితిమి. ఇట్టి శక్తులెన్ని భేదములతో నున్నవో అన్ని దేవతలుండుటయు, జ్ఞానరూపముచే నందరకును ఏకత్వమును న్యాయమేగదా! కావుననే ఈ క్రియాశక్తులు సర్వజీవులందును భాసించుచున్నందున ఇంద్రాది దేవతలందరును సర్వవ్యాపకులే.

ఇట్టి స్థితిలో ప్రతిప్రాణియందును ప్రతి క్రియాశక్తియందును వచ్ఛిన్నత ప్రత్యక్షముగా గోచరమగుచుండుటయే ఈ మూడవపాపము, అందుచేతనే, దర్శన శ్రవణాది సర్వ క్రియలందును కొంత పరిమాణమాత్రమే శక్తి, పరిచ్ఛిన్నమగుచున్నది. ఇదియు జీవభేదముచే భిన్నముగనున్నది. మనుష్యులకంటె గృధ్రములకు దర్శన శక్తి హెచ్చుగానుండుటయు, సర్పములకు శ్రవణశక్తి హెచ్చుగానుండుటయు సార్వజనీనము— ఈ మూడవపాపము, పైరెండువిధములగు ద్వారములతో నీతని నాశ్రయించియున్నందున, తదను భవబాధ్యత నీతనిపైగలదు. ఇదియే "దేవఋణ"మను సంజ్ఞతో నున్నది.

కావుననే పైరెండు ఋణములను తీర్చుటకొరకైన ప్రవృత్తికంటె ఈ ఋణప్రతీకారము ఎక్కువప్రక్రియతో గూడియున్నది. వేదముయొక్క అధ్యయనము బోధకొరకును, బోధతాచరణకొరకున్ను యనునూత్రిగూడ దీనికుపోద్బలకము— ఇట్లు ప్రతివాడును ఈ మూడుఋణములచే గ్రస్తుడైయున్నాడు.

లేక ప్రతివాడును స్వస్వరూపమును గుర్తించుటకే మూడు పాపములు అడ్డుపడియున్నవి. (తైత్తి సం. 6-3) ఈ త్రివిధ పాపనివృత్తికరమైనదే వేదములోని "కర్మకాండ". దీని ననేక జన్మలలో నాచరించినవారికే చివరిజన్మలో నిత్యానిత్యవస్తు వివేకము, ఇహాముత్రార్థఫల భోగవిరాగము, శమదమాది సాధనసంపద, ముముక్షుత్వమును సాధనచతుష్టయసంపత్తి గల్గి, అశేషవేదముయొక్క పుష్కల తాత్పర్యమగు జ్ఞానపరమావధి నొందును. అట్టివానికి ఋణత్రయాపాకరణాది కర్మకలాపమంతయు గతజన్మలలోనే పూర్తియైయుండును, ఆజన్మలో నియత కర్తవ్యముగాదు. ఇక నీమూడు ఋణములను తీర్చుటకుపాయమగు కర్మకాండను కొంతవివరముగా తెలిసికొందము.

ఋషిఋణప్రతీకారము

ఒకపుడొనర్చిన పరాపకార హింసాది పాపమును, ఆతనికి రోగ, రాగద్వేషాది రూపమునొందునట్లు పరిణమించుటయే ఈ దోషస్వరూపముగాన తత్ప్రతీకారమిందుకు తగినట్లుగా సేయుండి తీరవలయును. ఇతరులందు దోషదృష్టి, ఇంద్రియచాపల్యము పెద్దలందు తిరస్కారభావము, అసుచిత్వము, గర్వము, దంభము, అస్థిరత్వము, అసత్యవదనము ఆహార పదార్థములలో కొన్నిటియందు ప్రేమ, మరికొన్నిటియందు ద్వేషము ఇత్యాదులీ దోషనిదానములుగాన తత్ప్రతీకారములిందుకు విరుద్ధముగా నుండుట న్యాయమేగదా! కావుననే

అంతరియందు మంచిదృష్టి, మనస్సును ఇంద్రియములను చాపల్యము లేక ఏకాగ్రత గల్గియుండుట, పెద్దలందు గౌరవ భావము, శౌచవిధి నవలంబించుకొనుట, వినయము, దంభదర్పాదులు లేకుండుట, స్థైర్యము, సత్యవచనము. సమస్తాహారపదార్థములందు ఏకరీతినగు దృష్టి ఇత్యాది బ్రహ్మచారిధర్మములన్నియు. ఋషిఋణప్రతీకారములు — స్వగృహమందు తల్లిదండ్రులను మహనీయులతో నున్నయెడల పై ధర్మము లలవడుట కవకాశము లేదు. ముఖ్యముగా సర్వాహారపదార్థములందును రాగద్వేషరహిత సమదృష్టి ఎంతమాత్రము గలుగనేరదు. తనకభిమతపదార్థముల నేకోరి, తల్లిద్వారా లభింప జేసుకొనును. అనభిమత పదార్థములందలి ద్వేషముల్లే యుండుటయేగాక ఇంకను పెరుగును. గావుననే సమస్త భూమండలాధిపతియగు చక్రవర్తికుమారుడైనను, గురుకులవాస మొనర్చితీరవలయును. ఇట్టి ఋషిఋణ పరిజ్ఞానముగాని, దాని ప్రతీకారముగాని, కర్త, కర్మ, క్రియాభేదభిన్నమైనట్టి ఋగ్యజుస్సామములను త్రివిధవేద పరిజ్ఞానముచేతనే ఇది సమగ్రమగును. ఏకాలమందైనను ఒకఋగ్వేదము మాత్రమేయుండి ఇతరవేదము లేకున్నచో, ఈ ఋషిఋణముగాని తత్ప్రతిక్రియగాని పూర్తిగాదు.

పితృ ఋణ ప్రతీకారము:

తనవంశమందు ఏడుతరములవరకు గల అన్యోన్య సంబంధము లోగడ చెప్పబడినది. ఇదియే జాతాశౌచ మృతా

శౌచములకుగూడ ఉపపత్తియగుచున్నది. ప్రతిమానవుడు తనజీవితకాలములో పైమూడువిధములగు పాపములను పోగొట్టుకొనుటకు శాస్త్రీయమగు ప్రయత్నము నొనర్చును. కొందఱకు మాత్రమే కృతార్థులై యుండగా దేహత్యాగ మాసన్నమగుచో, నాతడు తన కుమారునియందు తానొనర్చిన శాస్త్రీయ ప్రయత్నమును, తత్ఫలమును సంక్రమింపజేయును – ఇదియే "సంప్రత్తి కర్మ"మనబడును. అట్టి కుమారుడా యా ప్రయత్నాదులను పూరించి తండ్రిని కాపాడవలయును. అప్పుడే "పుత్రుడు" ననుపేరు సార్థకమగును. (బృహ 1) ఇందు మొదటిది ఆతండ్రి జీవితకాలములో ఏయే దేవతనుపాసించెనో, ఆ ఉపాస్యదేవతయందా తండ్రి దేహమును లయింపజేయుటయే – వేదమును పరమ ప్రమాణముగా విశ్వసించు వారందఱును, ఏ దేవతనుపాసించినను అగ్నిద్వారాగానే ఆరాధింతురుగాన అట్టి ఉపాస్యదేవతారూపమగు అగ్నిలోనే యాతని దేహము లయింపనగును – (తైత్తి ఆర) ఇదియే దహన సంస్కారమనబడును.

ఇట్టి దహన సంస్కారమున కధికారము లేని గర్భస్రావములు, అనుపనీతులు, జాతిభ్రష్టులు, స్వైరవిహారాచార్యాదిదుర్వృత్తులు, ఇత్యాదులకీ యోగ్యతలోపించును. గాని వెనుక జెప్పిన ఇష్ట ఊర్జాదులద్వారా ఈ దోషము తద్వంశీయులనాశ్రయించి యుండును – దీని నివృత్త్యుపాయమే "పిండ పితృయజ్ఞ"మనబడును ఇట్టి అగ్ని దేవతోపాసన అధమ, మధ్యమ ఉత్తమాధికారభేదముచే మూడువిధములుగ నుండును. కావుననే ఉపాస్యదేవతాలయమగు దహన సంస్కారమందలి మంత్రకలాపము

కూడ సూపకవిధములు (భారద్వాజకల్ప సూత్రము) ఇందు
కూడ ఋగ్వేద జ్ఞానములను వేదత్రయము అవశ్యముగా నుండితీర
వలయునేగాని ఏ ఒక వేదముచేతను దహనసంస్కారము
పూర్తిగాదు.

ఇట్లే ఇచట జీవితకాలమును వేదయజనములో గడిపి
మరణించినవారు "బర్హిషదు"లనబడుదురు. ఇచట యాగా
దుల నొనర్పక మరణించినవారు "అగ్నిష్వాత్తు"లనబడుదురు.
ఇవి సార్థక నామములే (తైత్తి బ్రా 1-3) ఇట్టిలోకములో
వారు ప్రవర్తించినరీతినిబట్టి వారుభిన్నభిన్నములగు ఊర్ధ్వాధో
లోకములలో జన్మలెత్తుదురు. అచట వారికనునగు సుప
కారము, తద్వంశీయులద్వారా లభించవలెను. ఇట్లే మతరముల
నరకు నెందరో భిన్నములగు పుణ్యపాప ఉపాధులలోనుండి
సహాయమపేక్షించుటచేతనే తదుపాయములుగూడ అనేక
తరతమ భేదములతో నొప్పితీరవలయును. ఇవియే, నిత్యపితృ
తర్పణము, అగ్నిహోత్ర, దర్శపూర్ణిమాస, అగ్నిష్టోమాది
సర్వయాగములందును పితృభాగములు, చాతుర్మాస్యలను
సావిత్ర్యాగమందు మహాపితృయజ్ఞము, వివాహాది శుభ
కార్యములందు నాందీశ్రాద్ధములును పాకయజ్ఞములు, వైశ్వ
దేవమందు పితృభాగము, ఇత్యాదులు-కావుననే ప్రతి
దేవయాగమందును పితరులకవశ్యము భాగమిచ్చితీరవలయున
(తైత్తి బ్రా 2-1) ఇదిపితృఋణమునుతీర్చునుపాయము.

దేవఋణప్రతీకారము

కర్త, కర్మ, క్రియలను మూటిని కలిపి ఏకాకారము నొందించు జ్ఞానభాగమే దేవతలని లోగడ చెప్పబడినది. కర్త్రాదిభేదములనేకములు గాన దేవతలుకూడ అనేకులు — వీరికపచారమే ఈ పాపము అనగా ఏకాకారమును గుర్తింపక కర్త, కర్మ, క్రియలు భిన్నములని తలచుటయే — అందుచే దీని ప్రతీకారము ఈ మూటియొక్క ఐక్యజ్ఞానమే – ఇందుకు నిదర్శనముగా అగ్నిహోత్రాది సర్వయాగ మంత్రములున్ను, తనయొక్క దేహేంద్రియాదులందును, ఓషధ్యాది సర్వయాగోపకరణములందును, సర్వక్రియలందును ఆయా దేవతా దృష్టిని బోధించుట స్పష్టముగా గోచరించుచున్నది. కావున దేవతలనుద్దేశించి తనసర్వస్వమును త్యాగమొనర్చుటయే దేవఋణప్రతీకారము.

పూర్వజన్మలందు తానొనర్చిన దేవతాపచారమే ఈ జన్మలో తన దేహేంద్రియ, భోగ్యవస్తు రూపములో "ప్రారబ్ద" మైనది గాన, తన్నివృత్తియే దేవఋణప్రతీకారము, దేవతాపచారము, కర్త కర్మ క్రియల నాశ్రయించియున్నందున, ఈ దోషముకూడ త్రివిధము. అందు కర్తృగత దోషము తన దేహేంద్రియాశ్రయమై యున్నది. కర్మగత దోషము, తన భోగ్యవస్త్వాశ్రయమై యున్నది - క్రియాగత దోషము, చూచుట వినుట నడచుట మొదలగు తన సర్వక్రియాశ్రయమై యున్నది. అనగా కర్తృదోషము ఈజన్మలోగాని జన్మాంతర

ముందుగానితెనదేహేంద్రియములద్వారాను, కర్మగతదోషము
తన భోగ్యవస్తువుల ద్వారాను, క్రియాగతదోషము, తనసర్వ
క్రియలద్వారాను అనుభవింపదగియున్నది - ఈ త్రివిధ దోష
ములను, దేవతలయందు లయమొనర్చుట చేతను ప్రతీకార
ముండుట యుక్తి యుక్తమేగదా!

లోకమందు గుణముగాని క్రియగాని స్వస్వరూపముచే గోచరముగాక ద్రవ్యాశ్రయముచే గోచరించును. దూది, సున్నము మొదలగు ద్రవ్యాశ్రయము లేకుండగా కేవల తెలుపును చూడలేముగదా! పురుషాద్యాశ్రయము లేని కేవలగమనక్రియను చూడలేమనుట సార్వజనీనము. అట్లే ఈ త్రివిధ దోషములుగాని దేవతలుగాని స్వస్వరూపముచే గోచరముగావు. అట్టిస్థితిలో వీటిని దేవతోద్దేశ్యముగా త్యాగమొనర్చుట ఎట్లు? ఇందులకుపాయమునుగూడ వేదమే యుపదేశించినది.

ఇందు కర్తృదోషములన్నియు ఇంద్రియాశ్రయములుగాన వాటికి ప్రతినిధులను, కర్మదోషములన్నియు భోగ్యవస్త్వాశ్రయములుగాన వాటికి ప్రతినిధులను, క్రియాదోషములన్నియు, తనయందలి క్రియలనాశ్రయించియున్నందున వాటికి ప్రతినిధులను వేదముపదేశించినది ఇంద్రియ ప్రతినిధులుస్ఫ్యము, కపాలములు, అగ్నిహోత్రహవణి, జుహూ, ఉపభృత్తు, ధ్రువాస్రువము, మొదలగు యజ్ఞాయుధములు, ఇందుజుహూ దక్షిణహస్తమునకు, ఉపభృత్తు వామహస్తమునకు ఇత్యాదిగా సకలావయవములకును ప్రతినిధులుగలవు. ఈ యింద్రియములద్వారా అనుభవింప

జనిన కర్తృదోషములన్నియు, ఈ యజ్ఞాయుధములలోని కాకర్షింపబడి దేవతార్పణ గావింపబడుచుండును. ఇట్లనేక మాసములొనర్చిన కొలదియు, ఇతనికి దోషములు తగ్గుచుండుట న్యాయమేగదా! కావుననే ఈ యజ్ఞాయుధములు "యాన జ్ఞపాత్ర"లను అన్వర్థ సంజ్ఞ కలవియై, ఆ యజమాని దేహ త్యాగకాలమందు, ఆయా పాత్రలాయా దేహావయవము లందుంచబడి యజమాన దేహము దహన సంస్కారము నొందును.

ఇక కర్మదోషముల కాశ్రయమగు భోగ్యవస్తువుల కన్నిటికి ప్రతినిధులు "హవిస్సు" లేక హోమద్రవ్యములు — ఇది "దైవవిత్తము" మానుషవిత్తము అని రెండు విధములు. అందు శ్రోత్రేంద్రియ మాత్రముచే నుపభోగ్యమునకు "దైవవిత్త"మనియు, మిగిలిన సకలేంద్రియోపభోగ్యమునకు "మానుషవిత్త" మనియు సంజ్ఞలు — చక్షురాదీంద్రియము లన్నియు ఇహలోకమాత్రగోచరములనియు, ఒక శ్రోత్రేంద్రియము మాత్రము, అతలాద్యధోలోకములను, భువరాద్యూర్ధ్వ లోకములనుగూడ గోచరమొనర్చుకొనుటయు సర్వలోకానుభవసిద్ధమేగదా! (బృహ) యాగానుష్ఠాన కాలిక సర్వవేద మంత్రములే ఈ దైవవిత్తము. గావుననే దీనికి "శ్రుతు"లను సార్థకసంజ్ఞ — ఇకమానుషవిత్తము చక్షురాద్యనేకేంద్రియ భోగ్యమైనందున అనేకవిధములు ఇవియే, పయస్సు, దధి ఆజ్యము, ఆమిక్ష, వాజినము, పృషదాజ్యము, ధాన, కరంభ, సక్తు, చరు, పురోడాశ, పాశుకహృదయ

జిహ్వాస్యపదాన, వపాదులు – ఈ ప్రతినిధులలోనికి, ఏ సర్వ కర్మగతదోషము లున్నవేని "శ్రుతి" సామర్థ్యముచే నాకర్షింప బడి దేవతోద్దేశ్యకముగా త్యజింపబడును– ఇవియు ప్రతినిధులు యాజమానములే కాన ఒకయజమానికొక్క– యాగీయ ద్రవ్యము మరియొకయజమానికి హవిస్సుకానేరదు ఇట్లనేక మార్గములు యాగముల నాశ్రయించుకొనిదియు, అతని కర్మదోష ములు తగ్గుచుండుట న్యాయమేగదా!

అట్టి క్రియాగత దోషముల క్షయమగు నీతని కర్మ నాది సర్వక్రియలకు ప్రతినిధులే ఋత్విక్కు లనబడుదురు. వీరు నాలుగు గణములు, ఒకొక్కగణములో నలుగు రుందురు. అందు 1. అధ్వర్యుడు 2. ప్రతిప్రస్థాత 3. నేష్ట 4. ఉన్నే తలను వారొకగణము. వీరన్ని కర్మలందును యజుర్వేదము నే పఠింతురు. 1 బ్రహ్మ 2. బ్రాహ్మణాచ్ఛంసీ 3. ఆగ్నీధ్రుడు 4. పోతయనువారు రెండవగణము. వీరన్ని కర్మలందును అథర్వవేద (సర్వవేద)ము పఠింతురు. 1. హోత 2. మైత్రా వరుణుడు 3. అచ్ఛావాకుడు 4. గ్రావస్తుతులనువారు మూడవ గణము. వీరన్ని కర్మలందును ఋగ్వేదమునే పఠింతురు. 1. ఉద్గాత, 2. ప్రస్తోత, 3. ప్రతిహర్త, 4. సుబ్రహ్మణ్యులను వారు నాల్గవ గణము. వీరన్ని కర్మలందును సామవేదమునే పఠింతురు. (ఆపస్తంబ 10)

వీరిలో అధ్వర్యుడు ప్రధానుడు మిగిలినవారందరు వాని ననుసరింతురు. ఇవన్నియు అధ్వరసంజ్ఞలు– యజమాని వీరినంద రను ఋత్విక్కులనుగా వరించు సమయమందున్న, యాగ

సమాప్తి కాలములో ఋత్విజులకు ఆయా యాగములందు వేదముచే బోధింపబడిన 112 మొదలగు సంఖ్యగల గోవులను దక్షిణగా సమర్పించు సమయమునందున్న, పఠించు మంత్రములచే, వీరలందరును యజమానియొక్క సర్వక్రియలకును, దేవతలకును ప్రతినిధులని స్పష్టపడును. ఇట్లు ఋత్విక్కులగువార తను, యజమాని యాగమును నిర్వహించుచున్నాను, కాను సంస్థలేకింటిలోను, తమతము పితృలకుకూడ యజమాని యాగీయద్రవ్యములోనే పిండప్రదాన మొనర్చుటకూడ వేదబోధితమే యైనందున పైయుపపత్తి బలపడుచున్నది. అశ్లేషసర్వక్రియాకారణ కాశ్రయమగుయజమాని దేహమునకు ప్రతినిధి "యాగశాల" యనబడును. అందును శిరస్సునకు ప్రతినిధి "హవిర్ధానము" ప్రాణములకు ప్రతినిధులు "ఉపరవములు" హస్తములకు ప్రతినిధులు "అధిషవణ ఫలకములు" జిహ్వకు ప్రతినిధి "చర్మ" దంతములకు ప్రతినిధులు "గ్రావలు" ముఖమునకు ప్రతినిధి "ఆహవనీయము" నాసికకు ప్రతినిధి "ఉత్తర వేది" ఉదరమునకు ప్రతినిధి "సదస్సు" (తైత్తి సం)

ఈ విధముగా ప్రతినిధులలోని కాయా దోషముల నాకర్షించుచు త్యాగమొనర్చుటకు, ఉద్దేశ్యమగు "దేవత" స్వరూప మొకింత వివరింపబడును. తనయందలి కర్తృ కర్మ క్రియాభావములకు మూలము తనయొక్క ఆహారపరిణామము- ఆహారము దేహావయవముల కన్నిటికి, తదనురూపముగా ప్రసరించినపుడేగదా సర్వవ్యవహారములు జరుగుట! ఇదియే అగ్ని- దేహమందే అగ్ని యున్నప్పుడే జీవించియున్నాడని లేనపుడు

మరణించెదవని శాస్త్రవచనము - ఇంతేగాక సర్వదేహేంద్రియ వృత్తులను తమ తమ కార్యములకు ఉన్ముఖులుగా నొనర్చునదీ అగ్నియే - కాన ఈ కర్మకాండ, సర్వదేవతాప్రతినిధిగా అగ్నిని గ్రహించినది -

జ్ఞానము వలెనే. ఈ అగ్నికూడ మూడుస్థాయిలలో నుండును. ప్రథమస్థాయిలో దీనికి "గృహాగ్ని" లేక "ఏకాగ్ని" లేక "ఆవసథ్యాగ్ని" అని సంజ్ఞ, ఇట్టిస్థాయిలోనున్న అధికారి, ఈ అగ్నియందా యా దేవతల నుద్దేశించి స్వద్రవ్యమును త్యాగ మొనర్చు ప్రక్రియా విశేషములే "పాకయజ్ఞము"లనబడును. ఇక ఈ అగ్నియొక్క రెండవస్థాయి నొకింత విచారింతము.

దేహమందలి సర్వప్రవృత్తులకు హేతువగు ఆహార పరిణామము మూడుస్థాయిలలో జరుగును. 1. ముఖము, 2, హృదయము, 3. జఠరము- క్రియాశక్తి రూపజ్ఞానభాగమే దేవతలైనందున వీరు సర్వజీవులందును, ఉన్నందున, తన ప్రవృత్తులన్నియు తన జ్ఞానానురూపములై యుండుటయుక్తమే- దీనికే దేవతల ఆధ్యాత్మిక రూపమనిసంజ్ఞ- ఇందు తనముఖమందు, హృదయమందు, జఠరమందున్న, ఎట్టి పరిణామములు జరుగుచున్నవో ఏయే పరిణామ ప్రక్రియచే తనకు పాపము (దుఃఖము) గల్గునో, ఏయే పరిణామ ప్రక్రియచే తనకుపుణ్యము (సుఖము) గల్గునో, సామాన్యజీవులకు తెలియదుగదా. కాని పుడు దుఃఖము ననుభవించుచున్నందున ఇక ముందు సుఖమును జన్మాంతరములలో సైతము పేక్షించి తత్సాధనముల నాచరింప వలెను. ఇట్టివాడె రెండవస్థాయిలోనున్న అగ్నినారాధింపనధికారి.

దీనికే "అగ్న్యాధాన"మని సంజ్ఞ — ఇందుముఖమునకు ప్రతినిధియగు అగ్నికి "ఆహవనీయ" మనియు, హృదయమునకు ప్రతినిధియగు అగ్నికి "దక్షిణాగ్ని"యనియు జఠరమునకు ప్రతినిధియగు అగ్నికి "గార్హపత్య" మనియు అన్వర్థసంజ్ఞలు — తన దేహములోని ఈ మూడు స్థానములందున్న జఠరాగ్నులను మునుపటివలె మరల్చిన తనదోషముపోయి ఉత్తరోత్తరోత్కృష్ట సుఖమును గలుగును, ఈయా ప్రక్రియా విశేషములనే హవిర్యాగములేమను, సోమసంస్థలలో మొదటిదగు అగ్నిష్టోమ మత్యగ్నిష్టోమములున్ను బోధించును.

ఇక ఈ అగ్నియొక్క మూడవస్థాయి వివరింపబడును. పైమూడు అగ్నిస్థానములలోను, ఎన్నెన్ని సూక్ష్మస్థానములు గలవో, వాటియన్నిటియొక్క స్వరూపములను, అందున్న హేతువులను, వాటి ప్రయోజనములను, ఇదివరలో ఎట్లు ప్రవర్తించినందుచే నిప్పుడందు దోషము గలిగెనో, వాటికి ప్రతీకారమేమో, ఏయే ప్రక్రియలనాచరించినచో, నీతని ముఖ హృదయజఠరములను స్థానత్రయమందలి సూక్ష్మస్థానములుగాని అందలి క్రియాశక్తులుగాని సంస్కరింపబడి ఇతనికి ఉత్తరోత్తరోత్కృష్ట సుఖము ననేకజన్మలలోగూడ కలుగజేయునో మనుష్యమాత్రునకెంత మాత్రము గోచరింపవుగదా! వాటి నన్నిటిని పుష్కలముగాను సోపపత్తికముగాను బోధించునదే అగ్నియొక్క మూడవస్థాయి. దీనినారాధించు ప్రక్రియా విశేషములనే అతిరాత్రాది సోమసంస్థలైదున్ను బోధించును.

ఈ అగ్ని సర్వదేవతాత్మకుడనుట భావకల్పనా మాత్రముగాని అతిశయోక్తిగాని, ఎంతమాత్రముగాక, స్వరూపనిర్దేశకమును స్వభావోక్తియు అయియున్నది. ఏలననగా దర్శన స్పర్శనాది క్రియాశక్తులైన చక్షురాద్యాత్మక దేవతలన్నియు ముఖ్యప్రాణము జఠరములను స్థానత్రయములో ఏ యొక దానితోను సంబంధములేని స్వతంత్రవ్యక్తులుగా కనుట సార్వజనీనమే. దర్శనాది ప్రతిక్రియలను, ప్రాణత్రయ సంబంధరహితముగా యుండుటలేదుగదా! ఇంతేగాక, మనము, చూచుట వినుట మొదలగు నానాక్రియలొనర్చు కాలములో మన దేహమందెట్టి నాడీచలన సంయోగాదులేర్పడు చున్నవో నాటినేగదా ఈ వేదము బోధించునది. ఇది స్వరూప స్వభావ బోధకమే గాని అతిశయోక్తిగాని భావకల్పనగాని ఎట్లగును?

కావుననే ఈ స్థితిలో అగ్నియున్నప్పుడు వసుదేవత, యనియు, ఈస్థితిలో నున్నపుడు రుద్రదేవతయని ఈ రీతిగా కొన్నిస్థితులనుబట్టి కొందరు దేవతలనుబోధించి, చివరకీస్థితిలో నున్నపుడు బ్రహ్మయనువరకు వస్వాదిబ్రహ్మపర్యంత దేవతాభేదములనీ యగ్నిలో గురించు నుపాయమును వేదముపదేశించినది (తైత్తి ౫॰ 2-1)

ఇంతేగాక అగ్నిలో హోమమొనర్చు సమయమున ఆయా దేవతాధ్యాన మత్యంతావశ్యకమని, అదిలేనిహోమము వ్యర్థమేనని ఛాందోగ్య శ్రుతివలన తెలియుచున్నది. కావుననే యజమాని విద్వాంసుడైనను మానసిక దేవతాధ్యానమునకు, కాయిక వ్యాపారమునకు ఏకతానత్వముకొరకు, తాను

మానసికవ్యాపారమును, ఋత్విక్కులద్వారా కాయిక వాచిక వ్యాపారమును చేయుచున్నాడు.

ఈ ఇంద్రాదిదేవతలు యజ్ఞాగ్నిలో మాత్రమేగాక, తనయందును, సర్వజీవులయందును, ఉన్నవారేయనుఅభిప్రాయము యజమానికి దృఢమగుటకే ప్రతియాగమందును, 1. అగ్నిలో దేవతోద్దేశ్యక స్వద్రవ్యత్యాగమును, 2. యజమానియందు దేవతోద్దేశ్యక స్వద్రవ్యత్యాగమును 3. ఋత్విక్కులందు దేవతోద్దేశ్యక స్వద్రవ్యత్యాగమును ఆవశ్యముగా విధింపబడినది. ఇట్లనేకమార్లు ఈ కర్మలనాచరించిన కొలదియు, ఇతనికి తనయందును సర్వభూతములయందును వ్యాపించియుండు దేవతాజ్ఞానమతిశయించి, తద్వారా రాగద్వేషాది దోషములు తగ్గును. ఇదియే చిత్తశుద్ధియని, సుఖమని, స్వర్గమని, ఉపాత్త దురితక్షయమని, ధర్మమని చెప్పబడును. ఇది వేదప్రయోజనములోని పూర్వభాగము. ఇక రెండవ ప్రయోజనమును తెలిసికొందము.

మోక్షము:

సుఖదుఃఖములు రెండుకలసి 100 మొత్తమైనచో, 1 పాలు పుణ్యము 99పాళ్ళు పాపముగల జీవులు స్థావరములగుదురు. ఇట్లే 50 పాళ్ళు పుణ్యము, 50పాళ్ళు పాపము గల జీవులు మనుష్యులు. 99పాళ్ళు పుణ్యము 1పాలు పాపము గల జీవులే సత్యలోకవాసులు - ఇట్లు పాపక్షయమైన కొలదియు పుణ్యమతిశయించుటచే నూర్ధ్వలోకప్రాప్తియుండును. పుణ్యాతిశయమనగా దేవతాజ్ఞానము పెరుగుటయే - కావుననే కర్మ

కాండలో ప్రవృత్తులైన తత్త్వజ్ఞానమును సంపాదించిన శ్రీకుమారిల భట్టపాదులవంటి ఉత్తమాధికారి, కర్త కర్మ క్రియలకు ప్రతిబంధ లగు యజ్ఞాయుధములను, ఆజ్యాది హవిస్సు ఋత్విక్కులను గ్రహించక తన సేవాభాగమందు నిశ్శేషముగా హవన మొనర్చు కొనును — దీనికే "సర్వస్వార"మని సంజ్ఞ.

ఇట్టివారికి తత్త్వజ్ఞానమే, క్రియాకారక కామ్యాపేక్ష స్థితిలో ఇంద్రాది దేవతారూపము నొందునదియు, అట్టి అపేక్ష లేనిస్థితిలో కృతకృత్యులైనందున, బ్రహ్మయనియు స్థిరమైన నిశ్రేయసముగా నొందును. ఇదియే అపవర్గమనబడును. ఇట్టివారు క్రియాకారక ఫలరూప జననమరణాది సంసారబంధమునుండి విముక్తులుగాన దీనికే మోక్షమనుసంజ్ఞ — ఇట్లుసుఖము లేక ఆనందమే వేదప్రయోజనము. ఈ సుఖము మనుష్యాది ప్రజాపత్యంతము తరతమ భావములతో నిండి యతిక్రమించి దోషలేశ సంబంధము గలిగియున్నపుడు "స్వర్గ"మనిగాని, అభ్యుదయమని గాని చెప్పబడును. నిరతిశయమై దుఃఖలేశసంబంధముగూడ లేనపుడు "అపవర్గ"మనిగాని మోక్షమనిగాని చెప్పబడును.

నిత్యనైమిత్తికకామ్యకర్మలు

ఈ కర్మలు మూడువిధములగు నవాంతరసంజ్ఞలతో నున్నవి. ఇదివరకు ప్రతివానికి త్రివిధదోషములు తప్పకగల వనియు, దేవర్షిపితృఋణత్రయ నివృత్తితప్పక యొనర్చితీర వలెననియు, అపుడే జ్ఞానము గలుగుననియు సోపపత్తికముగా వివరించబడినది. అందు చేనివి "నిత్య"ములనబడును. ఇవి చేయని

వాడు స్వభావసిద్ధదేహేంద్రియ విషయవ్యాపారముచే క్రమముగా నధోగతిని బొందుననుటకు యుక్తికూడ గలదు. ఇతరులకెట్టి అపకారమును నొనర్చినను పాపమని లోగడ చెప్పబడినదిగదా! ప్రతి దేహధారియు ఆహారము నవశ్యము గ్రహించవలెను. ఆహార పదార్థములన్నియు జీవులే గాన ప్రతిదినము తన దేహోప భోగమునకొరకు అనేక జీవులను హింసించవలెను. అట్లే ఉదకమునందునూ సూక్ష్మజీవులున్నారు. పీల్చుగాలియందున్నారు. కంటిరెప్పవాల్చుటచే ననేక జీవులు నశించుచున్నవి. ఇన్నిటివలన వీనికనర్థ పరంపరగలిగి తీరవలయుననుట యుక్తమేగదా! వాటిని తప్పించుకొనుటకే "నిత్యకర్మ"లుపదేశింపబడినవి.

కామ్యకర్మలు :

స్వభావ సిద్ధముగు దౌర్బల్యముచే మానవులు కొందరు నిత్యకర్మలను విశ్వసించి ఆచరింపక పోవచ్చునను తలంపుతో నట్టివారలనుగూడ క్రమముగా నిత్యకర్మల నాచరించునట్లు చేయుట "కామ్యకర్మల" ప్రవృత్తి నిమిత్తము – ఎట్లనగా మానవుడుగూడ తన యైశ్వర్యమును సంతానమును శత్రుజయమును వర్షమును ఇత్యాదిగా కోరునుగాని అందుల కాతనికి తెలిసిన లౌకికోపాయములవల్ల తనయభిమతము నెరవేరక పోయినతర్వాతనైనను ఈ వేదబోధిత సాధనముల నాచరింప నిచ్ఛగించును. ఇవియే కామ్యకర్మలనబడును – ఇవికొద్ది మార్పుతో నిత్యకర్మలవలెనే ఆచరింపబడును. గాన ఈ కామ్య

కర్మనాచరించినపుడుగాని, తత్ఫలితము నొందినతరువాతగాని, ఈ వేదమందు విశ్వాసముగల్గి, తదర్థమును క్రమముగా గుర్తించి సుఖించుటకు సాధనమగు చున్నది,

నైమిత్తిక కర్మలు :

అట్లే పుత్రుడు జన్మించినపుడు, చేయదగిన కర్మ, గృహము దహనమైనపుడు చేయదగినకర్మ, ఇత్యాది శుభాశుభనిమిత్తములు తటస్థించినపుడు, తద్ద్వారా తనకు ఐహికాముష్మిక సుఖప్రాప్తికొరకు చేయుక్రియలకు "నైమిత్తికకర్మల"ని సంజ్ఞ — ఎట్లనగా జన్మించిన కుమారుడు 8విధములగు స్థాయిలలో నెద్దానినైనను పొందవచ్చును. అవేవనగా 1. జాతుడు 2. బ్రాహ్మణుడు 3. శ్రోత్రియుడు 4. అనూచానుడు 5. ఋషికల్పుడు 6. భ్రూణుడు 7. ఋషి 8. దేవుడు — అనునవి — ఇందు త్తరోత్తరోత్కృష్టగలదు. పుట్టినకుమారుడు,వాని విద్యావిజ్ఞానాది బలభేదముచే నీయెనిమిది తరగతులలో, నెద్దియో యొక తరగతికి చెందవచ్చును. గాన తండ్రి, తన కుమారుడు దేవుడు కావలయునని కోరుచో, ఆజన్మకాలమందు "జాతేష్టి"యను నైమిత్తిక కర్మనాచరించి అందుతన యభిమత పూరణకుతగు ప్రక్రియనాచరింపవలెను. ఇట్లే 'ఋషి' 'భ్రూణుడు' ఇత్యాదులలో నెట్టివాడు కావలయునని తండ్రితలచునో అందు కనువగు ప్రక్రియలను ఈ నైమిత్తికయాగ మందాచరింపవలెను (బోధాయన 1-7) ఈ నైమిత్తిక కామ్యకర్మలందుగూడ నిత్యకర్మలందువలెనే ఋగ్యజుస్సామ వేదములన్నియు ఆవశ్యకమే గాని ఏఒక వేదముతోగూడ ఏఒకకర్మయు పూర్తిగాదు.

మంత్ర బ్రాహ్మణ అరణ్యక, ఉపనిషత్తులు:

మంత్రబ్రాహ్మణాత్మకమే వేదము:

వెనుక జుహ్వాది యజ్ఞాయుధములు కర్తృప్రతినిధులనియు ఆజ్యాదిహవిస్సులు కర్మప్రతినిధులనియు ఋత్విక్కులు క్రియా ప్రతినిధులనియు, అగ్ని సర్వదేవతా ప్రతినిధియనియు తెలుసుకొంటిమి. ఈ ప్రాతినిధ్యజ్ఞానమే "మంత్రము"లనబడును. దోషమును పోగొట్టి జ్ఞానమునభివృద్ధి చేయునదీ ప్రాతినిధ్యజ్ఞానమే- అనగా స్రువముతో ఆజ్యమును గ్రహించి "జుహువు"యందుంచుకొని, ఆహవనీయాగ్నిలో అధ్వర్యుడను ఋత్విక్కు హోమమొనర్చునపుడు, ఆజ్యము తన భోగ్యవస్తు ప్రతినిధియనియు జుహువు తనదక్షిణ హస్తముద్వారా చేయు పనులంగలి కర్తృత్వమునకు ప్రతినిధియనియు ఆహవనీయాగ్ని తనముఖమునకు ప్రతినిధియనియు, అధ్వర్యుడు తనదర్శనక్రియకు ప్రతినిధియనియు, ఈ ప్రకారం యజ్ఞప్రయోగకాలిక అర్థమును స్మరించు జ్ఞానవిశేషమే "మంత్ర"మనబడును. ఇదియు, ఋగ్యజుస్సామాథర్వణములను నాల్గుభేదములతో నొప్పియున్నది.

ఈ ప్రాతినిధ్యమునకు హేతువిది, ప్రయోజనమిది, స్వరూపమిది, ఇత్యాద్యుపపత్తులద్వారా ఆయా మంత్రముల వినియోగ తాత్పర్య దేశకాలాదుల నుపదేశించు భాగము "బ్రాహ్మణ"మనబడును. ఇది ఇతిహాసము, పురాణము, విద్య ఉపనిషత్తు, శ్లోకము, సూత్రము, అనువ్యాఖ్యానము, వ్యాఖ్యానము అను నెనిమిది అవాంతరభేదములతో నొప్పియున్నది.

"పూర్వమిట్లు జరిగెనట" అనురీతిగా బోధించు బ్రాహ్మణభాగమే "ఇతిహాస"ము. సృష్ట్యాది ప్రతిపాదక బ్రాహ్మణ భాగమే "పురాణము". ఉపాసనను బోధించు బ్రాహ్మణభాగమే "విద్య". మంత్రప్రయోగ, అనుష్ఠాన, పదార్థాదుల ఉపపత్తిరహస్యములను బోధించు బ్రాహ్మణ భాగమే "ఉపనిషత్తు". బ్రాహ్మణ ప్రభవములగు మంత్రములే "శ్లోకములు." వస్తువును సూచనా మాత్రముగా సంగ్రహముగా బోధించు బ్రాహ్మణ భాగమే "సూత్రము." మంత్రార్థమును, వినియోగమును బోధించు సూత్రప్రాయార్థమును వివరించు బ్రాహ్మణభాగమే అనువ్యాఖ్యానము – విధేయప్రాశస్త్యమును బోధించు అర్థవాద రూప బ్రాహ్మణ భాగమే "వ్యాఖ్యానము"—

ఈ మంత్ర బ్రాహ్మణములు రెంటిలోను ఆభిచారిక భాగము, పితృమేధభాగము వానప్రస్థులు సంన్యాసులు ముఖ్యాధికారులుగా గల భాగమున్ను "ఆరణ్యక"మనబడును. కావున మంత్రబ్రాహ్మణాత్మకమే వేదము.

ఈ మంత్ర బ్రాహ్మణములు రెండున్ను 1 హేతురూపము 2 నిర్వచనరూపము 3 నిందారూపము 4 ప్రశంసారూపము 5 సంశయరూపము 6 విధిరూపము 7 పరక్రియారూపము 8 పురాకల్పరూపము 9 వ్యవధారణకల్పనారూపము 10 ఉపమానరూపము 11 అస్యంతరూపము 12 త్వాంతరూపము 13. ఆశీరూపము 14. స్తుతిరూపము 15. సంఖ్యారూపము 16. ప్రింపితరూపము, 17. పరిదేవనారూపము, 18. ప్రైవరూపము, 19. అన్వేషణారూపము, 20, వృష్టరూపము,

21. ఆఖ్యానరూపము, 22. అనుషంగరూపము, 23. ప్రయోగరూపము, 24. సామార్థ్యరూపము, అని 24 విధములు.

మంత్రబ్రాహ్మణాత్మకమగు ఋగ్యజుస్సామాధర్వణము లన్నియు ఏకధా అపౌరుషేయములున్ను నిత్యములున్ను, స్వతః ప్రమాణములున్ను అయినవేగాని కాలక్షేపముచే ఆయా పురుషులచే రచింపబడిన వెంతమాత్రముకావని నిరూపించుట కీవిభాగమిచట ప్రదర్శింపబడినది. ముస్ముందు ద్వితీయాది సంపుటములందు ఈ 24 యొక్క వివరములివ్వబడును.

ఈ మంత్రబ్రాహ్మణములు రెంటియొక్క రహస్యమును సర్వదేవతారహస్యమును, సర్వవిధకర్తృరహస్యములను, సర్వవిధకర్మరహస్యములను, సర్వవిధక్రియారహస్యములను బోధించుజ్ఞానభాగమే "ఉపనిషత్తు"నబడును, మన్వాదిస్మృతికారులున్ను శబరశంకరాది భాష్యకారులున్ను, వేదరహస్యమే ఉపనిషత్తనిరి.

ఇకను యజుర్వేదములోని తైత్తిరీయశాఖలో నేయే విశేషములున్నవో క్లుప్తముగా ప్రదర్శింపబడును. ఇందు సంహితాభాగం 7. కాండలు 44 ప్రపాఠకములు. బ్రాహ్మణభాగము 3. కాండలు 28ప్రపాఠకములు. ఆరణ్యకము 10ప్రపాఠకములు మొత్తం 82ప్రపాఠకములు. అందలివిషయ సంగ్రహమిట్లుండును.

సంహిత

సంహిత1-1లో మొదటి 13అనువాకములలో, దర్శపూర్ణమాస యాగమునకు సంబంధించిన మంత్రము ప్రాయశః

యజుస్సులు. చివరి 14వ అనువాకమంతయు పూర్తిగా కామ్యములగు ఋఙ్మంత్రములు—

1–2లో మొదటి 13 అనువాకములలో సోమయాగ సంబంధిమంత్రములు ప్రాయశః యజుస్సులు కొన్ని ఋక్కులున్న చివర 14వ అనువాకమంతలో పూర్తిగా కామ్యములగు ఋఙ్మంత్రములున్నవి.

1–3 సోమయాగ సంబంధి మంత్రములు ప్రాయశః యజుస్సులు చివరఅనువాకమంతలో పూర్తిగాకామ్యములగుఋఙ్మంత్రములున్నవి.

1–4లో ప్రాయశః సోమయాగ సంబంధియజుర్మంత్రములు చివరియనువాకములో పూర్తిగా కామ్యములగు ఋఙ్మంత్రములున్నవి.

1–5లో పునరాధానవిధి, తదీయ దేవతాస్వరూప బోధక ఋఙ్మంత్రములు, తద్బ్రాహ్మణము అనునవి నాలుగను వాకములలోను, 5నుండి8 వరకు అనువాకములలో, అగ్న్యుపస్థానముకొరకు, ఋఙ్మంత్రములు యజుర్మంత్రములు, వాటిబ్రాహ్మణమున్ను, 9అనువాకములో, పైఅగ్న్యుపస్థానము ప్రతిదినము ఆచరించు అగ్నిహోత్రయాగమున కంగమని బోధించు బ్రాహ్మణమున్ను, 10 అనువాకములో, ప్రవాసేచ్ఛగల ఆహితాగ్ని చేయదగిన అగ్న్యుపస్థానమంత్రములున్ను (ఇందును ఋఙ్మంత్రములు యజుర్మంత్రములు గలవు) 11అనువాకమందు పూర్తిగా కామ్యములగు ఋఙ్మంత్రములున్ను గలవు.

1–6లో 1నుంచి6వరకుగల అనువాకములలో దర్శాది యాగములందు యజమాని చెప్పదగు, ఋఙ్మంత్రములు,యజు

ర్మంత్రములున్ను, 7నుంచి11వరకుగల అనువాకములలోవీటి బ్రాహ్మణమున్ను 12వ అనువాకమందు పూర్తిగా కామ్యములగుఋఙ్మంత్రములున్ను గలవు.

1–7లో1నుంచి 6అనువాకములలో దర్శాదియాగీయ యాజమాన ఋగ్యజుర్మంత్రముల యొక్క బ్రాహ్మణమున్ను, 7నుంచి12వరకు అనువాకములలో వాజపేయ యాగమందలి, ఋగ్యజుర్మంత్రములున్ను, 13అనువాకములో పూర్తిగాకామ్యములగు ఋఙ్మంత్రములున్ను గలవు.

1–8లో1నుంచి20వరకు అనువాకములలో రాజసూయ యాగమందలి ఋగ్యజుర్మంత్రములు, వాటిబ్రాహ్మణమున్ను 21 అనువాకములో, సౌత్రామణి యాగమందలిమంత్రములు వాటిబ్రాహ్మణమున్ను 22అనువాకములోపూర్తిగాకామ్యములగు ఋఙ్మంత్రములున్ను గలవు

ఈ రాజసూయయాగ ప్రకరణమందే, చాతుర్మాస్యలనుసంజ్ఞగల 1. వైశ్వదేవము 2. వరుణప్రఘాస 3. సాకమేధము 4. శునాసీరీయములను భేదములతో నొప్పుహవిర్యాగముగూడ ఇమిడియున్నది. రాజసూయము చేయజాలని ఆహితాగ్నులుగూడ ఈచాతుర్మాస్య యాగము నాచరింపనర్హులు. ఇంతటితో తైత్తరీయ సంహితలోని మొదటికాండసమాప్తి.

ఇక రెండవకాండకు "కామ్యకాండ" యనిసంజ్ఞ అనగా ఆయాకోరికలు గలవారు తమయభీష్టమును నెరవేర్చుకొనుట కాచరింపదగినయాగములు. ఇవి1. పశుయాగములు 2. హవిర్యాగములు అనిరెండు విధములుగనున్నవి. ఈ కాండలోగల 5. ప్రశ్నలలో 4. ప్రశ్నలలో ఈకామ్యయాగాదులున్నవి.

2-1ఆదినుంచి 9వరకుఅనువాకములలో 1భూతికామన 2. గ్రామకామన 3. ప్రజాకామన 4. దీర్ఘవ్యాధినివృత్తికామన 5. పశుకామన 6. జలోదర వ్యాధినివృత్తికామన 7. పశుసమృద్ధిచేతగల్గుకీర్తికామన 8 ప్రజాసమృద్ధిచేగల్గుకీర్తికామన 9. బ్రహ్మవర్చసకామన 10. వాగింద్రియముండికూడ మాట్లాడలేని వానికి తన్నివృత్తికామన 11. విద్యయుండియు శోభించనివానికి తన్నివృత్తికామన 12. పౌరోహిత్యమందు స్పర్ధకామన 13. శత్రుజయకామన, 14. యుద్ధమందుజయకామన, 15. అన్నకామన, 16 రాజ్యాధికారముండినను రాజ్యము ప్రాప్తించనివానికి తత్ప్రాప్తికామన, 17. ప్రతిష్ఠాకామన, 18. పోయిన ఐశ్వర్యమును తిరిగిపొందుకామన, 19. పాపనివృత్తికామన, 20. చర్మవ్యాధినివృత్తికామన, 21. కారాగారబంధనివృత్తికామన, 22. వంశపరంపరలో, సోమపానము విచ్ఛిన్నముకాగా, తన కాయధికారము లభించవలెననుకామన, 23. అభిచారకామన, 24. ఇంద్రియకామన, 25. ధనలాభకామన, 26. తెలియబడని దీర్ఘవ్యాధినివృత్తికామన, 27. విద్యాశ్రద్ధాదులుండియు, యాగమాచరింపలేని వానికి అట్టియాగకామన, 28. వృష్టికామన, 29. అన్నముండియు. తింటే అన్నమఅగనివానికి తన్నివృత్తికామన, 30. పుష్టికామన, 31. యుద్ధాదిసమయములందు కాలోచిత ఉపాయములు స్ఫురింపవలెననుకామన, 32. పుష్టికామన, ఇత్యాదుల కుపాయబోధకకామ్య పశుయాగవిధులున్నవి, 10 అనువాకమందు, 1. దుర్బ్రాహ్మణునకు సోమపానేచ్ఛగలుగ, అందులకుపాయము, 2. ఒకడితరుల కపకార-

మొనర్చుచున్నను ఇతరులీతనికపచార మొనర్చుచుండ అందులకు ప్రతీకారోపాయము, 3. సోమయాగములందు "ఆశ్వినశస్త్ర" మను ఋగ్వేదమంత్రపఠనకాలమందు సూర్యునిఅనావిర్భావమందు తత్ప్రతీకారోపాయము, ఇత్యాది నైమిత్తికపశుయాగలున్నవి, 11అనువాకమందు పూర్తిగా కామ్యములగు ఋఙ్మంత్రములున్నగలవు—ఇందొక విశేషము గమనింపనగినది. ఒకే కామన నెరవేరుటకుపాయములుగా అనేక యాగవిధులుండుటయే. ఉదాహరణకు ఒకే ప్రజాకామనగలవాడు తనయభీష్టసిద్ధికి సాధనగాని 1యుద్విశేషయుక్తుడగువాయు దేవతనుద్దేశించి పశుద్రవ్యమును త్యాగ మొనర్చుట యనుయాగమునాచరింపవలెను. ఏయుత్తులనగా, అనేకవేలసంఖ్యతో నొప్పినాయువాహనమున్ను, వాయువును ధరించునట్టిన్ని శక్తివిశేషము 2. ప్రజాపతిదేవత నుద్దేశించి తూపరమగు అజపశుద్రవ్యమును త్యాగమొనర్చుటయనుయాగము నాచరింపవలెను, 3, సోమదేవతనుద్దేశించి, బభ్రుపశుద్రవ్యమును త్యాగమొనర్చుటయు, అగ్నిదేవతనుద్దేశించి కృష్ణగ్రీవపశుద్రవ్యమును త్యాగమొనర్చుటయు ననుయాగము నాచరింపవలెను, 4. ఓషధీదేవతల నుద్దేశించి వేహాతపశుద్రవ్యమును త్యాగమొనర్చుటయను యాగమునాచరింపవలెను, 5. మిత్రావరుణులను దేవతనుద్దేశించి ద్విరూపపశుద్రవ్యమును త్యాగమొనర్చుట యనుయాగము నాచరింపవలెను.

దీనిచేమనము గ్రహింప దగినదేమనగా, సంతానము కల్గుటకు 1నియుద్విశేషణయుక్త వాయువు 2ప్రజాపతి3సోమ

అగ్నులు 4ఓషధీదేవత 5మిత్రావరుణులు ఇత్యాది అనేక దేవతాపచారము ప్రతిబంధకముగా నేర్పడియున్న దనియు, అందును ఒకనికి ఈఅయిదుగురిలో ఒక దేవతాపచారమున్న ఇంకొకనికి అనేకదేవతాపచారములున్న నిమిత్తములుగా నుండెననియు, వారినారాధించినచో ఆప్రతిబంధకము తొలగు ననియు ఆయా దేవతానుగ్రహమున కాయాద్రవ్యాదులేసాధన ములనియు గ్రహింపనగును-ఇది పురుషమాత్రు తెలియ జాలరు గదా!

అట్లే ఒకే దేవత, అనేక కామనలను నెరవేర్చుటకు సాధ నముకూడ నగునని తెలియుచున్నది, ఎట్లనగా ఒకేనియుద్విశే షణయుక్త వాయుదేవత, గ్రామకామన, ప్రజాకామన, దీర్ఘ రోగనివృత్తి కామనలను మూటిని, నెరవేర్చుటకు సమర్థుడై యున్నాడు, ఇంతేగాక ఈదేవతలుగాని, వీరిఅపచారజనిత దోషముగాని, ఇదంతయు, ప్రతిజీవుని దేహేంద్రియములందు ప్రత్యక్షముగా నున్నదేగాని పరోక్షమెంతమాత్రముగాదని "వాయుమేవ స్వేనభాగధేయేనోపధావతి ఇంద్రమేవ స్వేనభా గధేయేన" ఇత్యాది ఫలవాక్యములవలన తెలియుచున్నది, అనగా ప్రతిజీవునియొక్క దేహావయవములందలి, ఇచ్ఛాజ్ఞాన, క్రియాశక్తులే దేవతలనియు, తద్గత, రాగద్వేషాదులే, దేవతా పచారజనితదోషములనియు, తన్నివృత్తియే ఈయాగఫలము లనియు తాత్పర్యము.

2-2 ఇక రెండవప్రశ్నలో దర్శాదియాగ కాలాతిపాత నిమిత్తముచేగల్గు దోషములకు నివృత్త్యుపాయము లగు పథికృ

దిష్టి, 2యాగకాలిక నియమాతిక్రమణ నివృత్త్యుపాయముగు వ్రాత్యపతేష్టి 3, రాక్షసబాధానివృత్త్యుపాయ మగు రక్షోఘ్నేష్టి4 అభిచారిక నివృత్త్యుపాయముగు రుద్రదేవతేష్టి 5పురుషుల యొక్క గోవులయొక్క మరణములు నిమిత్తమైనపుడు తన్నివృత్త్యుపాయముగు సురభిమతేష్టి 6.యుద్ధప్రయాణము, అపమృత్యుప్రగృహదహనము, ఇత్యాదినిమిత్తములు గల్గినపుడు తన్నివృత్త్యుపాయముగు క్షామవతేష్టి, 7.పుత్రజననముగాని, అనేకదర్శపూర్ణమాసయాగానాచరణముగాని నిమిత్తమైనపుడు, తచ్ఛ్రేయః ప్రాప్త్యుపాయముగు వైశ్వానరేష్టి తురీయాశ్రమ స్వీకారేచ్ఛ నిమిత్తమైనపుడు చేయుదగు అగ్నివైశ్వానరేష్టియను నైమిత్తిక హవిర్యాగ విధులు(ఇష్టులు)న్నవి.

1ప్రజాకామన 2క్షేత్రస్పర్థ, జ్ఞాతిస్పర్థలందు కామన 3యుద్ధజయకామన 4క్షేత్రపతిత్వకామన 5. అభీష్టసిద్ధికామన 6. పూర్ణాయుఃకామన 7. ఐశ్వర్యకామన 8. కాంతికామన 9. ఆరోగ్యకామన 10. తేజస్కామన 11. అన్యాభిభవశక్తి కామన 12. అన్నసమృద్ధికామన 13, అన్నము ననుభవించు కామన 14. అన్నప్రదానత్వకామన 15. దీర్ఘరోగనివృత్తి కామన 16. నేత్రరోగనివృత్తికామన 17. రసవత్వకామన 18. వసుమత్వకామన 19. పరాపకార ప్రతీకారకామన 20. గ్రామకామన 21. పశుకామన 22. బ్రహ్మవర్చసకామన 23. పాపనివృత్తికామన 24.బంధవిమోచనకామన 25.నిర్విఘ్న యాగానుష్ఠానకామన 26.చిత్తస్థైర్యకామన 27. జ్ఞానకామన 28. ఇంద్రియకామన 29. చర్మరోగనివృత్తికామన 30. బం

ఘూర్గమనకామన ఇత్యాదులుగలవారికి తత్తత్ప్రాప్త్యుపాయ బోధకములగు కామ్యేష్టి విధులున్ను, చివరి యనువాకములో పూర్తిగా కామ్యములగు ఋఙ్మంత్రములున్ను గలవు. ఇచట గూడ ఒకేకామము నందే యనేకదేవతాక, యాగభేదములున్ను, ఒకేదేవత అనేక కామనల నెరవేర్పుశక్తిగలిగి యుండుటయు గోచరించును. గాన ఒక దేవతోపచారముచే అనేక విషయములలో ప్రతిబంధకముండుటయు, ఒకే విషయమందలి ప్రతిబంధకము అనేక దేవతోపచార మూలకమున్ను యనువిశేషము గ్రహింపనగియున్నది.

2-3 ఇందుగూడ, ఐశ్వర్యము, రాష్ట్రము, రాజ్యము, అపమృత్యునివృత్తి బ్రహ్మవర్చస్సు, హిరణ్యము, ఇంద్రియము, పశువులు, నపుంసకత్వనివృత్తి, గ్రామము, సుఖము, నేత్రరోగనివృత్తి, దీర్ఘాయువు, పాపనివృత్తి క్షయవ్యాధినివృత్తి సంతానము, ఇత్యాదులను కోరువారికి తదుపాయములగు అనేక కామ్యేష్టివిధులున్ను, 1. అగ్నిష్టోమాది సోమసంస్థలందు సోమరసవమననిమిత్త దోషనివృత్తికరమగు సోమేంద్రేష్టియు, 2. యజ్ఞభ్రంశనిమిత్త దోషనివృత్తికరమగు ఐంద్రాగ్నేష్టియు ఇత్యాదినైమిత్తికేష్టి విధులున్ను, 9 అనువాకమందు అశ్వమేధయాగములో, సర్వజన చిత్తరంజనకు సాధనమగు సాంగ్రహణేష్టిలోని కొన్ని మంత్రములున్ను, చివర యనువాకములో పూర్తిగా కామ్యములగు ఋఙ్మంత్రములున్ను గలవు–

2-4 ఇందునుకొన్ని, నైమిత్తికేష్టివిధులు, కొన్ని కామ్యేష్టివిధులున్నుగలవు. అందు వర్షసమృద్ధిని, ఎట్టి దేశకాల

పరిస్థితులందైనను గంటలలో కలుగజేయు నుపాయమగు కారీ
రీష్టి, పశుసమృద్ధిని గలుగజేయు చిత్రాయాగము, ప్రజాపశు
సమృద్ధ్యుపాయమగు గార్మ్యత్రేష్టి, సర్వకామప్రదమగు త్రైధా
తవీయేష్టి, సర్వోత్కృష్టమగు "గాయత్రీష్టి" ఇత్యాదియాగ
ముల విధులుగలవు- స్థూలదేహమండలి, చర్మమాంసరుధిరమే
దోమజ్జాస్నాయ్వస్థులను' సప్తధాతువులకు కారణములగు
"ఓజస్సు' సహస్సు, బలము, భ్రాజస్సు, దేవానాంధామ,
విశ్వము, సర్వము," అను పారిభాషికసంజ్ఞలతోనొప్పు, సం
స్కారవిశేషములను, సాధకునకు గలుగజేసి, పరమపురుషార్థ
మగు మోక్షమున కుత్తమాధికారమును ప్రసాదింపజేయునదే
ఈ "గాయత్రీష్టి-" మామూలుప్రకారము ఈపన్నములోగూడ
చివరి యనువాకము పూర్తిగా కామ్యములగు ఋఙ్మంత్రము
లతోనే యున్నది.

2-5 ఇంతవరకుపదేశింపబడిన, కామ్య, నైమిత్తికేష్టు
లన్నిటికిని దర్శపూర్ణమాసయాగములే ప్రకృతి యనబడును.
యాగానుష్ఠానప్రక్రియ పూర్తిగా బోధింపబడుటయే "ప్రకృతి"
మరియు ప్రకృతి యాగానుష్ఠాతలకే ఈ కామ్యేష్ట్యర్హత
యుండును. గాన ఇపుడా దర్శపూర్ణమాస యాగవిధివిశేషము
లీవన్న మందున్నవి.

సత్సంతానప్రాప్తికిని, కల్గిన సంతానము తమ వేద విధు
లగుటకును, బీజక్షేత్రశుద్ధియనగా తల్లిదండ్రుల శుక్లశోణితపరి
శుద్ధత అత్యంతావశ్యకము. దానినే ఈ దర్శ పూర్ణిమాస
యాగములు గలుగజేయు గలవు. అందులకే ఇవి అవశ్య.

కర్తవ్యములని, నిత్యములని చెప్పబడును.

ఇందు పురుషగత "శుక్ల" పరిశుద్ధత కొరకేర్పడిన దే దర్శయాగమందలి ఇంద్ర దేవతాకమగు పాలు, పెరుగులను ద్రవ్యముతో చేయు "సాంనాయ్యయాగము-" స్త్రీగత "శోణిత" పరిశుద్ధతకొరకేర్పడిన దే పూర్ణిమాసయాగమందలి అగ్నిషోమ దేవతాకమగు. పురోడాశ ద్రవ్యముతో చేయు "అగ్నిషోమీయ యాగము-" ఇందు కవసరమైన రజస్వలా స్త్రీధర్మములు, అందలి గుణదోషములుగూడ నిందుపదేశింప బడినవి. ఎట్లనగా బ్రహ్మహత్యాదోషమే స్త్రీలకుగల్గు రజః ప్రవృత్తి-గాన మూడహోరాత్రములు ఆమె భర్తతోగాని ఆమెతో భర్తగాని మాట్లాడినచో ఆమెసంతతి మిథ్యాపవాదయుక్తమగును. ఆమె అనాచ్ఛాదితమగు బహిరంగప్రదేశమందుండుచో, ఆమెసంతతి చోరులగును. ఆమె పరాఙ్ముఖిగా నుండుచో, ఆమెసంతతి సభలో మాట్లాడలేక పోవును. ఆమె ఆమూడురోజులలో స్నానమొనర్చుచో, తత్సంతతి ఉదకమందు మరణము నొందుటయను దుర్మృతినొందును. ఆమె తలకు చమురు రాచుకొనేయడల తత్సంతతి దుష్టచర్మముగలదగును. ఆమె గోడమీదగాని, నేలమీదగాని, వస్త్రముమీదగాని, బొమ్మలువగైరా, లిఖించుచో తత్సంతతి బట్టతలగలదగును. ఆమె కాటుకను ధరించుచో తత్సంతతి నేత్రరోగియగును. ఆమె దంతధావన మొనర్చుచో తత్సంతతి పిప్పిపళ్ళుగల్గుట మొదల గుదంతరోగి యగును. ఆమెగోళ్ళను కొరుకుటగాని కత్తిరించుటగాని చేయుచో, తత్సంతతి పిప్పిగోళ్ళు కల్గియుండును. ఆమె

గడ్డి మొదలగు వాటిని ఛేదించుచో తత్సంతతి నపుంసకమగును. ఆమె తాడు పేనుచో తత్సంతతి ఉరిశిక్షతో మరణ మొందును. ఆకుతో నీరు మొదలగువాటిని పానమొనర్చుచో తత్సంతతి ఉన్మత్తమగును. ఆమె కాల్చిన మట్టిపాత్రతో పానమొనర్చుచో తత్సంతతి మరిగుజ్జు అగును. గాన ఆయాపనులు చేయరాదు. ఇచట సంతతి యనగా ఏడుతరములని యర్థము. గాన ఈతరములలోనుండు ఈదోషనివృత్తి చేసినగాని, ఉత్తమ వేదవేత్తలగు సంతతిగలుగ నేరదు. గాన తద్దోష నివృత్తికొరకు పూర్ణిమాస యాగ మొనర్పవలెను.

ఇట్టే పురుషుల ఇంద్రియములోని స్వచ్ఛమగు శక్తి స్వరూపమే ఇంద్రదేవత. అయ్యది అనేక జన్మలనుంచి వీని ఆహార విహారాదులయందలి దోషములచేతను, వంశానుగత దోషములచేతను దూషితమైనందున అట్టిదోషములన్నింటిని సంస్కరించి దానిస్వస్వరూపమగు ఇంద్రదేవతాత్వమును పొందించు సాధన విశేషముగాన "సాంనాయ్య యాగము"ని అన్వర్థసంజ్ఞ. ఇది దర్శయాగములోని ఏకదేశము.

ఇట్లు స్త్రీపురుషులిద్దరును, సంస్కారాభావముచే, పరస్పర సంయోగజనిత దోషావిష్టులై, శుక్లశోణిత దోషములతో నొప్పియున్నందున, ఈదర్శపూర్ణిమాస యాగములను అనేకమార్లు ఆచరింపగా, నిర్దుష్టమగు శుక్లశోణిత వంతులగుదురు. కావుననే కేవలధర్శయాగమునకుగాని కేవలపూర్ణిమాసయాగమునకుగాని ఫలము వేదమందు వినబడక, రెంటికి కలిసియే ఫలశ్రుతి గోచరమగుచున్నది.

ఈ ఉభయకర్తలందలి దోషనివృత్తి నిస్ఫురింపజేయు ఋగ్వేదీయ మంత్రములే "సామిధేని" లనబడును, దర్శపూర్ణిమాసలకు రెంటికి సాధారణ మగుచున్నవి. ఈ పన్నమందామంత్రములు లేక్రగాక, తద్బ్రాహ్మణము, తద్విధులు కామనాభేదముచే, వాటిసంఖ్యాది భేదవినియోగాదులు, ఆ ఋఙ్మంత్రములను యాగమందుచ్చరించు "హోత" యను ఋత్విక్కుయొక్క నియమాదులున్న ఈ అయిదవ పన్నమందున్నవి. ఇట్లు 11 అనువాకములలో ఋక్కులయొక్కయు యజుస్సులయొక్కయు, బ్రాహ్మణమున్ను, 12వ అనువాకమందు పూర్తిగా కామ్యములగు ఋఙ్మంత్రములున్ను, ఇందున్నవి.

2-6 ఇందుకూడ సర్వహవిర్యాగములకును ప్రకృతియగు దర్శపూర్ణమాసలందలి, పూర్వాంగములు, ఉత్తరాంగములు, వాటి స్వరూపము తద్విధులు ఇత్యాదిగా, యజుర్బ్రాహ్మణమున్ను, ఋక్కులయొక్క బ్రాహ్మణమున్ను గలవు. యజమానియొక్క చిత్తమందు తామసవృత్తులను నిరోధించి సాత్వికవృత్తులను, తద్ద్వారా దేవతాస్వరూపయోగ్యతను కలుగజేయుట, పూర్వాంగముల ప్రయోజనము. అనేక శబ్దస్పర్శాది విజ్ఞానములన్నియు తనయందుంటున్నవిగాన తానే "సంవత్సరు" డనబడును. ఈ విజ్ఞానసమూహమే, అనేకమార్లు పుట్టుచుండునట్టి జగత్తునకంతకు అధిపతిగాన యిదియే "ప్రజాపతి" యనబడును. విజ్ఞానవిశేషములే "వసంతాదిఋతువు" లనబడును. గాన యజమాని

ఋతుదేవతా ప్రీతిద్వారా, ప్రజాపతియనబడు సంవత్సర దేవతాప్రీతిని పొందించుట ఈపూర్వాంగములలోనిఉద్దేశ్యము. అట్లే హోమము నగ్నియందొనర్చి, తనయందును, ఋత్విక్కులందునుగూడ చేయుటద్వారా, యజమానియొక్క దేవతా జ్ఞానవిశేషవిధి ఉత్తరాంగముల ఉద్దేశ్యము. వీటిమంత్రములు ఋగ్వేదమైనను, ఈ ప్రశ్నమందుతద్బ్రాహ్మణము, త్వదినియోగ విశేషములున్ను గలవు. చివర రెండనువాకములలో పూర్తిగా కామ్యములగు ఋఙ్మంత్రములున్నవి. అందును 11అనువాకములలో "గాయత్రష్టి"కి సంబంధించినట్టి ఋక్కులున్ను 12 అనువాకములో "పితృయజ్ఞమునకు సంబంధించిన ఋక్కులున్ను గలవు. ఇంతటితో రెండవకాండసమాప్తము.

ఇకమూడవకాండ వివరింపబడు చున్నది అందు:

3-1లో అగ్నిష్టోమాది యాగములందు దీక్షితుడగు యజమాని చెప్పదగిన ఋగ్యజుర్మంత్రములు, అమేధ్యదర్శనము వర్షము ఇత్యాదినిమిత్తములందు చేయదగిన ప్రతీకారోపాయములు, సోమదేవతను స్తుతించుమంత్రములు, యాగములందలి విధివిశేషములు, పశూపాకరణ మంత్రములు (ఋక్కులు& యజుస్సులు)తద్బ్రాహ్మణము, పరస్పరమాత్సర్యముతో చేయు సోమయాగములందలి ప్రక్రియాభేదములు, ఇట్లు సోమసంస్థయొక్క ఋగ్యజుర్మంత్రములున్ను, కొన్ని బ్రాహ్మణవిధులున్ను, చివరిఅనువాకమందు పూర్తిగా కామ్యములగు ఋఙ్మంత్రములున్ను గలవు.

3–2 ఇందుకూడ సోమయాగములోని, సోమరసమును గ్రహించు "గ్రహా"ముల స్వరూపము, మూడుసవనముల స్వరూపము, సోమపానస్వరూపము, ఋగ్వేద, సామవేద మంత్రములతో యజుర్వేదమునకు గలసంబంధాది విశేషానుబంధము, ఇత్యాదిగా, కొన్ని ఋగ్యజుస్సామమంత్రములున్ను కొన్ని బ్రాహ్మణవిధి విశేషములున్ను, చివరియనువాకమందు పూర్తిగా కామ్యములగు ఋఙ్మంత్రములున్ను గలవు.

3–3 ఇందుగూడ సోమయాగములలోని, స్తోత్ర, ఉపాకరణ, గ్రహ, అవభృథాదులకు సంబంధించిన, ఋగ్యజుర్మంత్రములున్ను, సోమయాగ వికృతులందు చేయనగు కొన్నిమార్పులు, ఋత్విక్కులుచ్చరించు నాల్గువేదమంత్రములకు పరస్పర సంబంధమును బోధించు బ్రాహ్మణమున్ను "వృషాలంభ" మను నొకస్వతంత్రకర్మయు, పశుయాగములో పశువుగర్భిణియైనట్లు పశుసంజ్ఞపనానంతరము తెలియబడుచో చేయనగు ప్రాయశ్చిత్తమున్ను, చివరి యనువాకములో పూర్తిగా కామ్యములగు ఋఙ్మంత్రములున్ను గలవు.

3–4 ఇందు పశుయాగమందు సంభవించు కొన్ని దోషములకు ప్రాయశ్చిత్త మంత్రములు, (ఋక్కులు + యజుస్సులు) తద్బ్రాహ్మణము, తద్వినియోగవిధులు, కామనాభేదముచే పశుయాగమందలి మంత్రభేదములు, తద్వినియోగభేదములు, "జయాదులు" "అభ్యాతాన"ములు "రాష్ట్రభృత్తులు" అను నన్వర్థసంజ్ఞగల, సర్వయాగ సాధారణహోమ మంత్రములు, తద్విధివిశేషములు, ఈ జయాదిత్రివిధ మంత్రములతో,

ఆ యా కామనాభేదములను నెరవేర్చుకొను విధివిశేషములు, ఈ విధముగా, ఋగ్యజుర్మంత్రములున్ను, ఆ రెంటియొక్క బ్రాహ్మణమున్ను, చివర యనువాకములో పూర్తిగా కామ్యములగు ఋఙ్మంత్రములున్ను గలవు.

3-5 హవిర్యాగ సోమసంస్థలందు యజమాని భావింపదగు స్వర్గగమన మంత్రములకే "విష్ణుక్రమము" లని సంజ్ఞ. తక్కువసుఖమునకు నిమిత్తములగు మనుష్యదేహ, తద్ధర్మములన్నిటిని అతిక్రమించినప్పుడే దేవానందము లభించునుగాన తదర్థబోధక మంత్రములకే "అతీమోక్షము" లని సంజ్ఞ. ఈ పన్నమందీద్వివిధ మంత్రములున్ను, సోమసంస్థలందు "బ్రహ్మ"యను ఋత్విక్కుయొక్క విధివిశేషములున్ను, యజమాన పత్నికి సంబంధించిన మంత్రములున్ను, పశుద్రవ్యముగాగల యాగములందు "హోత"యను ఋత్విక్కు చెప్పనగిన ఋఙ్మంత్రములున్ను, జుహూ, ఉపభృత్తు మొదలగు యజ్ఞాయుధము లేయే వృక్షజాతితో నిర్మింపబడవలెనో తద్విధులున్ను, దర్శపూర్ణమాసేష్ట్యంగ భూతమగు "అన్వారంభణీయేష్టి"లోని మంత్రములున్ను తద్విధులున్ను గలవు. మామూలుప్రకారం, చివరియనువాకమంతయు ఋగ్వేదమే. ఇంతటితో మూడవకాండసమాప్తము.

ఇంతవరకు గమనింపదగిన విశేషమొకటి గలదు. ఏమనగా రెండవ కాండలో రెండవ, మూడవ, నాల్గవప్రశ్నలు మూటిలోను, కొన్ని నైమిత్తిక కామ్యహవిర్యాగములు లేక ఇష్టులు విధింపబడినవని లోగడ తెలిసికొంటిమి. వాటి ఆచరణ

ప్రక్రియ "దర్శపూర్ణమాస యాగముల వలెనే యుండును. కొన్ని మార్పులు మాత్రముండును. ఆ మార్పులావిధి సమీపమందే ఉపదేశింపబడెను. కాని ఆ ఇష్టులందు దేవతా స్వరూప బోధకములున్న, దేవతావాహన కరములున్న, హోతయను ఋత్విక్కుచే పఠనీయములున్న అగునవి ఋఙ్మంత్రములే అవశ్యమై తీరవలెను. అవి ఇంతవరకుగల మూడు కాండల సంహితలోను గల 19 ప్రశ్నములలోను, చివరి యనువాకములలో అత్యంతవిభక్తముగ నలరారుచున్నవి. ఏ క్రమమున కామ్యనైమిత్తికేష్టి విధులున్నవో, ఆ క్రమముననే ప్రతిపన్నములోని చివరి యనువాకములలో ఈ ఋఙ్మంత్రములున్నవి.

4-1 ఇకను నాల్గవకాండకు "అగ్నిచయన" కాండయని సంజ్ఞ. లేక అగ్ని "కాండయని సంజ్ఞ." ఉక్థ్య, షోడశీ, "మొదలగు సోమసంస్థలాచరించుటకనుగుణ, అగ్నియొక్క మూడవస్థాయికి "చిత్యగ్ని" యనిసంజ్ఞ. వివిధాకారములు గల ఇష్టకలను, మంత్రాది సంస్కార పురస్సరముగా తయారుచేసి, వాటిలో నాయా దేవతలను భావించి సమంత్రకముగా, ఒకానొక ఆకారము వచ్చునట్లుగా పేర్చి, అందు పూర్వమందుపాసింపబడు ద్వితీయ స్థాయిలోనున్న అగ్నిని ప్రతిష్ఠించి, ఆరాధించుటయే "మహాగ్నిచయన" మను సంజ్ఞలోని తాత్పర్యము. ఆ ఇష్టకలు, అనేకావాంతర భేదముగల, త్రికోణ, చతుష్కోణాది సర్వవిధ రేఖాగణితప్రసిద్ధాకారములతో నొప్పియుండును. అవి, సర్వజీవుల దేహములలోను, స్వభావముచే నేర్పడు సర్వవిధసంధి మర్మములేయని వీటికేర్పడిన సంజ్ఞలలోని తాత్పర్యము. అల్లే

సర్వసంధిమర్మములలోను ఒక్కొక్క సంధిమర్మములోని అసాధారణశక్తివిశేషములే, ఆ ఇష్టకలందు మంత్రములద్వారా ప్రతిష్ఠింపబడు దేవతా విశేషములు– తన దేహమందెన్ని నాడులు సంధులు, మర్మములుగలవో, అందేవేవి ఏయేయాకారములలో నున్నవో, ఎట్టి కార్యకారణ భావముతో నొప్పియున్నవో, తానొనర్చు ప్రతి ప్రవృత్తిలోను, లోపల ఎన్నెన్ని ప్రక్రియా విశేషములు ఏక్రమమున జరుగుచున్నవో, తనసత్ప్రవర్తనలలోనుదుష్ప్రవర్తనలలోను లోపలజరుగు వైకల్యాపమంతములోను ఎట్టి భిన్నభిన్న ప్రక్రియలున్నవో, అందలి దోషము లెట్టివో వాటిని సంస్కరించి సత్ప్రవర్తనగల్గుటకే యేప్రక్రియల నాచరింపవలెనో, ఇత్యాది విశేషములు మనుష్యమాత్రునకెంత మాత్రము గోచరింపవు గదా! వాటిని పుష్కలముగా బోధించునదే ఈ ప్రకరణము– ఇట్టిస్థాయిలోని "అగ్ని" యనగా సర్వజీవులందలి సర్వదేహావయవ, నాడీ సంధి, మర్మాదులందలి సర్వశక్తులనబడు సర్వదేవతలను సమిష్టిరూపుడగు పరమేశ్వరుడే–

ప్రథమస్థాయిలో, పశుపాకయజ్ఞములకున్ను ఆశ్రయమగుఅగ్ని ఇట్టిపరమేశ్వరుడైనను, అపుడుసాధకుడగు యజమానికి, సర్వజీవులకును గృహమగు తమదేహమందలి సర్వప్రవృత్తులకును ప్రేరకుడనిమాత్రమే జ్ఞానముండును.

ద్వితీయ స్థాయిలోని అగ్ని ఇట్టి పరమేశ్వరుడేయైనను అపుడు యజమానికి, సర్వజీవుల సర్వప్రవృత్తులు, ముఖ, హృదయ, జఠరములను మూడు కేంద్ర స్థానములనుండి జరుగుచున్నవను జ్ఞానముమాత్రమేయుండును.

[illegible]
చేసినాకే [illegible] సంస్థితమై [illegible] ప్రమాణమునందుండు.
[illegible] సంధి స్థితి, [illegible] తపస్సాధనము [illegible], సాధన [illegible] ప్రధానాధికారమై [illegible] క్రమముగా కృతార్థుడగును.

ఈ చితి 5 పొరలు గల్గియుండును. ప్రతిపొరలోను నడుమాడు [illegible] సంపూర్ణముగా నేర్పడును. 1. ఉత్పత్తి 2. దృఢము 3. గర్భము 4. కలిలము 5. ప్రసవము అను ఆ అయిదింటికి సార్థకనామములు — సర్వపురుష ప్రవృత్తులు కూడ ఈ అయిదు సోపానముల క్రమములోనే జరుగును.

అట్లే ఈ నాడీసంధి మహావ్యాది ప్రతీకములగు ఇష్టకలు కూడ 1. ప్రథమ స్వయమాతృణ్ణలు, 2. అపస్యలు, 3. ప్రాణభృత్తులు 4. అపానభృత్తులు, 5. అశ్వినీష్టకలు, 6. వయస్యేష్టకలు 7. బృహతీష్టకలు, 8. అక్షయోపస్థానయోష్టకలు, 9. స్పృతేష్టకలు, 10. వ్యష్టిష్టకలు, 11. అనుపత్న్యేష్టకలు, 12. సోమభాగలు, 13. నాకసదిష్టకలు, 14. చోదేష్టకలు, 15. ఛందోభిధేష్టకలు, 16. సయుజేష్టకలు, 17. విశ్వజ్యోతిష్టకలు, 18. భూయస్కృదిష్టకలు, 19. ఇంద్రతన్విష్టకలు, 20. యజ్ఞతన్విష్టకలు, 21. నక్షత్రేష్టకలు, 22. ఋతవ్యేష్టకలు 23. విహావ్యేష్టకలు, 24. రేతస్సిగ్విష్టకలు, 25. హిరణ్యేష్టకలు, 26. కుంభేష్టకలు, 27. భూతేష్టకలు, 28. ఋషభేష్టకలు, 29. వ్రజిణీష్టకలు, 30. రాష్ట్రభృదిష్టకలు, 31. అధర్వశిరసిష్టకలు ఇత్యాదిసార్థకములగు సంజ్ఞలతోనున్నవి.

అందు మొదటిపన్నములో 1నుంచి8వరకున్ను, 9, 10 అనువాకములందున్ను, ఈ అగ్నిచయనమునకు సంబంధించిన యజుర్మంత్రము లధికముగను, ఋఙ్మంత్రములు స్వల్పముగను ఉన్నవి. ఇందలి విశేషమేమనగా యజుర్వేద మంత్రములను చెప్పినా ప్రయోగమొనర్చు ప్రధాన ఋత్విక్కగు అధ్వర్యుడే తన ప్రయోగమందే చెప్పితీరవలసిన ఋగ్వేదీయ మంత్రములుగూడ యజుస్సులలో కలిసియున్నవి - ప్రారంభ ములోనే "యుంజానః ప్రథమం+ ఇత్యాది ఏడుఋఙ్మంత్ర ములను "ఇమంనోదేవ"++ అను ఒక యజుర్మంత్రమును, కలసి మొత్తం 8 మంత్రములతో ఒకే హోమము చేయవలసి యున్నది. ఋగ్వేదము ముందొక కాలములో రచింపబడి తరువాత కాలములో యజుర్వేదము వ్రాయబడినచో, ఈ 8 మంత్రములలోని మొదటి ఏడుఋక్కులకు, యజుర్వేదమేర్పడు వరకు వినియోగములేక వ్యర్థముగా ఉండవలసి వచ్చును- అట్లైనచో అట్టివ్యర్థవేదమును వ్రాసినవారెందులకు వ్రాసి యుండెనో? ఆపక్షీయులాలోచించి చెప్పవలయును గదా! ఇట్లనేకచోట్ల ఋగ్యజుర్మంత్రములకు కలసియే ఒక క్రియ యందు వినియోగముగల ఘట్టములు, అన్నివేదములందును పరశ్శతములుగలవు.

ఈ పన్నమందలి 7-8అనువాకములలో, ఈ మహాగ్ని చయనమందలి హోతృగణము చెప్పదగిన ఋఙ్మంత్రములే పూర్తిగానున్నవి. చివరియనువాకమందు, చాతుర్మాస్యలను

హవిర్యాగములో నొకభాగమగు "వైశ్వదేవ" పర్వలో హోతయను ఋత్విక్కు చెప్పవలసిన ఋఙ్మంత్రములే పూర్తిగా నున్నవి.

4-2 ఈ పన్నములోగూడ మహాగ్ని చయనమునకు సంబంధించిన, యజుర్మంత్రము లధికముగను, ఋఙ్మంత్రము లల్పముగను గలవు - రెండవయనువాకమందు, యజమాని అగ్ని దేవతను స్తుతించవలసిన ఋఙ్మంత్రములే పూర్తిగానున్నవి. చివరి యనువాకములో, చాతుర్మాస్యలోని భాగమగు "వరుణ ప్రఘాస" యందు హోతయను ఋత్విక్కు చెప్పవలసిన ఋఙ్మంత్రములే పూర్తిగానున్నవి.

4-3 ఈ పన్నములోగూడ చయనసంబంధి యజుర్మంత్రము లధికముగాను, ఋఙ్మంత్రము లల్పముగాను గలవు. 11వ అనువాకములో, ఈ చయనమందే యజుర్వేదీయ ఋత్విక్కగు అధ్వర్యుడే చెప్పవలసిన ఋఙ్మంత్రములే పూర్తిగా గలవు- చివరి యనువాకములో, చాతుర్మాస్యలను హవిర్యాగమందలి మూడవ పర్వయగు "సాకమేధ" మందు హోతయను ఋత్విక్కు చెప్పవలసిన ఋఙ్మంత్రములే పూర్తిగా నున్నవి.

4-4 ఈ పన్నమందుగూడ చయనసంబంధి యజుర్మంత్రము లధికముగాను, ఋఙ్మంత్రము లల్పముగాను కలసి యున్నవి. నాల్గవ యనువాకములో ఈ చయనమందే అధ్వర్యుడు చెప్పవలసిన ఋఙ్మంత్రములే పూర్తిగానున్నవి. చివరి యనువాకములో, అశ్వమేధయాగములో హోతయను ఋత్విక్కు చెప్పవలసిన ఋఙ్మంత్రములే పూర్తిగా నున్నవి.

[illegible]
చేయునపుడు అర్థజ్ఞానముచే వినియుక్తి కాగా, [illegible] మంత్ర
ములు రెండును కలసి యున్నవి. ఈ పన్నమంతయును, "రుద్రాగ్ని"
అను మహాప్రశ్నములోని అగ్నిచయనమందు మహా [illegible]
యును ఒకే క్రియలో వినియోగమగును. మొదటి
అనువాకములో 15 ఋఙ్మంత్రములున్న, 2,3,4 అనువాక
ములలో 47 ఉభయములో సమాహార యజుర్మంత్రములున్న,
5, 6,7, 8, 9, అనువాకములలో 82 అన్యాసరతో సమాహార
యజుర్మంత్రములున్న, 10 అనువాకములో 12 ఋఙ్మంత్రము
లున్న, 11 అనువాకములో 10 ఋఙ్మంత్రములున్న 3 యజుర్మం
త్రములున్న గలవు. ఇట్టి రుద్రాధ్యాయమును పఠనకమందు
37 ఋఙ్మంత్రములున్న, 132 యజుర్మంత్రములున్న మొత్తము
169 మంత్రములున్న ఒకే వినియోగము గల్గియున్నవి గాన
ఋగ్వేదము ఒక కాలములో వ్రాయబడి, యజుర్వేదము
వేరొక కాలమందు వ్రాయబడినదను పాశ్చాత్య విజ్ఞానవాదనా
వాసితులగు నవీనులకీపన్నము కంఠశోషగుచున్నది. వీరి
వాదము ప్రకారమైనచో 37 ఋఙ్మంత్రములున్న, యజుర్వే
దము వ్రాయబడువరకు గల మధ్యకాలములో త్రిశంకుస్వర్గ
మువలె, ఎట్టివినియోగములేక వ్యర్థములగుచున్నవి. ఇట్టి వ్యర్థ
మంత్రముల నెలవారిసెనో వీరే సమాధానము చెప్పవలెను.

ఇట్టి పన్నమంతయు కలసి సర్వదేవతా ప్రతీకములగు
ఇష్టకా విశేషములన్నిటితోను తయారైనట్టి సంపూర్ణజ్ఞాన
రూపుడై సర్వజగద్వ్యాపియగు "అగ్ని" లేక రుద్రుని స్వరూప

[illegible]
నగు హోమమునందు వినియుక్తములగుచున్నవి.

4-6 ఈ ప్రశ్నమునందున్న తొమ్మిది అనువాకములలో మొదటినుండి ఐదనువాకములు, ఈ మహాగ్నిచయనమునకు సంబంధించినవి. 6, 7, 8, 9 అను నాల్గనువాకములు, అశ్వమేధయాగమునకు సంబంధించినవి. అందున్న 1,3,5 అను వాకములలో, చయనసంబంధి ఋగ్యజుర్మంత్రములు కలసి యున్నవి. 2, 4 అనువాకములలో పూర్తిగా ఋఙ్మంత్రములే యున్నవి.

ఆరవ అనువాకములో అశ్వమేధ సంబంధి ఋగ్యజుర్మంత్రములు రెండును కలసియున్నవి. 7, 8, 9 అశ్వమేధ సంబంధిఋఙ్మంత్రములతో పూర్తిగా నున్నవి.

4-7 ఈ ప్రశ్నములో 15 అనువాకములున్నవి. అందు మొదటి 11 అనువాకములకు "చమక"మని వ్యవహారమున్నది. ఇందొక అపూర్వ విశేషమున్నది — ఏమనగా "అగ్నా విష్ణూ + + + వాజేభిరాగతం" అను ప్రథమానువాకగత అనువాకత్రయము యొక్క యజుర్మంత్రము, "వాజశ్చమే" మొదలు, 11వ అనువాకము పూర్తిగాని "భువనశ్చాధిపతిశ్చ" వరకుగల పదకొండనువాకములు గలసి మొత్తమంతయు ఒకే యజుర్మంత్రము. ఇది చయన క్రతువులో, చిత్యాగ్నియందేకధారగా హోమము చేయుటలో వినియుక్తము. ఈ హోమమునకే "వసోర్ధార" యని ప్రసిద్ధి. 12, 13, 14 మూడనువాకములలో మహాగ్నిచయన సంబంధి ఋఙ్మంత్రములు

యాజుర్వేదీయ ఋత్విక్కులగు అధ్వర్యుడు చెప్పదగినవి కలసి యున్నవి. 15వ అనువాకమందు అశ్వమేధయాగములో నొక భాగమగు "మృగారేష్టి"లో, హోతయను ఋత్విక్కు చెప్ప దగిన ఋఙ్మంత్రములున్నవి. ఇంతటితో నాల్గవకాండ సమాప్తము.

5–1 ఇక అయిదవకాండను విచారింతము అందు మొదటిపన్నములో ఆదినుంచి పదిఅనువాకములందు మహాగ్ని చయన బ్రాహ్మణమున్నది. అదియు 4–1లోగల, మహాగ్ని చయన సంబంధి ఋగ్యజుర్మంత్రములే క్రమముగా నున్నవో ఇందా క్రమముననే ఆ ఋగ్యజుస్సులకెంటి బ్రాహ్మణమున్ను కలసియున్నది. చివరిదగు 12వ అనువాకమందు అశ్వమేధ యాగములో హోతయను ఋత్విక్కు పఠింపదగు ఋఙ్మంత్ర ములే పూర్తిగానున్నవి.

5–2 ఈ పన్నములోగూడ ఆదినుంచి పదియనువాకము లందు, మహాగ్నిచయన మంత్రములకు బ్రాహ్మణమున్నది. అదియు 4–2 పూర్తిపన్నములోను, 4–3లో మొదటి మూడను వాకములలోను, చయన సంబంధి ఋగ్యజుర్మంత్రములే క్రమముగానున్నవో, ఆ క్రమముననే ఇందలి బ్రాహ్మణ మున్నది. 11వ అనువాకమందు అశ్వమేధసంబంధి ఋగ్యజు ర్మంత్రములు, రాజభార్యలుచ్చరించ దగినవిన్ని, 12వ అను వాకమందు అశ్వమేధ మందధ్వర్యుడను యజుర్వేదీయ ఋత్విక్కుచ్చరింపదగిన ఋఙ్మంత్రములే పూర్తిగానున్నవి.

5-3 ఈ పన్నమందుగూడ ఆదినుంచి 11 అనువాకములలో, మహాగ్ని చయన మంత్రములయొక్క బ్రాహ్మణమున్నది. అదియు, 4-3 పన్నములోని 4 నుంచి 12 వరకు గల 9 అనువాకములలోను, 4-4 పన్నములోని మొదటి ఏడనువాకములలోను, మహాగ్ని చయన సంబంధి ఋగ్యజుర్మంత్రములే క్రమమున ఉన్నవో, ఈ బ్రాహ్మణ మాక్రమముననే యున్నది. 12వ అనువాకమందు అశ్వమేధయాగ విధిగలదు.

5-4 ఈ పన్నమందుగూడ ఆదినుంచి 10 అనువాకములలో మహాగ్ని చయనమంత్రములయొక్క బ్రాహ్మణమున్నది. అదియు 4-4 పన్నములోని 8, 9, 10, 11 అను నాల్గనువాకములలోను, 4-5 పన్నములో పూర్తిగాను, 4-6 పన్నములో ఆదినుంచి అయిదనువాకములలోను, మహాగ్ని చయనమందలి ఋగ్యజుర్మంత్రములే క్రమముతోనున్నవో, ఈ బ్రాహ్మణము గూడ నాక్రమముతో నొప్పియున్నది, పదకొండవ అనువాకమందు యజమానియొక్క కామనాభేదములనుబట్టి, మహాగ్ని చయనములోని "చిత్యగ్ని" యొక్క ఆకారవిశేషము, లేదా తీరుతో నొప్పియుండవలెనో, తద్విశేష విధులున్నవి. చివరిదగు 12వ అనువాకములో అశ్వమేధ యాగములోని, ఋక్సామ మంత్రములయొక్క విధి విశేషములున్నవి.

5-5 ఈ పన్నమందుగూడ ఆదినుంచి పది యనువాకములలో, మహాగ్ని చయన సంబంధమగు విధులు, ప్రక్రియాభేదములు, హోమాదులెట్లు చేయదగినది, చయనఫలమును, ఇష్టకలుపేర్చువిధి పూర్వము చెప్పబడని కొన్ని చయన

మంత్రములు, కొన్నిటికి బ్రాహ్మణము, కొన్నిటికి మంత్రము లకు ఇంకను వినియోగభేదములు, ఇత్యాదులున్నవి– ఇక 11వ అనువాకమునుంచి చివరవరకు అశ్వమేధయాగ సంబంధ మగు, కొన్ని గ్రామ్య, ఆరణ్యక పశుసంఘముల విధులు, ఆయా దేవతావిధులు గలవు–

5-6 ఈ పన్నమందుగూడ ఆదినుంచి పది అనువాక ములలో, మహాగ్ని చయనమునకు సంబంధించిన, కొన్ని ఋగ్యజుర్మంత్రములు, కొన్ని ప్రక్రియాభేదములు, కొన్ని విధి విశేషములు, ఉపస్థానాదివిధులు, ఆసందీ, చితి, ఆహుతివిశేష విధులు, చయనప్రశంస ఇత్యాదులున్నవి. 11వ అనువాకము నుంచి, ఈ పన్నము చివరవరకు, అశ్వమేధయాగ సంబంధి పశుసంఘవిశేష, దేవతావిశేషముల నుపదేశించు విధు లున్నవి–

5.7 ఈ పన్నమందాదినుంచి పది యనువాకములలో మహాగ్ని చయనమునకు సంబంధించిన కొన్ని ఋగ్యజుర్మం త్రములు, ఇష్టకాభేదముల నెట్లు ప్రయోగింపవలెనో బోధించు విధులు, వ్రతవిశేషవిధులు ఇత్యాదులున్నవి. 11వ అనువాక మునుంచి, పన్నము చివరవరకు అశ్వమేధయాగ సంబంధమగు కొన్ని మంత్రములున్నవి. ఇంతటితో అయిదవకాండ సమాప్తము—

ఇక ఆరవకాండను తెలుసుకొందము: **6–1** అందు మొదటిపన్నములో, సోమసంస్థలేడింటికి ప్రకృతియగు "అగ్ని ష్టోమ" యాగ సంబంధమగు బ్రాహ్మణమున్నది. సంహిత

మొదటికాండ రెండవ ప్రశ్నములో ఆదినుంచి తొమ్మిది అను వాకములలో, ఈ సోమయాగీయ ఋగ్యజుర్ మంత్రములే క్రమములోనున్నవో, ఈ బ్రాహ్మణ మాక్రమములోనే యున్నది. ఇందు, కేశాది వపనము, స్నానము, వస్త్రధారణ, భోజనము, నవనీతము, కాటుక పెట్టుకొనుట మొదలగు క్రియలకు ఉపపత్తులున్నవి.

6 2 ఈ ప్రశ్నముగూడ పూర్తిగా సోమయాగ బ్రాహ్మణాత్మకమే — సంహిత 1–2లో 10, 11, 12, 13అను వాకములలోను, 1–3లో మొదటి రెండనువాకములలోను, సోమయాగీయ ఋగ్యజుర్మంత్రములే క్రమములోనున్నవో, ఇందలి బ్రాహ్మణమాక్రమములోనే యున్నది. అతిథిసత్కారము, దుష్వృత్తుల నుపసంహరించురీతి, ఉత్తరవేది, హవిర్ధాన మండపము, సదోమండపము ఇత్యాదుల ఉపపత్తివిశేషములు దేహములోని నాసిక, శిరస్సు, ఉదరము, ప్రాణములు ఇత్యాదుల పరస్పర సంబంధ విశేషములు ఇత్యాదులు ఇందు గమనించదగియున్నవి.

6–3 ఈ ప్రశ్నముగూడ పూర్తిగా సోమయాగ బ్రాహ్మణరూపమే. సంహిత 1–3ప్రశ్నములో, 3నుంచి10వరకు గల యెనిమిది అనువాకములలో సోమయాగీయ ఋగ్యజుర్మంత్రములే క్రమములోనున్నవో ఈ బ్రాహ్మణ మాక్రమములోనేయున్నది. "సప్తహోతృకలు" అను సంజ్ఞగల ఋత్విక్కుల ఆసనస్థానములు, యజమానికి వీరికిగల ఆధ్యాత్మిక సంబంధము, యజమానికి, తనకుటుంబమందరితో గల

ఆధ్యాత్మికాది సంబంధవిశేషములు, యాగీయపశుస్వరూపము పశువులోని వపాస్వరూప విశేషము, ఇత్యాదులిందు గమనింపదగినవి.

6-4 ఈ ప్రశ్నములోగూడ పూర్తిగా సోమయాగ బ్రాహ్మణమే గలదు. అందు సంహిత 1-3 ప్రశ్నములో 11, 12 13 అనువాకములలోను, 1-4 ప్రశ్నములో ఆదినుంచి 11 అనువాకములలోను, సోమయాగీయ ఋగ్యజుర్ మంత్రములే వరుసలోనున్నవో, ఇందలి బ్రాహ్మణమూ వరుసలోనే యున్నది. ప్రతి శరీరములోను అనేక అవయవవిశేషములు, వాటి అసాధారణశక్తివిశేషములు, మనస్సునకు ఆయా అవయవవిశేషములకుగల సంబంధములు, దేవతాస్వరూపాదికము, (Psychology & physiology) ఇత్యాది విశేషములిందు గ్రహింపదగియున్నవి.

6-5 ఈ ప్రశ్నములోగూడ సోమయాగబ్రాహ్మణమే. అందు సంహిత 1-4 ప్రశ్నములో 12 నుంచి 28 వరకుగల అనువాకములలో సోమయాగీయ ఋగ్యజుర్మంత్రములే క్రమములోనున్నవో, ఈ బ్రాహ్మణమూ క్రమములోనే యున్నది. ఇందు ఆకాశవాయ్వాది భూతములతో మనకున్న సంబంధవిశేషములు, యజ్ఞాయుధముల (జుహూ, ఉపభృత్తు మొదలగునవి)కు, మనకుగల సంబంధవిశేషములు, స్త్రీలకు దాయభాగమెందుకుండగూడదో, స్త్రీలకు మానసికాది వ్యభిచారదోషములచే నెట్టిపరిణామ విశేషములుగల్గునది, ఆయా దోషనివృత్తికుపాయ విశేషములు, ఇత్యాదులు ఇందు గమనింపదగియున్నవి.

6–6 ఈ ప్రశ్నముగూడ పూర్తిగా సోమయాగీయ బ్రాహ్మణమే. సంహిత1-4లో 29నుంచి45వరకుగల అనువాకములలో సోమయాగీయ ఋగ్యజుర్మంత్రములే క్రమములో నున్నవో ఈ బ్రాహ్మణవ్యాఖ్యానములోనే యున్నది. దక్షిణలస్వరూపము. హెచ్చుతగ్గులను సర్దుకొనురీతులు, అవభృథస్వరూపము, సౌమికచరువు, గర్భశిశువునకు అవయవములేర్పడురీతి, అందు తల్లిదోషముచే శిశువునకుగల్గుహాని, అట్టి మాతృదోష నివృత్త్యుపాయము, వసంతాది ఋతువులకు మనకుగల ఆధ్యాత్మిక సంబంధము, ఉదకములోనున్న అనేక శక్తివిశేషములు, ఋగ్యజుస్సామాథర్వణ వేదములకు గల పరస్పర సంబంధము ఇత్యాదులిందు గమనింపదగి యున్నవి. ఇంతటితో ఆరవకాండ సమాప్తము.

7–1 ఇక ఏడవకాండను పరిశీలింతము. ఇందు మొదటి ప్రశ్నములో రెండనువాకములందు, సోమసంస్థలన్నిటి ప్రకృతిస్వరూప విశేషము ఋగ్యజుస్సామాథర్వణ వేదముల ఏకప్రయోజనత్వ మూలకమని బోధించు బ్రాహ్మణమున్నది. ఆపైని 3నుంచి10వరకు గల అనువాకములలో, అతిరాత్రము, అంగిరసద్విరాత్రము, గర్గత్రిరాత్రము, ఆత్రేయచతూరాత్రము, జామదగ్న్యచతూరాత్రము, పంచరాత్రము, అనుసంజ్ఞలుగల యాగముల విధులున్ను, అందలి విశేషములున్ను, అందు ఋక్సామవేదముల వినియోగ ప్రక్రియాభేదములున్ను, సహస్రదక్షిణలోగల తాత్పర్యమును ఇత్యాదుల నుపదేశించు బ్రాహ్మణభాగమున్ను, కొద్దిగామంత్రములున్ను గలవు. 11

అనువాకమునుంచి, పన్నముచివరవరకు, అశ్వమేధయాగ
సంబంధములగు ఋగ్యజుర్మంత్రములు కలసియున్నవి.

7-2 ఈ పన్నము మొదటినుంచి పదిఅనువాకము
లలో, సత్రయాగ భేదములగు, షడ్రాత్ర, సప్తరాత్ర, అష్ట
రాత్ర, నవరాత్ర, దశరాత్ర, ఏకాదశరాత్ర, ద్వాదశరాత్రము
లను వాటివిధులను ప్రక్రియా విశేషములను బోధించు
బ్రాహ్మణమున్ను, కొద్దిగా మంత్రములున్ను కలసియున్నవి.
ఆపైని పన్నము చివరవరకు అశ్వమేధయాగ సంబంధములగు
ఋగ్యజుర్మంత్రములున్నవి.

7-3 ఈ ఈపన్నములో ఆదినుంచి పదిఅనువాకము
లలో సత్రయాగ విశేషములగు, అహీనద్వాదశాహ, త్రయో
దశరాత్ర, ద్వివిధచతుర్దశరాత్ర, ద్వివిధపంచదశరాత్ర సప్త
దశరాత్ర, వింశతిరాత్ర, ఏకవింశతిరాత్రములను యాగవిశేష
విధులు, ప్రక్రియావిశేషముల నుపదేశించు బ్రాహ్మణమున్ను
కొద్దిగా మంత్రములున్ను గలవు. సత్రయాగములనగా అనేక
మంది యజమానులు కలసి, వారేఋత్విక్కులున్ను యజ
మానులున్ను అయి, ఒకరోజు అగ్నిహోత్రయాగము, ఇంకొక
రోజు దర్శపూర్ణమాసయాగము వేరొకరోజున అతిరాత్రము
ఈ రీతిగా శ్రౌతసూక్త రీతిగా నాచరించుటయే.

ఆపైన పన్నము చివరవరకు అశ్వమేధములోని ఋగ్య
జుర్మంత్రములున్నవి.

7-4 ఈ పన్నమాదినుండి పదకొండనువాకములలో
సత్రయాగ విశేషములగు, ద్వివిధచతుర్వింశతిరాత్ర, త్రింశ

దాత్రి, ద్వాత్రింశద్రాత్రి, త్రియస్త్రింశద్రాత్రి, షట్త్రింశ ద్రాత్రి, ఏకోనపంచాశద్రాత్రి, సంవత్సర సత్రములందలి ప్రక్రియా విశేషవిధులున్ను, కొద్దిగా ఋగ్యజుర్మంత్రము లున్నగలవు. ఆ పైని ప్రశ్నము చివరవరకు అశ్వమేధ సంబంధి ఋగ్యజుర్మంత్రములున్నవి.

7–5 ఈ ప్రశ్నమాదినుండి పదియనువాకములలో, సత్రయాగ విశేషములగు, సంవత్సర సత్రి, పృష్ఠ్యషడహ, గవామయన, అహారుత్సర్గ, ఉత్సర్గిణామయనముల విధివిశేష ములున్ను, "మహావ్రత"మను సార్థకనామముగల యాగ మందలి సామగాన విధివిశేషములున్ను, శతతంతు వీణాగాన విధివిశేషములున్ను, దాసీనృత్యాది విధివిశేషములున్నగలవు.

ఆపైనిప్రశ్నము చివరవరకు అశ్వమేధములోని ఋగ్యజు ర్మంత్రములున్నవి. ఇంతటితో ఏడవకాండసమాప్తము.

ఇట్లు తైత్తిరీయ (బ్రాహ్మణము) ~~సంహితా పద~~కాండలతో, 44ప్రశ్న ములతో పూర్తికాగా నిక తైత్తిరీయ బ్రాహ్మణము వివరింప బడుచున్నది. అందు మొదటికాండ మొదటి ప్రశ్నములో మొదటియనువాకములో సోమయాగ మందలి మంత్ర ములున్నవి. ఆ పైప్రశ్నమంతటిలోను "అగ్న్యాధాన"మను కర్మలోని మంత్రబ్రాహ్మణములున్నవి. వివాహముతో ప్రాప్త మగు ప్రథమస్థాయిలోనున్న "అగ్ని" సమానఫలాధికార యుక్తులగు దంపతులచే ఆరాధింపబడి అంతకంటె ఉన్నత స్థాయిలో అగ్నినారాధింపవలెనను ఇచ్ఛజనింపగా, అపుడా యగ్నిని, "గార్హపత్య, దక్షిణాగ్ని, ఆహవనీయ" ములను

అన్వర్థ సంజ్ఞగల మూడుస్థానములందో నుంచు కర్మవిశేషమే "అగ్న్యాధాన" మనబడును. ఈ అగ్నితమకు, సర్వజీవులకు, కారణరూపమగు పరదేవతయను భావముతో ఆరాధింప బడును. అట్టిపరదేవతాత్వమును కలుగజేయు ప్రక్రియా విశేషమే ఈ అగ్న్యాధానము. యజమాని, తన దేహాదికము అవిద్యాకల్పితమనియు, ఈశ్వరత్వమే తన నిజరూపమనియు మంత్రములద్వారా గ్రహించి, తానే ఈశ్వరాభిధానమునొంది తన ప్రాణము నగ్నియందారోపించు చున్నట్లు బోధించు "ప్రజాపతేః త్వా ప్రాణేనాభిప్రాణిమి" అనుమంత్రమే ఇందు ప్రధానమైనది. మిగిలినవన్నియు ఇందులకంగములు— ఈపన్నమందిందుకు సంబంధించిన ఋగ్యజుర్మంత్రములు కొన్ని, బ్రాహ్మణముకొంత, ఆధానయోగ్యనక్షత్రములు, సంభారాదులు విధింపబడినవి.

1–2 పన్నమందలి ప్రథమానువాకములో అగ్న్యాధానములోని ఋగ్యజుర్మంత్రములున్ను, 2,3,4, 5అనువాకములందు "గవామయన"మను సత్రయాగమందలి విధివిశేషములు, సామగాన విశేషములు, పశువిశేషములనున్నూ, ఉపదేశించు బ్రాహ్మణమున్నది. 6వ అనువాకమందు "మహావ్రత"మను యాగవిధి విశేషములున్నవి.

1–3 ఈ పన్నమందలి మొదటి యనువాకమందు "పునరాధాన"మందలి విశేషములను విధించు బ్రాహ్మణమున్నది. ఆహితాగ్నికి, ఒకానొకపుడు ఉపాసింపబడు అగ్ని ఉత్సన్నమగుచో, తిరిగి ఆఉపాస్య దేవతయగు అగ్నిని

సంస్థాపించు కర్మయే పునరాధానమనబడును. 2, 3, 4 అను వాకములలో, "వాజపేయయాగ" విధి విశేషములున్నవి. 5, 6, 7, 8, 9 అనువాకములలో వాజపేయయాగీయ మంత్రములయొక్క బ్రాహ్మణమున్నది. అదియు, తై. సంహిత 1 కాండ 7 ప్రశ్నములో 7, 8, 9, 10, 11, 12 అనువాకముల లోనే క్రమముగా, ఋగ్యజుర్మంత్రములున్నవో, ఇందలి బ్రాహ్మణమా క్రమములో నేయున్నది. పదియవ అనువాకములో "పిండపితృయజ్ఞ" మను హవిర్యాగముయొక్క విధి విశేషములున్నవి.

1-4 ఈ ప్రశ్నమందు సోమయాగములోని బ్రాహ్మణము "సాత్రాయణి"యను హవిర్యాగములోని కొన్ని ఋగ్యజుర్మంత్రములు, నిత్యము చేయు అగ్నిహోత్రయాగములో ప్రమాదవిశేషములచే సంభవించు దోషములకు ప్రాయశ్చిత్త విశేషములు, సోమయాగములో దోషములు సంభవించినచో చేయదగుప్రాయశ్చిత్తములు,యాగకాలమందు ఇతరకాలమందు, మనస్సునకుశుద్ధినిగలుగ జేయుకొన్నిఋఙ్మంత్రములు, "చాతుర్మాస్య"లను సంజ్ఞగల హవిర్యాగములోని, అధికారి, విషయప్రయోజన, సంబంధాదుల నుపదేశించు బ్రాహ్మణమున్నగలదు.

1-5 ఈ ప్రశ్నమందు, వైకృతసత్త్రేష్టిలోని మంత్రములు, కర్మానుష్ఠాన యోగ్యమగు పుణ్యకాలమును బోధించు బ్రాహ్మణము, సోమయాగ పాత్రలకు యజమానికి గల ఆధ్యాత్మిక సంబంధమును బోధించు బ్రాహ్మణము, కేశవపనమంత్ర

ములు. కేశ, శ్మశ్రు, కక్షాదులలో ఎక్కడముందు వపన మారంభింపవలెనో, ఏయే క్రమముల కేమిఫలమో బోధించు బ్రాహ్మణము, మహాగ్నిచయన ఋగ్యజుర్మంత్రములు, సోమయాగ సంబంధి అంగవిధులు, సోమయాగములో, ఋక్సామ వేదముల వినియోగానవశ్యకత, కామనాభేదముచే తద్విని యోగభేదములు ఇత్యాది బ్రాహ్మణమున్నది.

1-6 ఈ పన్నము మొదటి అనువాకములో రాజసూయ యాగ మంత్రములకను బ్రాహ్మణమున్నది. తైసం.1-8-1లో మంత్రములున్న క్రమములోనే ఈ అను బ్రాహ్మణమున్నది. ద్వితీయాద్యనువాకములలో "చాతుర్మాస్య" యాగమందలి ఋగ్యజుర్మంత్రములకు బ్రాహ్మణమున్నది. తై-సం. 1-8పన్నములో 2 నుంచి 6 వరకుగల అనువాకములలోని మంత్రము లున్న క్రమములోనే ఈ బ్రాహ్మణమున్నది.

1-7 ఈ పన్నము మొదటియనువాకములో "చాతుర్మాస్య" యాగ సంబంధి బ్రాహ్మణమున్నది. తై. సం.1-8-7 అనువాకమందలి మంత్రము లేక్రమములో నున్నవో ఈ బ్రాహ్మణ మాక్రమములోనున్నది. మిగిలిన పన్నమంతటి లోను "రాజసూయ" యాగమందలి ఋగ్యజుర్మంత్రములకను బ్రాహ్మణమున్నది- తై-సం. 1-8 పన్నములోని 8 మొదలు 16 వరకు గల అనువాకములలోని రాజసూయమంత్రములే క్రమముగానున్నవో ఇందలి అను బ్రాహ్మణ మాక్రమములో నున్నది.

1-8 ఈ పన్నములో. మొదటి నాలుగనువాకములలో రాజసూయ మంత్రముల కనుబ్రాహ్మణమున్నది. తై-సం.1-8

వన్నములోని 17,18 19,20 అనువాకములలోని ఋగ్యజుర్మంత్రములకే క్రమముగా నీ బ్రాహ్మణమున్నది. ఇందలి అయిదవ అనువాకమునుంచి, వన్నమంతయు "సౌత్రామణి" యాగమంత్రములకు బ్రాహ్మణ రూపముగానున్నది. తై. సం 1-8 21లోని మంత్ర క్రమములోనీ బ్రాహ్మణమున్నది. ఇంటితో బ్రాహ్మణములోని మొదటికాండ సమాప్తము.

2—1 ఇకను రెండవకాండను పరిశీలింతము. అందు మొదటివన్నములో "అగ్నిహోత్ర" యాగవిధివిశేషములున్నవి. ఇది ప్రతిదినము సాయంప్రాతః కాలద్వయమందవశ్యము చేయదగినదని, ఇందుఋగ్యజుస్సామాథర్వణ వేదములన్నిటిమంత్రములున్ను కలసి వినియోగమగునని ఈ అగ్ని సర్వప్రాణిరూపుడని, వసు, రుద్ర, ఆదిత్య, ఇంద్ర. బ్రహ్మాది దేవతలందరును ఇందారాధింపబడుదురని, తన కాయా దేవతలతోగల నిత్యసంబంధమిట్టిదియని, సువర్ణకారుడగ్ని జ్వాలలోనిభేదమును బట్టి, బంగారముకరిగినది లేనిది తెలుసుకొనునట్లే ఈ అగ్నిజ్వాలా భేదమునుబట్టి, ఈ అగ్నియందాయా దేవతలను తెలుసుకొనుటయు, తనకు దేవతా పితృభూతసర్ప పిపీలికా ఓషధ్యాదులకుగల నిత్యసంబంధ పరిజ్ఞానము, అతిథి సత్కారరహస్యము, దేవతలకొనర్చు హోమము, 1. అగ్నియందు, 2. భూతాదులందు, 3. అతిథులందు, 4. తనయందు చేయుట తద్రహస్యాభిప్రాయము, కామనాభేదముచే హోమద్రవ్యభేదములు, అహోరాత్రముల స్వరూపము, తనకు వాటితోగల నిత్యసంబంధము, తన ప్రాణాదివాయువృత్తులకు,

ఇంద్రియవృత్తులకు దీనివలనగలుగు ప్రయోజనము ఇత్యాదు లిందు గ్రహింపబడినవి.

2-2 ఈ పన్నమంతయు "హోతృమంత్ర" స్వరూపాదు లున్నవి. సర్వవ్యాపకమైన జ్ఞానమే, బ్రహ్మయను పరదేవత యని ఇత్యాదిగా చెప్పబడుననిన్ని, ఆ జ్ఞానమే, బుద్ధి, సంకల్పము, ఇంద్రియవృత్తులద్వారా కార్యోన్ముఖమైనప్పుడు "ఇంద్రాది దేవత"లనబడునని, ఒక్కొక ఇంద్రియవృత్తి జరుగుటకెంతెంత ప్రయత్నము ఏయే దేవతల సంయోగము లోపల జరుగునో దానినంతను బోధించు వేదభాగమునకే "హోతృమంత్ర" ములని సంజ్ఞ — ఇవి వేదోక్త సర్వయాగ కాలములందును, క్రత్వర్థముగాను, ఇతరసమయములందు పురుషార్థముగాను, వినియోగింపవచ్చును — ఈ పన్నమందు, హోతృమంత్రములు లేవు. గాని, వాటివినియోగము, విశేష కామనాభేదముచే వినియోగభేదములు, మొదలగు విషయముల నుపదేశించు బ్రాహ్మణమున్నది.

2-3 ఈ పన్నముకూడ హోతృమంత్ర సామర్థ్య వశ్యాది కామ్యప్రయోగ విశేషాదులను బోధించు బ్రాహ్మణమే — జగత్సృష్టిహేత్వాదికమిందుగలదు.

2-4 ఈ పన్నమంతయు ఋఙ్మంత్రములతో నిండియున్నది. శ్రౌత, స్మార్త, నిత్య, నైమిత్తిక, కామ్యాది సర్వ కర్మలందును, శాంతిక పౌష్టిక కర్మలందును ఋగ్వేదీయ ఋత్విక్కగు హోతచేగాక, యజుర్వేదీయ ఋత్విక్కగు అధ్వర్యునిచేతను, యజమానిచేతను వినియోగింపబడినవేగాని

ఇందలి మంత్రములకు ఒకేనియతకర్మ వినియోగము లేదు. వ్యాధి మొదలగు నరిష్టములను శమింపజేయు "కర్మలకు" శాంతికములనియు, దేహపుష్టి మొదలగు నభివృద్ధిని కలుగ జేయు కర్మలకు పౌష్టిక కర్మలనియు సంజ్ఞ-

2-5 ఈ పన్నముగూడ, పైపన్నమువలెనే సంపూర్ణముగా ఋఙ్మంత్రమయము-

2-6 ఈపన్నములో "కౌకిలీసౌత్రామణి" అను క్రతువునుసంబంధించినఋగ్యజుర్మంత్రములు కలసియున్నవి బ్రాహ్మణము లేదు.

2-7 ఈ పన్నమందు, బృహస్పతిసవము, వైశ్యసవము, బ్రాహ్మణసవము, సోమసవము, వృధిసవము, గోసవము, ఓదనసవము, పంచశారదీయము, అగ్నిష్టుత్తు, ఇంద్రస్తుత్తు, విఘనము, అను ఏకాహక్రతువులకు సంబంధించిన విధులున్ను, ఆప్తోర్యామమున్ను, సోమసంస్థయొక్క విధియు, కొన్ని ఏకాహ క్రతువులకు సంబంధించిన ఋఙ్మంత్రములున్ను, క్షత్రియునకు రాజాభిషేకమునకు సంబంధించిన ఋగ్యజుర్మంత్రములున్ను గలవు

2-8 ఈ పన్నమంతయు పూర్తిగా ఋఙ్మంత్రములు- తై. సంహిత 2-1 పన్నములోనే క్రమముతో కామ్యపశుయాగములున్నవో, వాటికి సంబంధించిన ఋఙ్మంత్రములీ పన్నములో ఆక్రమములోనే యున్నవి. ఇంతటితో బ్రాహ్మణమందలి రెండవకాండ సమాప్తము.

3-1 ఇక మూడవకాండను పరిశీలింతము - ఈ పన్నమందాదిలోని మూడనువాకములందు "నక్షత్రేష్టులు"

చాంద్రమసేష్టి, ఉప్టేష్టి, సౌర్యేష్టి, వైష్ణవేష్టి, ఆగ్నేయేష్టి, అనుమతీష్టి అనుసంజ్ఞగల కామ్యహవిర్యాగములకు సంబంధించిన ఋఙ్మంత్రములును, తరువాత పన్నమంతయు ఆ ఇష్టులకు సంబంధించిన విధివిశేషములతో నొప్పు బ్రాహ్మణమును గలవు

3–2 ఈ పన్నమంతయు దర్శపూర్ణమాసయాగ మంత్రములకు సంబంధించిన బ్రాహ్మణము అందును తై. సంహిత 1–1 పన్నములో ఆదినుంచి 9అనువాకములలో ఏ క్రమమున దర్శపూర్ణిమాసయాగీయ మంత్రములున్నవో, ఆ క్రమముననే ఇందలి బ్రాహ్మణమున్నది.

3–3 ఈ పన్నముగూడ పూర్తిగా దర్శపూర్ణమాస యాగీయ బ్రాహ్మణమయమే. అందును, తై. సం 1–1లో 10, 11, 12, 13అనువాకములలోనున్న మంత్రముల వరుసనే ఇందలి బ్రాహ్మణమున్నది. అచ్చటచట అపేక్షితములగు ఋగ్యజుర్మంత్రములుగూడ గలవు. యజమానియొక్క, ఆసనములయొక్కయు ఆజ్య, ఉదక, యజ్ఞాయుధముల యొక్కయు, సమిధదర్భాది ప్రాపంచిక వస్తువులయొక్కయు వాస్తవ స్వరూప వివరణమిందు గ్రహింపదగినది.

3–4 ఈ పన్నమంతయు "పురుషమేధ" మను సంజ్ఞగల పంచాహ పాశుకయాగమునకు సంబంధించినది. ఈ క్రతువు ఓజస్సు వీర్యము పూర్ణాయుర్దాయముల నిచ్చునది. ఇందు ఆ యాగములోని ద్రవ్యభేదములను దేవతాభేదములను బోధించు బ్రాహ్మణమున్నది. ఎట్టి మహాపాపములచే, నపుంసక, నట, విట, గాయక, వంది, మాగధాది జన్మలేర్పడునో, ఏ దే

మహాపాపములు, ఓజోవీర్యాయుర్నాశ కారణములగునో బోధింపబడుట గమనింప దగినది.

3-5 ఈపన్నమంతయు దర్శపూర్ణమాస యాగమునందును అవి ప్రకృతిగాగల సర్వహవిర్యాగము లందును, "హోత"యను ఋత్విక్కు చెప్పదగిన ఋఙ్మంత్రములతో పూర్తిగానున్నవి. ప్రతిజీవనిలోను ప్రతిక్షణమందును భిన్న భిన్నమగు కర్తృభావమెట్లు మారునదిన్ని, అందులకు ప్రతీకారమున్ను ఇందు గమనింపదగినది.

3-6 ఈపన్నమంతయు "నిరూఢపశుబంధ"ము మొదలగు సర్వపాశుక యాగములందును, ఋగ్వేదీయ ఋత్విగ్గణమగు హోత మొదలగువారు చెప్పదగిన ఋఙ్మంత్రములతో నొప్పియున్నది. పశువులు మొదలగు సర్వజీవుల శారీరక మనఃప్రవృత్తులు, అవయవముల పరస్పర సంబంధము, ఒక జీవునకు ఇతరజగత్తునకుగల ఉపకారోపకారక భావము, ఇత్యాదులిందు గమనింపదగినవి.

3-7 ఈ పన్నమందు, అగ్నిహోత్ర, దర్శయాగ, అగ్నిష్టోమాది పాశుకయాగాదులందు సంభవించు ప్రమాదములకు ప్రాయశ్చిత్త ప్రకారముల నుపదేశించు బ్రాహ్మణము, ప్రాయశ్చిత్తమునకు సంబంధించిన ఋగ్యజుర్మంత్రములు అగ్నిష్టోమ దర్శాది యాగములందు యజమాని పఠింప దగినట్టియు అధ్వర్యుడు పఠింపదగినట్టియు, యజమానపత్ని పఠింపదగినట్టియు, "బ్రహ్మ"యను ఋత్విక్కు పఠింపదగినట్టియు మంత్రవిశేషములున్ను గలవు.

బ్రాహ్మణుడు, అజము, దర్భస్తంభము, ఉదకము, ఇత్యాది సర్వవస్తువులందు అగ్నిసామాన్యమెట్లున్నది, అగ్నివిశేషమెట్లు భేదించినది, మనోవాక్కాయ వ్యాపారముల పరస్పర సంబంధమెట్లుండునది, వీటియందలి శక్తివిశేషములగు దేవతలకు మనకుగల సంబంధవిశేషము, ఏయే కాలమందెట్లుండునది, యాగకాలమందు స్వాభావిక దౌర్బల్యము నెట్లు నిరోధింపదగినది, మహాపాపముల స్వరూపము, తన్నివృత్త్యుపాయములు, ఇందు గమనింపదగినవి.

3-8 ఈ ప్రశ్నమందు "అశ్వమేధ" యాగము ననుసంబంధించిన బ్రాహ్మణమున్నది. అందు రాష్ట్రప్రజలందరి విక్రయములందలి క్షేమసుఖములను రాజు గూర్పింపగల నుపాయవిశేషములు, సర్వప్రజలనురంజింపజేయు నుపాయవిశేషములు, సకాలమందు వర్షాదులుండి రాష్ట్రము సుభిక్షముగానుండుట కుపాయవిశేషములు ఇత్యాదులు గమనింపదగినవి.

3-9 ఈ ప్రశ్నముగూడ అశ్వమేధయాగ బ్రాహ్మణమే. శ్రౌతస్మార్తకర్మలన్నియు, ఎట్లు చిత్తశుద్ధిద్వారా బ్రహ్మజ్ఞానాధికారమును కలుగజేయునో ఆ విషయమిందు విపులముగా ప్రదర్శింపబడినది.

3-10 ఈ ప్రశ్నమందు "సావిత్రచయన"మను క్రతువిశేషము ప్రతిపాదింపబడినది. తత్సంబంధి ఋగ్యజుర్మంత్రములున్ను, తద్బ్రాహ్మణమున్ను, ఇందుగలవు— సంవత్సరము శుక్ల, కృష్ణపక్షములందలి, పగళ్ళు, రాత్రులు, పగటియందలి 1/15 భాగములగు ముహూర్తములు, రాత్రియందలి ముహూర

ములు, ఇత్యాదులన్నియును, సర్వజీవులయందలి జ్ఞానవిశేషములే ని ప్రతిపాదింపబడుట గమనింపదగినది. ఒక పదార్థమును గనము చూచినక్షణమందలి జ్ఞానము. దానినే ఇంకా మనన మొనర్చినకొలది గలుగుజ్ఞానములోని భేదములు, మనకొక ంద్రియవృత్తి కలుగుటలో, జరుగు విశేషములు, ఇత్యాదు లుపదేశింపబడి అఖండజ్ఞాన నిత్యత్వమందు సాధింపబడుట గమనార్హము. భరద్వాజుడను మహర్షి మూడుపురుషాయుర్దా యములు తనశక్తికి చేపొంది వేదాధ్యయన మొనర్చినను వేదము లనంతములుగాన, అతిస్వల్పభాగము మాత్రమే పొందెననియు ఈ అఖండజ్ఞానముచే సంపూర్ణ వేదవేత్త ఆయెననియుబోధించు ఆఖ్యాయికవలన పై అర్థము బోధింపబడుచున్నది.

3_11 ఈ పన్నము "నాచికేతచయన" మను క్రతు విశేషము నుపదేశించుచున్నది. ఇందుకు సంబంధించిన ఋగ్యజుర్మంత్రములున్ను, బ్రాహ్మణమున్ను గలదు. పంచభూతముల స్వరూపమును, శబ్దస్పర్శరూప రసగంధములును, వచనాదానగమన విసర్గానందములును, సర్వదేహములందును, ఉండుటలో, ఎన్ని అవాంతర భేదములతోనున్నదియు, అనగా ప్రతి దేహమందును, ఎన్ని శబ్దభేదములున్నవో, ఎన్ని రూపభేదములున్నవో వాటికి కారణభేదము లెన్నియో వివరించుచు వీటి యన్నిటిలోను సమానముగా నుండుజ్ఞానమును నిరూపించుట ఇందు గమనింపదగినది. అట్లే జీవులుకారని లోకసామాన్యముచే తలంపబడు సూర్యాదులందెట్టిరీతితో జీవత్వమున్నదో నిరూపించుటకూడ ఇందు గమనార్హము. సూర్యమండల

మునకు పైనున్న లోకములును తద్గత విశేషములును, మనకు వాటికిగల సంబంధ విశేషములును, ఇందు బోధింపబడినవి. అతిథిసత్కార రహితులగుగల్లు అనర్ధపరంపర నుపదేశించుట ద్వారా, సర్వజీవులందును ఏకరీతిగానుండు ఆత్మనున్న నిరూపింపబడినది. ప్రతియాగమందును అగ్నియందు హోమము చేయుటతోపాటు యజమాని తనయుఁడుగూడ అవశ్యము హోమమొనర్చి తీరవలెనని బోధించుటద్వారా, అగ్న్యాది సర్వదేవతలును తన ఆత్మమూలకమైనవారే ననుజ్ఞానమును గలుగజేయుచున్నది.

3-12 ఈ పన్నమందు "చాతుర్హోత్ర చయనము-" "వైశ్వసృజచయనము" అను క్రతువిశేషములున్నూ, అందుకు సంబంధించిన ఋగ్యజుర్మంత్రములున్నూ తద్విధ్యాదులుగల బ్రాహ్మణమున్నూ గలదు. కొన్ని ఋఙ్మంత్రముల మొదళ్ళు మాత్రముదహరింపబడిగూడ యున్నవి. ఆ పూర్తిమంత్రములు ఋ లోగడనే బోధింపబడినవి. "వైశ్వసృజచయనము"న కంగ భూతములగు కొన్ని ఇష్టులిందున్నవి — వాటికి "దివశ్యేనీ-అపాద్యలు" అనిసంజ్ఞ— కామము, ఆశ, అనుమతి, యజ్ఞము, అనువిత్తి, తపస్సు, శ్రద్ధ, సత్యము, మనస్సు, చరణము, బ్రహ్మ ఇత్యాదిపదముల సంపూర్ణ తాత్పర్యము, ప్రతిజీవునియందు వీటి స్థితి, ప్రతివాదు, వీటియభివృద్ధికి చేయదగిన ప్రయత్నవిశేషములు, ఇందు వివరింపబడినవి. సర్వస్త్రీపురుషులందు, సర్వ భూమండలమందు, సర్వపశువులందు, సర్వఉదక బిందువులందు సర్వఓషధీవనస్పతులందు, గ్రామ్యారణ్య, ద్విపాచ్చతుష్పదా

దిగ్వ్యాపకములందు, సువర్ణ రజత తామ్రాది లోహము లన్నిటి యందు ఆకాశవాయు తేజస్సలిల పృథివ్యాది సర్వభూతములందు, ఏ జ్ఞానము నిత్యముగాను అనంతముగాను, ఆనందముగాను ఏకరీతి గానున్నదో అట్టిజ్ఞానమే ఇందు ఇష్టకోపధాన మంత్రము లందిమిడియుండుట గమనింపదగినది

ఇంతటితో బ్రాహ్మణము సమాప్తము. ఇక ఆరణ్యకము పరిశీలింపబడుచున్నది.

1 ఈ ప్రశ్నములో "అరుణకేతుకచయన" మను క్రతు విశేషము అందుకు సంబంధించిన ఋగ్యజుర్మంత్రములు, తద్బ్రాహ్మణము, అందుకు సంబంధించిన దేశకాలవినియోగాదులన్నియుగలవు. ఖగోళవిశేషములు భూలోకవాసులందరకు ఖగోళస్థులతో గల నిత్యసంబంధ విశేషములు, సంవత్సరము ఋతువు మొదలగు కాలమానములన్నిటికి ఉపపత్తులు, వాటి పుష్కలస్వరూపము, విద్యుత్తు, స్తనయిత్ను మొదలగు వాటిస్వరూపాది విశేషములు, సూర్యునిస్వరూపాదులు తదవాంతర భేదములు, సర్వజీవులకు సూర్యునితోనున్న సంబంధము, మృత్యుస్వరూపము, తన్నివృత్తి కుపాయములు, వాగ్దేవతాస్వరూపము, శబ్దార్థములకుగల నిత్యసంబంధమున కుపపత్తులు, వృష్టిస్వరూపము, తన్నిమిత్తములు, తత్ప్రక్రియా విశేషములు, అహోరాత్ర, ఉష్మ, నీహార, ఆతప, ఛాయాది సర్వప్రకృతి విశేషములయొక్క, హేతువులు, స్వరూపములు, ప్రయోజనములు, ప్రసిద్ధులగు ఋషులు, వారిస్వరూపాదులు, వారికి సర్వజీవులకుగల సంబంధములు, ప్రసిద్ధులగు దేవతలు,

వారి స్వరూపాదులు, సర్వజీవులను నడిపించెడి సాధనములు, పుణ్యలోక పాపలోకములయొక్క స్వరూపాదులు, సృష్టి ప్రక్రియ, సర్వజీవులకు సుఖదుఃఖములు కలుగుటకు హేతువు ఈశ్వరాజ్ఞ, నారాయణాది మనోవ్యాపారము లన్నిటికి నిమిత్తములు, ఆచరించుచున్న స్థితిలోనుండి పుణ్యపాపములెల్ల ఎన్ని పరిణామములను పొందుచూ చివరకు జీవుని కర్మభోగ్య మగునదిన్ని ఇత్యాది విశేషములిందున్నవి. ఈ ప్రశ్నమునకు "అరుణ" మని వ్యవహారమున్నది.

ఆరణ్యకం 2ప్రశ్నమునకు "స్వాధ్యాయ బ్రాహ్మణ" మని ప్రసిద్ధవ్యవహారమున్నది. ఇందు మొదటి అనువాకమందు యజ్ఞోపవీతవిధియు, తత్ప్రాశస్త్యమును, తదావశ్యకతయు, దేవ, పితృ, మనుష్యకార్యము లందద్దానియొక్క సంనివేశ విశేషములున్ను గలవు. 2వ అనువాకమందు సంధ్యావందన విధిగలదు. ప్రతిజీవుడును వాస్తవముగా నిత్యశుద్ధ జ్ఞానరూప మగు బ్రహ్మమేయైనను, అవిద్యచే అనిత్యాది రూపుడనను తలంపును తొలగించుట కుపాయమే సంధ్యావందనమను విషయము గ్రహింపదగినది.

3నుంచి 6వరకు అనువాకములలో "కూశ్మాండహోమ" మంత్రములున్నవి. సర్వకర్మలకు ఆరంభమందున్ను, యజమానికి పాపక్షయముద్వారా కర్మాధికార సిద్ధికొఱకున్ను, ఇతర కాలములందుగూడ ఎప్పుడు తనకు దుర్బుద్ధి పుట్టినను తద్ద్వారా పరిశుద్ధత నపేక్షించునో, అప్పుడు తద్దానికి సాధనమే ఈ కూశ్మాండహోమములు ఇందు 13యజుర్మంత్రములున్ను 51ఋఙ్మంత్రములున్ను

మొత్తం 64 కలసి ఒకే వినియోగము నొందుచున్నవి. ఇందొక విశేషము గమనింపదగియున్నది. ఈ ప్రకరణమంతయు ఋఙ్మంత్రములతో నిండియున్నది. వాటిమధ్య 13 యజుర్మంత్రములయొక్క మొదళ్ళుమాత్రము ఉట్టంకింపబడినవి. ఈ యజుస్సుల పూర్తిపాఠము, తై. బ్రా 3–7–12లో నున్నది. ఇట్లే ఋగ్వేదములో మధ్యమధ్య యజుర్వేదీయ మంత్రముల మొదళ్ళుమాత్ర ముట్టంకింపబడుటయు, వాటి పూర్తిపాఠము యజుర్వేదమందుండుటయు, పరిశ్రుతములుగలవు. ముందు ద్వితీయాది సంపుటములలో ఋగ్వేదములోని సర్వవిషయములను అనుక్రమముగా సూచించునపుడవన్నియుస్పుటముగా పాఠములకు గోచరమగును. ఋగ్యజుర్మంత్రములకు విడివిడిగా వినియోగములేకుండ ఒకే వినియోగముండుట ఈ రెండు వేదములు ఏకకాలమందే యున్నవను భారతీయ వాదమునకు బలమో, రెండువేదములున్ను భిన్నభిన్న కాలములందు వ్రాయబడినవను పాశ్చాత్యవాదమునకు బలమో విచారించి నిర్ణయించుకొనుభారము పాఠకులకేగలదు.

ఈ కూశ్మాండహోమ మంత్రములలో కరచరణాది దేహావయవములన్నిటిద్వారా, చేసియున్నట్టియు చేయుచున్నట్టియు ముందుచేయబోవునట్టియు దోషములున్ను, తద్వివరములగు దేవతానింద, అనృతవదనము, వృద్ధవ్యాపారాధులు, జూదమాడుట, దొంగతనము, మొదలైనవిన్ని, తత్తద్దోషనివారకరులగు నాయాక్రియాశక్తిరూపులగు దేవతలున్ను వివరింపబడియున్నవి— 7, 8 అనువాకములలో ఈ కూశ్మాండహోమ

విధివిశేషములున్ను, నియమాదులున్ను గలవు- 9 నుంచి 16 వరకుగల అనువాకములలో ప్రతిదినము అవశ్యకర్తవ్యములగు పంచయజ్ఞములు ఉపదేశింపబడినవి. 1. దేవయజ్ఞము, 2. పితృయజ్ఞము, 3. భూతయజ్ఞము, 4. మనుష్యయజ్ఞము, 5. బ్రహ్మయజ్ఞము, అని ఈ ఐదు. వీటియన్నిటికి "వైశ్వదేవ"మని గూడ లోకవ్యవహారమున్నది. ఈ విషయము విపులముగా "వైశ్వదేవమీమాంస" యను నాచే రచింపబడిన గ్రంథములో విచారింపబడినది.

వేదాధ్యయనము, తదర్థగ్రహణము, మననము, తదుదితాచరణము, ఇవియే ప్రతివానికి సకలపురుషార్థములను కలుగజేయుననుట ఇందు ప్రధానవిషయము. ఇంతవరకు మన మీ వ్యాసమందు తెలుసుకొన్న విషయములనుబట్టియే వేదము యొక్క ప్రాశస్త్యము గోచరమగుచున్నది. ఇందే యొక విషయమునైనను మనుష్యబుద్ధితో నూహింపశక్యముగాదనుట నిర్వివాదము- కావుననే ఇందలి "యదీగ్ం శృణోత్యలకగ్ం శృణోతి" యనువాక్యము వేదాతిరిక్తమగు ఎట్టిమతములలోను ఎట్టి పురుషార్థలేశముగూడ ఉండదను సింహగర్జన మొనర్చుచున్నది.

ఈపన్నమందలి 16 అనువాకమునుంచి కొన్నిదోషములకు ప్రాయశ్చిత్తముగా వేదపారాయణ, విధివిశేషములలో బోధింపబడుట, బ్రహ్మచర్యాశ్రమనియమభంగమందు చేయదగిన ప్రాయశ్చిత్తము, సాయంకాలిక సంధ్యావందనానంతరము ధ్రువమండలమందు పరబ్రహ్మభావన స్థాపన మొనర్చదగు

మంత్రాదులు, సంధ్యావందనాంగములగు దిగ్దేవతోపస్థాన మంత్రములు ఒకమారు పూర్తిగా వేదపారాయణ మొనర్చుట కెంతకాలము పట్టునో, అంతకాలము నిరంతర గాయత్రీ జప మొనర్చిన వానికి వేదపారాయణ తుల్యఫలమువచ్చునను బ్రాహ్మణము ఇత్యాదులున్నవి.

3. అరణ్యకము మూడవప్రశ్నమునకు "చితిప్రశ్న"మని వ్యవహారమున్నది ఇందు "చాతుర్హోత్రచయన"మను క్రతువులో నుపయోగించు మంత్రములున్ను, (వీటివినియోగాదులున్ను, బ్రాహ్మ 3-12లో నున్నవి) చాతుర్మాస్య యాగమందు కేశవపనానంతరమందు, యజమాని జపింపదగు మంత్రములున్ను, సర్వసోమయాగములందును యాగీయ ద్రవ్య సంభరణార్థకములగు కొన్నిమంత్రములున్ను, దేవపత్నీనామములున్ను ప్రతిగ్రహమంత్రములున్ను, అందును ద్రవ్యభేదముచే గల్గు దేవతాభేదమును, సచ్చిదానంద లక్షణమగు "ఆత్మ" ఒకటే, సమస్తజగత్తునకున్ను అధిష్ఠానమై నిజరూపమై యున్నదనునర్థమును బోధించు, దశహోతృహృదయ, చతుర్హోతృహృదయ, పంచహోతృహృదయ, షడ్ఢోతృహృదయ, సప్తహోతృహృదయములను సంజ్ఞగల ఋగ్యజుర్మంత్రములున్నుగలవు. దశహోత్రాది మంత్రములు సర్వశ్రౌత, స్మార్త, కర్మలందును చెప్పబడును. తై. బ్రా 2-2ప్రశ్నములోను, 2-3ప్రశ్నములోను వీటిప్రశంసాదులున్నట్లు లోగడనే వివరింపబడినది. అన్నికర్మలకును అంగములగు ఈ "హోతృ"మంత్రములయొక్క పరమ తాత్పర్యము నుపదేశించు వేదభాగమే "హోతృహృదయ"

మనబడును. గాన సర్వకర్మలున్ను అద్వైత ఆత్మజ్ఞానమునందే పుష్కలం తాత్పర్యమనుట సిద్ధివాదము.

ఇంకను ఈ పన్నమందు "పురుషసూక్తము" అను లోకవ్యవహారముగల ఋగ్వేదీయ మంత్రములు రెండనువాకములలో నున్నవి. సర్వప్రాణి సమిష్టిరూపుడున్ను బ్రహ్మాండదేహుడున్ను అగు విరాట్పురుషుని స్వరూపాదిక మిందున్నది. మహాగ్ని చయనాదులంది ద్దానివినియోగము. ఆపైన ఈ పన్నమందే అపమృత్యు నివారకమగు పాశుకయాగమునకు సంబంధించిన ఋఙ్మంత్రములున్నవి. ఆపైని మృత్యుసూక్తము మొదలగు కొన్ని ఋగ్యజుర్మంత్రములున్నవి. ఈ పన్నమంతయు "బ్రహ్మమేధ" మందు వినియోగమగును. తృతీయ స్థాయిలోని అగ్నినుపాసించుచు మరణించిన వారికి చేయు ఔర్ధ్వదేహికకర్మయే బ్రహ్మమేధమనబడును. అనగా వారి దేహమును వారి ఉపాస్యదేవతయందు లయింపజేయుటయని భావము.

4. ఆరణ్యకము నాల్గవపన్నములో "ప్రవర్గ్య"అను ప్రకారకర్మలోని మంత్రములున్నవి. ప్రతిసోమయాగములోను రాత్రిసబాధాని వృత్తిద్వారా యజ్ఞమునకు శిరస్సంధానముకొరకాచరింప దగినదే – ఈ "ప్రవర్గ్య"–యాగ మొనర్చు యజమానియొక్క మనః ప్రవృత్తియే యజ్ఞమనబడును. ఈ ప్రవృత్తిని ఆత్మయందు లీనమొనర్చుటయే "యజ్ఞశిరస్సంధానము"లోని తాత్పర్యము.

5. ఆరణ్యకమైదవపన్నమునకు ప్రవర్గ్యబ్రాహ్మణమని సంజ్ఞ – పైనాల్గవ పన్నములో ప్రవర్గ్యము సంబంధించిన ఋగ్యజుర్మంత్రము లేక్రమములోనున్నవో, ఆక్రమముననే ఇందు వాటి బ్రాహ్మణమున్నది.

6. ఆరణ్యక మారవపన్నమునకు "పితృమేధ"మని సంజ్ఞ—మరణించిన గృహస్థులకు చేయునగు ఔర్ధ్వదేహిక సంస్కారమునకు సంబంధించిన ఋగ్యజుర్మంత్రములిందున్నవి. అందును ప్రథమస్థాయిలోని అగ్నినుపాసించుచు మరణించిన వారి నా స్థాయిలోని అగ్నియను ఉపాస్యదేవతలో లయ మొనర్చుటయును, రెండవస్థాయిలోని అగ్ని నుపాసించుచు మరణించినవారి నా ద్వితీయస్థాయిలోని అగ్నియను ఉపాస్య దేవత లోలయమొనర్చుటయును, ఈ పితృమేధములోని తాత్పర్యము, ఇక ముందు నాలుగుపన్నములకును "ఉపనిషత్తు" లని సంజ్ఞ.

ఉపనిషత్తు

7 అందు అరణ్యక మేడవపన్నమునకు సాంహిత్యుపనిషత్తని పేరు. 1. పూర్వపదము, 2. ఉత్తరపదము, 3. ఈ రెంటి సంధి, 4. దీనిచే పదద్వయమున కేర్పడు అన్యోన్యసంధానము అను నీ నాలుగవయవములున్నదే ఏకవాక్యమగును. సమస్త వేదమునకును ఇట్టి ఏకవాక్యతగలదు. అద్దానిని నిశ్చయించుటకున్ను, అట్టివేద వేద్యముకంటె జగత్తులోనెద్దియు భిన్నము గాదని నిశ్చయించుటకొరకున్ను, పై నాలుగవయవములందును లోకోపాసన, జ్యోతిషోపాసన, విద్యోపాసన, ప్రజోపాసన, అధ్యాత్మోపాసన లిందుపదేశింపబడినవి. దీనికి ఫలము ప్రజా

పశు, బ్రహ్మవర్చస, అన్నాద్య, స్వర్గలోకముల ప్రాప్తిద్వారా బ్రహ్మజ్ఞానసాధనమగు చిత్తైకాగ్ర్యముగల్గుట శరీరపాటవ అశనా, చ్ఛాదనామేధాది రహితులకిట్టి చిత్తైకాగ్ర్యమునకు ప్రతిబంధక మేర్పడునుగాన, మేధాదిసిద్ధిప్రదములగు కొన్ని మంత్రము లిందుపదేశింపబడినవి. ఆ పైని అంగదేవతల నుపాసించురీతులున్ను, తమహృదయాకాశమందుండి, అంతరింద్రియ బహిరింద్రియప్రేరకుడై ఇంద్రియ వృత్తిరూపము నొందుచున్నట్టియు, పై అంగదేవతలకు అంగియగునట్టియు బ్రహ్మయొక్క ఉపాసనారీతి మధ్యమాధికారులకొరకు ప్రవర్తింపబడినది. అంతకంటెతక్కువ అధికారులకొరకు ఇంద్రియగమ్యగుణోపేతమగు బ్రహ్మయొక్క ఉపాసన బోధింపబడినది. ఉత్తమాధికారులకొరకు వేదాంతవేద్యమగు శుద్ధ బ్రహ్మోపాసన బోధింపబడినది. ఇదంతయు క్రమముక్తికి సాధనముగాన తత్సహకారులగు, ఋత, సత్య, తపో, దమ, శమ, అగ్నిహోత్ర అతిథి, సత్కారాదులను, వేదబోధితరీతిగా అవశ్యమాచరింపవలెనని బోధింపబడినది. వీటియన్నిటిలోను వేదాభ్యాసమను బ్రహ్మయజ్ఞ మత్యంత ప్రధానమైనదనియు, ప్రజ్ఞామాంద్యాదులచే వేదాభ్యాసాభావమందు, సంపూర్ణ బ్రహ్మయజ్ఞ ఫలసిద్ధిప్రదమగు మంత్రముపదేశింపబడినది. ప్రతిజీవుడును వాస్తవముచే సచ్చిదానందలక్షణమున్ను, నిత్యశుద్ధబుద్ధముక్త స్వభావమున్ను అగుబ్రహ్మయేయనియు, అద్దానియందవిద్యచే, దేహాదిజగత్తంతయు, కల్పితమైనదనియు ఆ మంత్రతాత్పర్యము-

ఇట్లు అరజ్ఞానసహితమున్ను, ఉక్తోపాసనా సహితమున్నుఅగు వేదోక్తకర్మాచరణము క్రమముక్తికి హేతువగునని నిరూపించి, అంతకంటె తక్కువ అధికారముగలవారొనర్చు కేవలకర్మలు, చిత్తశుద్ధిని, వివిదిషను కలుగజేయుటద్వారా మోక్షసాధన మగునని బోధింపబడినది. బ్రహ్మచారి గురుకులమందు వేదాధ్యయనమొనర్చి తనగృహమునకు తిరిగిపోవునపుడు గురువుపదేశించు ధర్మానుశాసన మీపన్నమందేయున్నది. "సత్యవదనము ధర్మాచరణము, వేదాభ్యాస, తదరజ్ఞాన, తదుదిత ధర్మాచరణ, తత్ప్రచారముల ఆవశ్యకత, మాతాపితృగురు అతిథ్యాదులను నిత్యము పూజించుట, దేవర్షి పితృకార్యముల నాచరించుట," ఇత్యాదులిందు ప్రధానములు.

8. అరణ్యకము యెనిమిదవ పన్నమందు బ్రహ్మవిద్య పుష్కలముగా వివరింపబడినది. బ్రహ్మ సజాతీయ విజాతీయ స్వగతభేదములులేనిది. దేశకాల వస్తుపరిచ్ఛేదతలు లేకఅనంతమైనది, జ్ఞానరూపమైనది. ఆనందమే దానిస్వరూపము. దీనికంటె భిన్నముగా ఎట్టిజగత్తున్ను లేదు. దీనినిగుర్తించక అన్నమయ ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయములను అయిదుకోశములచే ఆవృతుడై జీవుడనబడుచు, జననమరణ ప్రవాహ రూపమగు సంసారము నొందుచున్నాడు. అందు ఆయా విషయముల ననుభవించుటయే ఆనందమయకోశము. భోక్తృత్వము కర్తృత్వమూలకముగాన, కర్తృత్వమే విజ్ఞానమయకోశము. ఇందుకు సాధనమగు అంతఃకరణభాగమే మనోమయకోశము. మనస్సులోని కామ సంకల్పాదులను

ఆయా ఇంద్రియములలోనికి ప్రసరింపజేయుటయే ప్రాణమయ కోశము. ఇన్నింటికి ఆశ్రయమగు ఈ దేహమే అన్నమయ కోశము. ఇట్టి అయిదుకోశములున్ను అసత్య, జడ, దుఃఖ, పరిచ్ఛిన్నరూపములైనను, ఆత్మ సర్వవ్యాపకముగాన, ఇవి తమతమ వ్యాపారములొనర్చుట ఆత్మమూలకమే యగుచున్నది. అంతఃకరణాది సాధనములున్ను కర్తృత్వ భోక్తృత్వములున్ను, ఒకపుడుండి మరియొకపుడుండకపోవుట సర్వలోకానుభవసిద్ధమైనందున, తాను పంచకోశాతిరిక్తుడును, అకర్తయు అభోక్తయునగు బ్రహ్మయే యగుచున్నాడు. ఇట్టి జ్ఞానరూపుడైయుండుటయే బ్రహ్మభానము లేక మోక్షమన బడును. ఇదీపన్నమండలి శ్రవణప్రకరణము.

ఇకను మననప్రకరణముగూడ నిందుగలదు. ఇట్టిబ్రహ్మ లేనేలేదని తలచువారే లేనివారగుదురు. బ్రహ్మయున్నపుడే తానుండును. అట్లైనచో, సర్వాలు బ్రహ్మయేయైనచో, విద్వాంసుడు,అవిద్వాంసుడు అనుభేదమునకుగాని, వీరికిగల్గుఫలములో భేదమునకుగాని హేతువులను వివరించుటకొరకు సృష్టి ప్రక్రియఇందే ఇట్లుగలదు. ఈబ్రహ్మయే బహురూపమగు జగత్తుగా కావలెనని సంకల్పించెను — ఆత్మాశ్రితమగు మాయాశక్తియే, సంకల్పరూపమగు విక్రియనొందెను. వెంటనే ఈ స్థావర జంగమాత్మకమగు జగత్తంతయు ఏర్పడెను. ఇంత జగత్తును, బ్రహ్మతో పోల్చినపుడతిస్వల్పమేయగును— మన జ్ఞానముకంటె మనదేహము చిన్నదనుట సార్వజనీనముగదా! ఇట్లుసృజించిన జగత్తులో తానను ప్రవేశమొనర్చెను. మన

దేహవ్యాపారాదు లన్నిటిలోను మనజ్ఞానము ప్రవేశించి
యుండుట సర్వజనానుభవసిద్ధమేగదా! ఇట్లు ప్రవేశ మొనర్చిన
బ్రహ్మయే, పృథివ్యప్తేజో వాయ్వాకాశాది భూతరూపమున్ను
ఘటపటాది నిర్వచనయోగ్య వస్తురూపమున్ను, ఇక్షుక్షీ
రాదుల మాధుర్యావాంతర భేదమువలె నిర్వచన మొనర్ప
జాలని వస్తురూపమున్ను, పుష్ప, గుడాద్యాధార రూపమున్ను
గంధరసాద్యాధేయ రూపమున్ను, ఇదియదియన నేల! సర్వ
జగద్రూపమాయెను. ఇట్లు స్వయముగా జగదాకారము
నొందినందువల్లనే ఈ బ్రహ్మకు "సుకృత"మని సంజ్ఞ. మనకందఱ
కును, జ్ఞానమే, ఆయా ఆకారములనొందుట ప్రత్యక్షమేగదా!

ఇట్లు స్వయంకర్తృత్వ ప్రసిద్ధివలన బ్రహ్మ ఉన్నట్లు
ఋజువగుచున్నది. ఇంతేగాక, రసరూపప్రసిద్ధికూడ మరియొక
హేతువగును. రసము, తృప్తి, ఆనందము ఇత్యాదులు పర్యాయ
పదములు- గృహక్షేత్ర ధనపుత్ర కళత్రాదులకంటె తానే
తనకెక్కువ ఆనందపాత్రమనియు, గృహాదులందలి ప్రేమ తన
కొరకేగాని గృహాదుల కొరకెంతమాత్రముగాదనియు, ఆపత్స
మయాదులందు గృహాదులనుత్యజించియైనను తానానందించు
టయు, సర్వలోకప్రత్యక్షముగదా! ఇట్టి ఆనందమే లేనిచో ఎవడు
జీవింపగలడు? ఇతరులనానందింపజేయు వాడానందరూపుడుగాక
మరేమగును? గాన చక్షురాదీంద్రియముల కగమ్యమును, అను
మాన (ఊహా) ప్రమాణాతీతమును, శబ్దాదులచే చెప్పనలవి
గానిదిన్ని, అనాధారమున్ను అగునీ ఆత్మయే (తానే) బ్రహ్మ
యని గుర్తించిన విద్వాంసునకభయము (మోక్షము)న్ను, తా

నొకడు బ్రహ్మ మరియొకడు అని గుర్తించిన ఆ విద్వాంసునకు భయము, లేక జననమరణాది సంసారబంధమున్ను గల్గును.

ఇంతేగాక, వాయువు, సూర్యుడు, అగ్ని, ఇంద్రుడు, మృత్యువు మొదలగు దేవతలందరును, ఈ జ్ఞానరూపమగు బ్రహ్మవల్లనే నియతముగా తమతమ వ్యాపారములందు ప్రవృత్తులగుచున్నారు. ఇట్టి ఆనందము ఉపాధిభేదముచే భిన్నముగా భాసించుచున్నది. యౌవనవంతుడై, సమస్తవిద్యాపారంగతుడై సత్ప్రవర్తనగల్గి, ధనధాన్యములతో తులదూగు సమస్త భూమండలమునకు ఏకఛత్రాధిపతియగు సార్వభౌముని యానందమే మనుష్యానందము. దీనికంటె నూరేసిరెట్లు ఉత్తరోత్తరోత్కృష్టములు, 'మనుష్యగంధర్వ దేవగంధర్వ, పితౄణాంచిర లోకలోక, ఆజానజదేవ, కర్మదేవ, దేవ, ఇంద్ర, బృహస్పతి, ప్రజాపతి, బ్రహ్మానందములు—అట్లైన, బ్రహ్మానంద మెంతటిదో నూహింపశక్యమగునేమో! ఇన్ని ఆనందములను, ఇచటనే యుండి వేదోపదేశములనన్నిటిని యథావిధిగా నాచరించి జ్ఞానియైనవాడు పొందనర్హుడు— ఇట్టివాడు క్రమముగా అన్నమయాదికోశములందు తాదాత్మ్యాభిమానమును పరిత్యజించి, కర్తృత్వ భోక్తృత్వ పుణ్యపాపవివర్జితుడై నిత్యజ్ఞానానందరూపమగును— ఇదియే మోక్షమనబడును.

ఆరణ్యకము 9 వన్నములో, పై బ్రహ్మవిద్యకు అంతరంగసాధనము లుపదేశింపబడెను. భృగువనువాడు తండ్రియగు వరుణుని యథావిధిగా బ్రహ్మవిద్య నుపదేశింపుమని ప్రార్థింపగా, నాతండ్రి అతనికి అన్నప్రాణ చక్షుశ్శ్రోత్ర మనో

వాక్కులద్వారా బ్రహ్మను తెలుసుకొనుమనియు "దేనివలన సమస్తజగత్తు పుట్టుచున్నదో, "దేనియందు సమస్తజగత్తుస్థితి నొందియున్నదో, దేనియందు సమస్త జగత్తులయించునో— అదియే బ్రహ్మ"యనులక్షణమునున్ను బోధించెను. అంతట నా భృగువు, బ్రహ్మచర్యగార్హస్థ్య, వానప్రస్థ, సంన్యాసములను నాల్గుఆశ్రమ ధర్మములను సమన్వయ పరచుకొనుచు, క్రమముగా అన్నప్రాణ మనోవిజ్ఞానములేల బ్రహ్మకావో తెలుసుకొనుచు ఆనందమే బ్రహ్మయని నిశ్చయించెను. కావున బ్రహ్మవిద్యలో గురుశిష్యు లిట్లుండవలెననియు,1 వేదాధ్యయనమను బ్రహ్మచారి తపస్సున్ను, 2. వేదోక్తధర్మాచరణమను గృహస్థతపస్సున్ను, 3. అనశనాదిరూప వానప్రస్థతపస్సున్ను, 4. అంతర్బహిరింద్రియైకాగ్ర్యమను సంన్యాసి తపస్సున్ను ఈ నాల్గు విధములైన తపస్సున్ను, బ్రహ్మవిద్యకంతరంగ సాధనములనియు దీని తాత్పర్యము. దీనిబట్టి సమస్త వేదమున్ను ఏకవాక్యతనొందుచున్నది.

ఈ పన్నమందు మధ్యమాధికారులకొరకు కొన్ని ఉపాసన లుపదేశింపబడి, చివరకు, బ్రహ్మవేత్తయొక్క ఆనందానుభవముతోను, సర్వభావాపత్తితోను ఉపసంహరింపబడినది. ఇందును ఋగ్యజుస్సులుకలసియేయున్నవి.

ఈ 8-9పన్నములకు "వారుణ్యుపనిషత్తు"ని సంజ్ఞ — 10 ఆరణ్యకము పదియవపన్నమునకు "యాజ్ఞిక్యుపనిషత్తు"ని సంజ్ఞ. ఇదియే తైత్తిరీయశాఖలోని చివరిపన్నముగాన, ఇందు సర్వవిషయములు సింహావలోకన మొనర్పబడినవి - బ్రహ్మ

లక్షణములగు సత్యజ్ఞాన అనంత ఆనందాదులను ఋగ్యజుర్మంత్రములతో వివరించుట, అంతర్యామిగా సర్వజీవులందు నుండి బుద్ధ్యాదులను ప్రవర్తింపజేయునట్టి ఈశ్వరునుపాసించుటకు కొన్నిమంత్రములు, ప్రతిదినము స్నాన మొనర్చునపుడుచ్చరింపదగు ఋగ్యజుర్మంత్రములు, స్నానానంతరమందు జపింపదగు మంత్రము, అనిష్టపరిహారార్థము జపింపదగు ఋఙ్మంత్రములు, అన్నసమృద్ధి మొదలగు కోరికలను నెరవేర్చుట కుపకరించు హోమమంత్రములు, పావిత్ర్యార్థకమగు హోమమంత్రములు, జ్ఞానప్రతిపాదక కృత్స్న వేదాంతప్రాప్తిని కోరువాడు జపింపదగుమంత్రము, పొందబడిన విద్య మరపకుండుటకొరకు జపింపదగుమంత్రము, జ్ఞానసాధనమగు చిత్తైకాగ్ర్యత నపేక్షించువానిచే జపింపదగు మంత్రము, వేదబోధితమగు తమతమ వర్ణాశ్రమధర్మమే జ్ఞానసాధనమనియు తద్విరుద్ధమైనది జ్ఞానప్రతిబంధక మగుననియు బోధించు బ్రాహ్మణము, తిరిగి బ్రహ్మలక్షణములను వివరించు ఋఙ్మంత్రములు, ప్రతివాడును తమహృదయ పుండరీకమందే ఉపాసింపదగు ఈశ్వరునిగూర్చిన విశేషాదుల నుపదేశించు ఋఙ్మంత్రములు, ఉపాస్య దేవతా నమస్కారార్థకమగుఋఙ్మంత్రము, ఆదిత్యమండలమందు బ్రహ్మోపాసన చేయురీతి, ఉపాస్య బ్రహ్మలక్షణము, ఉపాసనాఫలము, అట్టిఉపాసన చేయలేనివాడుజపింపదగిన ఆదిత్యమంత్రము, రుద్రదేవత నుపాసించుటకనువగు మంత్రములు, అగ్నిహోత్రాది కర్మలందుపయోగించు పనిముట్లకర్థ మగు వస్తువిశేషము నుపదేశించు

బ్రాహ్మణము, బలవత్తర ప్రతిబంధకనివృత్తికొరకు జపింపదగిన ఋఙ్మంత్రములు, జీవన హేతుక్షేత్రలాభముకొరకు జపింపదగు పృథివీ దేవతాకమగు మంత్రము, అనావృష్టిప్రతీకారమున కుపకరించు మంత్రము, త్రికాలసంధ్యావందనమునకు సంబంధించిన మంత్రములు, భోజనకాలిక ప్రాణాహుతి మంత్రములు, భోజనానంతరము జపింపదగు మంత్రములు, ఆ పైని తానే పరబ్రహ్మరూపుడనని అను సంధాన మొనర్చుట కుపకరించు మంత్రములు, మేధాశక్త్యభివృద్ధికొరకు జపింపదగిన ఋఙ్మంత్రములు ఈశ్వరుని అయిదుముఖములను ప్రార్థించుటకుపకరించు మంత్రములు, జ్ఞానమునకు ప్రతిబంధకమగు బ్రహ్మహత్యాది పాపనివృత్తికరములగు మంత్రములు, ప్రతిబంధకనివృత్త్యనంతరమందు కలుగు జ్ఞానయోగ్యతను కలుగజేయు హోమమంత్రములు, వైశ్వదేవమంత్రములు, ఇత్యాదులివన్నియు మందున్నవి.

చివర, సర్వవేదములోను సర్వసాధారణసారమగు, సత్య, తపో, దమ, శమ, దాన, ధర్మ, ప్రజనన, అగ్నిహోత్ర, యజ్ఞ, ఉపాసనలను వివరించి, వీటివలన సంన్యాసము తద్వారా మోక్షము సిద్ధించునని నిరూపింపబడినది. చిట్టచివర యను వాకములో సంన్యాసులగు జీవన్ముక్తుల దేహవ్యాపారము లన్నియు యాగరూపములేయని ప్రతిపాదింపబడినది. ఎట్లనగా వీరి ఆత్మయే యజమాని–శ్రద్ధయేపత్ని–శరీరమే ఇధ్మము–వక్షస్థలమే వేది–రోమములే బర్హిస్సు–శిఖయే వేదము (సంమార్జనకొరకు యాగములో నుపయోగించు దర్భకట్ట) హృదయమే యూపస్తంభము–కామమే ఆజ్యము–మన్యువే

పశువు- తపస్సే అగ్ని-సర్వేంద్రియోపశమకారియగు దమమే దక్షిణ- వీరి వాక్కే-హోత- ప్రాణమే ఉద్గాత- వీరిచక్షుస్సే అధ్వర్యుడు-మనస్సే బ్రహ్మ- శ్రోత్రమే అగ్నీధ్రుడు- వీరి దేహమున్నంతకాలమే దీక్ష- వీరు భుజించునదే హవిస్సు- వీరి ఉదకపానమే, సోమపానము- వీరి విహరణమే ఉపసత్తులు- వీరిసంచార, ఉపవేశ, ఉత్థానములే ప్రవర్గ్య-వీరి ముఖమే ఆహవనీయాగ్ని- పలుకులే ఆహుతి- వీరివిజ్ఞానమే హోమము- సాయంప్రాతః కాలికభోజనమే సమిధలు- ప్రాతర్మధ్యాహ్న సాయంకాలములేసవనత్రయము. అహోరాత్రములే దర్శపూర్ణమాసయాగములు- పక్ష, మాసములే, చాతుర్మాస్యములు- ఋతువులే పశుబంధము- సంవత్సరభేదములే అహర్గణములను యాగవిశేషములు- సర్వకాలసమష్టియే సర్వస్వదక్షిణోపేత సత్రయాగము-

ఇట్లు తైత్తిరీయశాఖయంతయు అద్వితీయబ్రహ్మను బోధించునట్లును, ఋగ్యజుస్సామాదులన్నియు ఇందుకలసియున్నట్లును మంత్రబ్రాహ్మణ ఉపనిషత్తులన్నియు నేకవాక్యత నొందియున్నట్లును, గ్రహించితిమి- ఇక ద్వితీయాది సంపుటములలో ఋక్సామాథర్వణ వేదములలోగూడ, ప్రతిప్రపాఠకములోను, ఏయే విషయములున్నవో వివరింపబడును.